# MPEDA

సమాచార లేఖ సంపుటి 1 సంచిక 1 జనవరి 2018



21వ భారత అంతర్జాతీయ సముద్ర ఆహార ప్రదర్శనను ప్రారంభిస్తున్న గోవా ముఖ్యమంత్రి శ్రీ మనోహర్ పారికర్

## గోవాలో ఘనవిజయం సాధించిన భారత అంతర్జాతీయ సముద్ర ఆహార ప్రదర్శన



ఎంపెడా ఎగుమతి అవార్డుల కార్యక్రమంలో ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతున్న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మరియు విమానయాన శాఖా మంత్రి శ్రీ సురేష్ ప్రభు

# విషయ సూచిక

సంపుటి 1, సంచిక 1, జనవరి 2018


ముఖ చిత్ర కథనం



04
కొత్త పోకడలను చూపిన గోవాలో భారతీయ అంతర్జాతీయ సముద్ర ఆహార ప్రదర్శన

27
పట్టిన సముద్ర చేపల ముఖ్యాంశాలు



41
కర్నాటక మత్స్య మేళా 2017 లో పాల్గొన్న ఎంపెడా



42
పర్యావరణ అనుకూలమైన సుస్థిర రొయ్యల పెంపకం పై శిక్షణ



44
గుంటూరు, రాజుబంగారు పాలెం లో శిక్షణ



47
ఉష్ణ మండల లోబ్‌స్టర్ ఆక్వాకల్చర్: భారత దేశంలో అనేక అవకాశాలు గల పరిశ్రమ



50
సేంద్రీయ ఆక్వా వ్యవసాయం కోసం ఎంపెడా, కోప్, స్విట్జర్లాండ్ ల ఒప్పందం


వెలిబుచ్చబడిన అభిప్రాయాలు కేవలం రచయితలవి.
ఎంపెడా కు ఎటువంటి సంబంధం లేదు.

MPEDA
సంపుటి 5 సంచిక 10/జనవరి 2018 సమాచార లేఖ

ఎడిటోరియల్ బోర్డు
శ్రీ. టి. డోలా శంకర్, ఐఒఎఫ్ఎస్
డైరెక్టర్ (యం)
శ్రీ. బి. శ్రీకుమార్
సెక్రటరీ
శ్రీమతి. ఆషా సి. పరమేశ్వరన్
జాయింట్ డైరెక్టర్ (క్యుసి)
శ్రీ. పి. అనిల్ కుమార్
జాయింట్ డైరెక్టర్ (ఆక్వా)
శ్రీ. కె.వి. ప్రేమ్‌దేవ్
డిప్యూటీ డైరెక్టర్ (యంపి)
డా. టి.ఆర్. జిబిన్‌కుమార్
డిప్యూటీ డైరెక్టర్ (డిఇవి)
సంపాదకుడు
డా. యం.కె. రామ్ మోహన్
జాయింట్ డైరెక్టర్ (యం)
సహాయ సంపాదకురాలు
శ్రీమతి. కె.యం. దివ్య మోహనన్
సీనియర్ క్లర్క్
సంపాదక సహకారం
బివరల్డ్ కార్పొరేట్ సొల్యూషన్స్ ప్రై.లి.
166, జవహర్ నగర్, కడవంత్ర
కోచి, కేరళ, ఇండియా-682 020
ఫోన్: 0484 2206666, 2205544
లేఅవుట్
రోబి అంబడి
తెలుగు ఎడిటర్
డా.ఐ.వి.శ్రీనివాస రెడ్డి



www.mpeda.gov.in
support@mpeda.gov.in

ముద్రణ మరియు ప్రచురణ
శ్రీ బి. శ్రీకుమార్, సెక్రటరీ
సముద్ర ఉత్పత్తులు ఎగుమతి అభివృద్ధి ప్రాధికార సంస్థ
(వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
ఎంపిఇడిఎ హౌస్, పనంపిల్లి ఎవెన్యూ
కోచి-682 036, ఫోన్:+91484 2311979
ప్రచురణ
ఎంపిఇడిఎ హౌస్, పనంపిల్లి ఎవెన్యూ, కోచి-682 036
ప్రింటింగ్
ప్రింట్ ఎక్స్‌ప్రెస్,
44/1469 ఎ, అషోకా రోడ్, కలూరు,
కొచి, 682 017

## ముందు మాట



**డా.ఎ.జయతిలక్ ఐఎఎస్**
చైర్మన్

ప్రియమైన మిత్రులారా,

21వ భారత అంతర్జాతీయ సముద్ర ఆహార ప్రదర్శన బాగా నిర్వహించిన ప్రదర్శనలుగా విస్తృత ప్రశంశలు పొందింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించడానికి దోహదపడిన ప్రతి ప్రదర్శనకర్త, ప్రతినిధులకు, గోవా రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర వాణజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ, సముద్ర ఆహార ఎగుమతి దారుల సభ్యులకు ధన్యవాదాలు.

ఐఐఎస్ఎస్ తరువాత ఉత్తర అమెరికాలో ప్రధానమైన సముద్ర ఆహార ప్రదర్శన, బోస్టన్‌లో జరగబోతున్న ఉత్తర అమెరికా సముద్ర ఆహార ప్రదర్శనకు ఎంపెడా 40 మంది ఎగుమతి దారులతో పాటు పాల్గొంటుంది. అంతే కాక, చాలా కాలం నుండి మన సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులు, రష్యా మార్కెట్‌కు చేరకుండా అడ్డుపడుతున్న వాణిజ్య సమస్యలు పరిష్కరించడానికి ఒక బృందంను రష్యాకు పంపించడానికి ప్రణాళిక రచించబడింది. బ్రస్సెల్స్ లో జరగబోయే అంతర్జాతీయ సముద్ర ఆహార ప్రదర్శనకు కూడా ఎక్కువ మంది ఎగుమతి దారులు పాల్గోనాలనే ఆలోచన చేశాము.

ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పిఎమ్‌కెవివై) క్రింద సముద్ర ఆహార ప్రాసెసింగ్ కార్మికుల నైపుణ్యాల అభివృద్ధి పై ఎంపెడా సమర్పించిన ప్రతిపాదన ఆమోదం పొందిందని నేను సంతోషంగా తెలియ చేస్తున్నాను. పిఎమ్‌కెవివై పథకం 2 వ రకం పూర్వ శిక్షణ గుర్తింపు (ఆర్‌పిఎల్) సహితంగా, నైపుణ్యఅభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రత్వ శాఖ క్రింద, జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్పోరేషన్ (ఎన్ఎస్‌డిసి) 9 సముద్ర తీరప్రాంత రాష్టాలలో ఈ పాజెక్టు అమలుకు ఆమోదించింది. ఎంపెడా ఈ ప్రాజెక్టును 9 సముద్ర తీర ప్రాంత రాష్టాలలో అమలు చేస్తుంది మరియు 200 శిక్షణ కార్యక్రమాల ద్వారా 6000 సముద్ర ఆహార కార్మికులకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకొంది. దీని కోసం శిక్షణ ఇచ్చేవారికి శిక్షణ ఇవ్వబడుతున్నది.

ఎంపెడా అనేక కార్యకలాపాలు మరియు కార్యక్రమాలను ప్రణాళిక చేసింది, వాటిని తదుపరి సంచికలో వివరిస్తాను.

ధన్యవాదాలు

# కొత్త పోకడలకు చూపిన గోవాలో జరిగిన భారత అంతర్జాతీయ సముద్ర ఆహార ప్రదర్శన



మార్గోవా, గోవాలో భారాత అంతర్జాతీయ సముద్ర ఆహార ప్రదర్శన (ఐఐఎస్ఎస్) 2018 ని ప్రారంభిస్తున్న గోవా ముఖ్యమంత్రి శ్రీ మనోహర్ పారికర్

## 21st India International Seafood Show 2018

సముద్ర విభాగంలో ద్వివార్షిక అంతర్జాతీయ ఈవెంట్ అయిన భారత అంతర్జాతీయ ఆహార ప్రదర్శన మార్గోవా, గోవాలో జనవరి 27-29, 2018లో "భధ్రమైన మరియు సుస్థిరమైన భారతీయ ఆక్వాకల్చర్" అనే ప్రధాన ఇతివృత్తంగా జరిగింది. భారతదేశంలో చేపలు పట్టడం, పెంపకంలో వచ్చిన సాంకేతిక పరమైన అభివృద్ధి, సుస్థిరమైన పద్ధతులు అనుసరించడం లను హైలైట్ చేయడమే లక్ష్యం. ఫటోర్డా, మార్గోవా, గోవా ఓపెన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆటస్థలంలో ఐఐఎస్ఎస్ 2018 జరిగింది, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ క్రింద ఒక చట్టబద్ధమైన సంస్థ సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ (ఎంపెడా) మరియు భారతీయ సముద్ర ఆహార ఎగుమతి అసోసియోషన్ (ఎస్ఇఎఐ)లు ఉమ్మడిగా నిర్వహించిన ఈ సదస్సు 3రోజులలో 12 దేశాల నుండి 3000 కంటే ఎక్కువ మంది ప్రతినిధులు మరియు 3500 పైగా వ్యాపార ప్రతినిధులు హాజరైనారు.

తూర్పు కోస్తాలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో ఆక్వాకల్చర్‌లో అనేక మైలురాళ్ళు దాటి, సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు సహకార బలోపేతం చేసిన ఐఐఎస్ఎస్ 10 సంవత్సరాల తరువాత పశ్చిమకోస్తాకు వచ్చింది. గౌరవనీయ కేంద్ర

వాణిజ్య శాఖా మంత్రి సమావేశం ప్రారంభం రోజు ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు, ఆక్వాకల్చర్ కోసం అన్వేషణ, ఉపగ్రహ చిత్రాల ద్వారా చేపల పెంపకం కోసం అవకాశం ఉన్న భూములను గుర్తించాలని యోచిస్తున్నదని, ఒక సమగ్ర మార్కెటింగ్ మరియు ఎగుమతులను పెంచడానికి అభివృద్ధి వ్యూహంను అన్ని రాష్ట్రాలకు అందిస్తామని ఆయన మాట ఇచ్చారు. బలమైన ఆక్వాకల్చర్ మరియు చేపల పెంపకం పరిశ్రమలు నిర్మించడానికి రాష్ట్రాలకు ఏమేమి కావాలి అని ఒక వివరణాత్మక వ్యూహాన్ని సిద్ధం చేయడం అనే పనిని మంత్రిత్వ శాఖ ఎంపెడా మరియు ఎస్.ఇ.ఎ.ఐ లకు ఇస్తుంది అని శ్రీ ప్రభు చెప్పారు.

అంతే కాక దేశీయ చేపల పెంపకం అనేది ప్రభుత్వానికి ఒక ప్రధానమైన అంశం అని, అన్నీ 13 తీరప్రాంత రాష్ట్రాలు ఆక్వాకల్చర్ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయడం కోసం ఒక వ్యవస్థను సృష్టించడమే లక్ష్యం అని ఆయన అన్నారు.

"సముద్ర ఆహార రంగంలో ఆక్వాకల్చర్ కేవలం అతిపెద్ద ఉపాధి ఉత్పాదక సంస్థే కాదు, ఏ ఇతర అవసరాలకు పనికిరాని భూములను కూడా ఉపయోగించడానికి ఇది మాకు ఉపయోగపడుతున్నది, ఉదాహరణకు ఉప్పునీటి భూములు. కొన్ని నెలల్లో ఉపగ్రహ చిత్రాలను ఉపయోగించి అటువంటి ప్రాంతాలన్నింటిని క్రమపద్ధతిలో చిత్రపటంగా మార్చి, ఆక్వాకల్చర్ అభివృద్ధి కోసం అవకాశంగల ప్రాంతాలను గుర్తిస్తాము"

ఈ భూములను అనుకూలంగా ఉపయోగించు కోవడానికి, వాటి ఎగుమతుల అవకాశాల ప్రయోజనాలు తప్పనిసరిగా పొందడానికి మేము రాష్టాలతో కలిసి ఉత్సాహంగా పనిచేస్తామని" మంత్రి చెప్పారు.

భారతీయ ఉత్పత్తుల కోసం వ్యాపారముద్రను సృష్టించడం, ప్రోత్సహించడం కొరకు ప్రపంచ వ్యాప్తంగా 10 మార్కెటింగ్ కార్యాలయాలను రూపొందించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఎగుమతిదారులు మారుతున్న ప్రపంచంలో వారి ఉత్పత్తుల మార్కెటింగ్‌ను పున: నిర్వహించాల్సిన అవసరం ఉందని శ్రీ ప్రభు చెప్పారు. "మార్కెటింగ్ నేడు కేవలం మీ రొయ్యలు మరియు చేపలు విక్రయించడం గురించే కాదు, ఉత్పత్తుల నాణ్యత, ప్యాకేజింగ్, వాటి నిల్వకాలం పెంపుదల పై కూడా శ్రద్ధ చూపించాలని" ఆయన అన్నారు.

సరఫరా గొలుసు అంతటా ఎక్కువ విలువ జోడింపు, విదేశీ మార్కెట్లకు అవసరమైన నాణ్యతపై దృష్టి సారించడం గురించి ఈ సంస్థ చొరవ చూపుతుందని ఎంపెడా సంస్థ చైర్మన్ డా. ఎ.




ఎంపెడా ఎగుమలతుల పురస్కారాల కార్యక్రమంలో ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతున్న కేంద్ర వాణిజ్య శాఖా మంత్రి శ్రీ సురేష్ ప్రభు

జయతిలక్ ఐ.ఎ.ఎస్. పేర్కొన్నారు.

జీవ భద్రత ఆందోళనలతో కొన్ని మార్కెట్‌లు విధించిన ఆంక్షలకు సమాధానమే తినడానికి సిద్ధంగా ఉన్నరూపాలలో విలువ జోడించడం. ఉత్పత్తి స్థాయిలో వ్యాధి మరియు క్రిమి రహిత వ్యవస్థలను ప్రకటించే యంత్రాంగం అమలు చేయడం ఆ ఆందోళనల సమస్యలు పరిష్కారంకు అత్యవసరం అదే విధంగా అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ సముద్ర ఆహార మార్కెట్ స్థానంను మెరుగు పర్చడం కోసం మనం నాణ్యత మరియు కనిపెట్టడం ల బంధాలను బలపరుచుకోవాలి. చేపలు సజీవంగా లేకపోతే సాధ్యమైనంత తాజాగా ఇవ్వడమే ఎగుమతుల కొరకు కీలకాంశం అని ఆయన సూచించారు. అంతర్జాతీయ మార్కెట్లలో బాగా గిరాకీ ఉన్న బతికి ఉన్న తినే రొయ్యలు, చేపలు ఒక శక్తివంతమైన లాభదాయకమైన వ్యాపారంలో భాగంగా ఉంది.

" భారతదేశం సముద్ర ఆహార రంగంలో సూపర్ పవర్ అయ్యే అవకాశం ఉంది. మరియు ఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించు కున్నట్లయితే 20 శాతం వృద్ధి లేదా రెట్టింపు ఎగుమతుల లక్ష్యం అంత కష్టమేమీ కాదు" అని ఆయన చెప్పాడు.



గోవా ముఖ్యమంత్రి శ్రీ మనోహర్ పారికర్

గోవా ముఖ్యమంత్రి శ్రీ మనోహర్ పారికర్, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ విజయ్ సర్దేశాయ్, మత్స్య మరియు నీటి వనరుల శాఖామంత్రి వినోద్ పాలియంకార్, ఎంపెడా చైర్మన్ డా.ఎ.జయతిలక్ ఐ.ఎ.ఎస్, ఎస్.ఇ.ఎ.ఐ జాతీయ అధ్యక్షుడు శ్రీవి.పద్మనాభమ్, గోవా ప్రతిపక్ష నాయకుడు శ్రీ బాబు కవ్లేకర్, ఎస్.ఇ.ఎ.ఐ గోవా అధ్యక్షుడు శ్రీ ఎమ్.ఎమ్. ఇబ్రహీం, పార్లమెంటు సభ్యుడు శ్రీ.కె.హరిబాబు గార్లు ప్రారంభోత్సవ కార్యక్రమముకు హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీ పారికర్, ఇంకా వినియోగించబడని చేపల వేట సామర్థ్యాన్ని ఉపయోగించుటకు భారతదేశం తప్పక ఇంకా చాలా చేయాలి, కాని పెద్ద అండమాన్, నికోబార్ తీరంలో స్థిరమైన, లోతైన సముద్ర చేపల వేట కొరకు అన్వేషించాలి మరియు రసాయన ఎరువుల వ్యర్థాల వల్ల సముద్రపు కాలుష్యం, ఇప్పటికే ఉనికిలో ఉన్న చేపల మండలాల యొక్క అధిక వినియోగం, బ్రీడింగ్ గ్రౌండ్‌లకు జరిగే నష్టం వంటి సమన్యలకు పరిష్కారాలు వెదకాలి అని అన్నారు.

అంతేకాక, ఆంధ్రప్రదేశ్ నుండి సూచనలు తీసుకోవడంలో, ఆక్వాకల్చర్ ఉత్పత్తిలో రైతులకు శిక్షణ పట్ల ఆయన ఆసక్తి చూపారు.

భారతదేశం నుండి 2016-17 లో, 11,34,948 మెట్రిక్ టన్నుల సముద్ర ఆహారం ఎగుమతి చేశారని, అందులో ప్రధానంగా రూ. 37,870.90 కోట్లు విలువైన ఘనీభవించిన రొయ్యలు, చేపలు, తాత్కాలికమైన ఏప్రిల్ - నవంబర్ 2017 నాటి గణాంకాలు ప్రకారం పరిమాణంలో 18.72 శాతం విలువలో 15.16 శాతం సముద్రపు ఆహార ఎగుమతులు (యు.ఎస్.డాలర్లలో) పెరిగాయని కార్యక్రమం ప్రారంభోత్సవంలో తన పరిచయ వాక్యాలలో డా.ఎ.జయతిలక్ ఐ.ఎ.ఎస్. సూచించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎగుమతి ఆదాయాలు అధిక స్థాయి యు.ఎస్. డాలర్లు 6 బిలియన్లకి చేరుకుంటాయని భావిస్తున్నారు, అక్వాకల్చర్ వృద్ధి ఉత్సాహభరితంగా ఉంది, మెరుగైన ప్రాసెసింగ్ సామర్థ్యం, అనుకూలమైన మార్కెటింగ్ పరిస్థితులు ఉన్నాయని డా.జయతిలక్ పేర్కొన్నారు.

"ఉత్పత్తిలో మన ప్రయత్నాలను నిలబెట్టుకో గలిగితే మరియు విలువ జోడింపు ప్రయత్నాలు పెంచుకోగలిగితే అతి కొద్ది సంవత్సరాలలోనే నార్వే, వియత్నాం, అమెరికా మరియు





ఐఐఎస్ఎస్ 2018 సావనీర్ విడుదల

థాయిలాండ్ లను దాటి చైనా తరువాత రెండో అతిపెద్ద సముద్ర ఆహార ఎగుమతిదారుగా భారతదేశం అవ్వవచ్చు" అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంకు అధ్యక్షత వహించిన గోవా వ్యవసాయశాఖా మంత్రి విజయ్ సర్దేశాయ్ ఎక్కువ వినియోగం (కొల్లగొట్టడం) ఒక ప్రధాన సమస్య అని, ఆగ్నేయ, ఆసియా దేశాలను ప్రభావితం చేసిన "చేపల కరువు" వంటి పరిస్థితులను నివారించుటకు ముందస్తు చర్యలకు ఆయన పిలుపునిచ్చారు.

"చిన్న, ప్రగతిశీల రాష్ట్రంగా గోవా, చేపల పట్టే అలవాటును దెబ్బ తీస్తున్న ఎల్.ఇ.డి లైట్ల నిషేధం వంటి కఠినమైన నిర్ణయాలు తీసుకొంటుంది, నిలకడైన ఎగుమతులు ఉండాలని మనం కోరుకుంటే పెద్ద రాష్ట్రాలు కూడా దీని కోసం వారి వంతు కృషి చేయాలని" ఆయన కోరుకున్నారు.

ఎగుమతులు పెంచడం, దేశీయ వినియోగదారు లకు చేపలను సరసమైన ధరలకు లభ్యమయ్యేటట్లు చూడటం వంటి ద్వంద్వ లక్ష్యాలతో గోవాలో మత్స్య కార్పోరేషన్ ఏర్పాటుకు ప్రణాళిక వేస్తున్నామని రాష్ట్ర మత్స్య మరియు నీటి వనరుల మంత్రి శ్రీ వినోద్ పాలియంకార్ అని అన్నారు.



గోవా మత్స్య మరియు నీటి వనరుల శాఖా మంత్రి శ్రీ వినోద్‌పాలియంకార్

ఎస్.ఇ.ఎ.ఐ జాతీయ అధ్యక్షుడు వి.పద్మనాభమ్ సముద్ర ఆహార ఉత్పత్తి దారులు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సవాళ్ళను ప్రముఖంగా ప్రస్తావించి, ఐ.ఐ.ఎస్.ఎస్ 2018 వద్ద జరిగిన చర్చలు ఈ సమస్యలో కొన్నింటికి సమాధానం ఇస్తాయని అన్నారు.




ఎగుమతి ఆధారిత సేంద్రీయ రొయ్యల పెంపకం మీద సంతకం చేసిన సహకార ముసాయిదాను ఇచ్చిపుచ్చుకుంటున్న కోప్ నిర్వహణ సభ్యుడు శ్రీ గెరార్డ్ జుర్లుట్టర్ మరియు ఎంపెడా చైర్మన్ డా. ఎ. జయతిలక్









సహకార ముసాయిదా పై సంతకం చేస్తున్న కోప్ నిర్వహణ సభ్యుడు శ్రీ గెరార్డ్ జుర్లుట్టర్ మరియు ఎంపెడా చైర్మన్ డా. ఎ. జయతిలక్, యం/ఎస్. బేబి మెరైన్ గ్రూప్ కు చెందిన శ్రీ అలెక్స్ నినన్ ను ఎడమ వైపు చూడవచ్చు

21st India International Seafood Show 2018

# ముఖచిత్ర కధనం

భారతదేశం మరియు అమెరికా, యుకె, స్పెయిన్, జపాన్, ఆస్ట్రేలియా, చైనా, వియత్నాం, దక్షిణ కొరియా, థాయిలాండ్, మలేషియా, మధ్య తూర్పు వంటి దేశాల నుండి ఎగుమతిదారులు, యంత్రాల సరఫరాదారులు, దిగుమతి దారులు, ఇతర సేవలు అందించేవారు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు మొదలైన వారు ఐ.ఐ.ఎస్.ఎస్ 2018 కు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

ఈ ప్రదర్శనలో 7000 చ.మీ విస్తీర్ణంలో 325 దుకాణాలతో అధునాతన ప్రాసెసింగ్ శ్రేణిని, ప్యాకేజింగ్ యంత్రాలు, అలాగే చల్లని నిల్వ సౌకర్యాలు, పరీక్షా పరికరాలు, మరియు ఫిషింగ్ గేర్‌లను అందించింది. సాంప్రదాయక శ్రేణి సముద్ర ఆహార ఉత్పత్తులు మరియు విలువ ఆధారిత ఉత్పత్తులను కూడా ఈ ప్రదర్శనలో ప్రదర్శించారు.

### కోప్, స్విట్జర్లాండ్ తో భాగస్వామ్యం

యూరోపియన్ యూనియన్ మార్కెట్‌కు అవసరం అయిన సేంద్రీయ రొయ్యల ఉత్పత్తి భారతదేశంలో చేయడానికి రైతులు మరియు పారిశ్రామిక వేత్తలను సన్నాహము చేయుటకు స్విట్జర్లాండు లో అతి పెద్ద రిటైల్ మరియు టోకు కంపెనీ కోప్ కోఆపరేటివ్‌తో సహకార ముసాయిదాను ఐ.ఐ.ఎస్.ఎస్ 2018 వద్ద అధికారికంగా చేసుకొన్నది.

ఇది సముద్ర పరిశ్రమకు మరో ముఖ్యమైన చొరవ.

ఈ సహకార ముసాయిదా పై ఎంపెడా చైర్మన్ డా.ఎ.జయతిలక్ మరియు కోప్ నిర్వహణ సభ్యుడు శ్రీ గెరార్డ్ జుర్‌లుట్టర్ లు సంతకాలు చేశారు.

ఈ ప్రాజెక్టు కింద, ఎంపెడా, ఎంటర్ ప్రెన్యూర్స్ ను గుర్తించడానికి సహాయపడుతుంది, జాతీయ, అంతర్జాతీయ ధృవీకరణ ప్రొటోకాల్స్‌కు అనుగుణంగా అధిక నాణ్యత కలిగిన సేంద్రీయ రొయ్యల ఉత్పత్తిపై వారికి సాంకేతిక సలహాలు అందిస్తుంది.

స్విట్జర్లాండ్ లో దాదాపుగా 2,200 అమ్మకాల దుకాణాలను కలిగి ఉన్న మరియు యూరప్ అంతటా టోకు/ఉత్పత్తి వ్యాపారం చురుకుగా చేస్తున్న కోప్, ప్రాసెస్ చేయబడిన సేంద్రీయ రొయ్యలను సేకరించేందుకు 15 శాతం ఎక్కువ పారితోషకంతో పాటు, శిక్షణతో సహా అభివృద్ధి కార్యకలాపాల కోసం అదనంగా 5 శాతం పెట్టుబడిని కూడా అందిస్తుంది.


















































సేంద్రీయ, నల్ల టైగర్ రొయ్య ( పీనియస్ మోనోడాన్) ను 1000 హెక్టార్లలో ఉత్పత్తి చేయడంను కేరళలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, విజయవంత మైతే, భారతదేశం అంతటా ఇతర ప్రాంతాలలో విస్తరిస్తాము. సేంద్రీయ రొయ్యల విత్తనాల ఉత్పత్తికి సంబంధించిన హేచరీని ధృవీకరణను ఎంపెడా మరియు కోప్ సులభతరం చేస్తుంది, అదే విధంగా ప్రాజెక్టుకు అవసరమగు సేంద్రీయ ఫీడ్ కోసం ఒక చిన్న తరహా ఫీడ్ మిల్లు యూనిట్‌ను ధృవీకరించి, ఎంపానెల్ చేస్తుంది.

ఇది ఆక్వాకల్చర్ కు ఒక కొత్త దిశగా ఉంది, దీనిలో సముద్ర ఆహార ఎగుమతులే ప్రధాన భాగం కాదు, పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడం, క్షార, బంజరు భూములను, లోతట్టు వనరులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు అవసరమగు ఆహార చేపల పెంపకంకు ఉపయోగించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతానికి కూడా పనిచేస్తుంది.

## ఎంపెడా ఎగుమతి పురస్కారాలు

21 వ ఐ.ఐ.ఎస్.ఎస్ ప్రారంభోత్సవం రోజున 2015 - 2016, 2016 -2017 సంవత్సరాల ఎంపెడా ఎగుమతి సమర్థత పురస్కారాలను శ్రీ సురేషు ప్రభు అందించారు. అత్యుత్తమ ప్రదర్శనని ప్రదర్శించిన కంపెనీలకు లోతైన సముద్ర చేపల వేట, స్థిరమైన ఆక్వాకల్చర్, అమలు పరచడం మరియు శిక్షణ వంటి బహుళ విభాగాలలో ఎంపెడా వార్షిక ఎగుమతి అవార్డులను అందిస్తుంది.

ఎంపెడా ఎగుమతి పురస్కారాలు 1990 లో ప్రారంభించ బడ్డాయి. రెండు ఉత్తమ తయారీ దారులు, ఎగుమతు దారులుకు కేటగిరీ 1 నుండి 5 వరకు ఇస్తున్నారు. గోవా వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ విజయ్ సర్దేశాయ్, మత్స్య మరియు జలవనరుల శాఖా మంత్రి వినోద్ పాలియంకార్, ఎంపెడా సభ్యుడు, పార్లమెంటు సభ్యులు శ్రీ కె. హరిబాబు, ఇతరులు హాజరైన వేడుకలో 2015-16, 2016-2017 సంవత్సరాలకు సంబంధించి మొత్తము 27 కంపెనీలకు పురస్కారాలను అందజేశారు.

## ఐ.ఐ.ఎస్.ఎస్ 2020

నమావేశంలో దీని గురించి ప్రకటించారు, 22 వ ఐ.ఐ.ఎన్.ఎన్.నమావేశంను 2020 లో కొచ్చిన్‌లో నిర్వహించబడుతుంది.

**ఐఐఎస్ఎస్ 2018 సాంకేతిక సమావేశం**
**సమావేశం-1 (27.01.2018 మధ్యాహ్నం)**

| సమావేశం చైర్మన్: డా.సి.యస్. రవిశంకర్, డైరెక్టర్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ, కోచి | |
|---|---|
| **విషయం** | **వక్తలు** |
| కీలకోపన్యాసం: **సముద్ర ఆహార మార్కెటింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం, విలువ జోడింపుల పాత్ర** | డా.సి.యస్. రవిశంకర్, డైరెక్టర్, సిఐఎఫ్‌టి, కోచి, భారత దేశం |
| ప్రధాన మార్కెట్లలో సముద్ర ఆహార భద్రతా అవసరాల అవలోకనం | డా.ఐ. కరుణాసాగర్, సీనియర్ డైరెక్టర్ (అంతర్జాతీయ సంబంధాలు), నిట్టే యూనివర్శిటీ, మంగళూరు, భారత దేశం |
| జియస్‌టి అమలు మరియు సముద్ర ఆహార రంగంలో దాని ప్రభావం | శ్రీ కార్తీక్ ఐవిఆర్ఎస్, లక్ష్మికుమరన్&శ్రీధరన్, చెన్నై, భారత దేశం |
| బ్రతికి ఉన్న, తినదగిన రొయ్యలు, చేపల రవాణా: అంతర్జాతీయ ప్రమాణాలు, ప్రత్యేక లక్షణాలు మరియు అవసరాలు | శ్రీ లిమ్ మెంగ్ హుయత్, ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, అపోలో ఆక్వేరియం, సింగపూర్ |
| అంతర్జాతాయ సముద్ర ఆహార మార్కెటింగ్‌లో ఇ-కామర్స్ ఉపయోగం | శ్రీ సంజయ్ శర్మ, గ్లోబల్ హెడ్, టిడిఐ ఇంటర్నేషనల్ ఇండియా(ప్రై)లి. న్యూఢిల్లీ, ఇండియా |

**సమావేశం-2 (28.01.2018 ఉదయం)**

| సమావేశం చైర్మన్: శ్రీ ఇలియాస్ సెయిట్, సెక్రటరీ జనరల్, భారత దేశపు సముద్ర ఆహార ఎగుమతి దారుల సంఘం | |
|---|---|
| **విషయం** | **వక్తలు** |
| కీలకోపన్యాసం: **సముద్ర ఆహార మార్కెటింగ్ మరియు ధృవీకరణ** | శ్రీ ఇలియాస్ సెయిట్, సెక్రటరీ జనరల్, ఎస్ఇఎఐ, చెన్నై, ఇండియా |
| విలువ జోడింపు “భావన, అవకాశాలు&సవాళ్ళు | శ్రీ కెన్ని థామస్, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్, జిన్ని మెరైన్ ట్రేడర్స్, వెరవాల్, గుజరాత్, ఇండియా |
| అంతర్జాతాయ మార్కెట్లో సముద్ర ఆహార గిరాకీ & సరఫరా: ధరను ప్రభావితం చేసే కారకాలు | శ్రీ అలెన్, మానేజింగ్ డైరెక్టర్ ఆఫ ఐస్‌లాండ్ సీఫుడ్ బర్రక్లోవ్ లి. (ఐఎస్‌బి), యుకె |
| సముద్ర ఆహార ధృవీకరణలు-వరమా లేదా వినాశనమా | శ్రీ చంద్రజిత్, డైరెక్టర్, వింఫే లాబరేటరీస్, కువైట్ |
| జపాన్ వారి పర్యావరణ గుర్తింపు | శ్రీ యోషియుకి షిగే, సీనియర్ ఎగ్జిక్యూటివ్, మేనేజింగ్ డైరెక్టర్, జపాన్ ఫిషరీస్ అసోసియేషన్, జపాన్ |

**సమావేశం-3 (28.01.2018 మధ్యాహ్నం)**

| **ఇతివృత్తం:** సముద్ర ఆహార ఎగుమతి వాణిజ్యం: నియంత్రణ అవసరాలు, పాటించేందుకు సవాళ్ళు | |
|---|---|
| **సమావేశం చైర్మన్: డా.ఎస్.కె. సక్సేనా, డైరెక్టర్, ఎక్స్‌పోర్ట్ ఇన్‌స్పెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా** | |
| **విషయం** | **వక్తలు** |
| కీలకోపన్యాసం: | డా.ఎస్.కె. సక్సేనా, డైరెక్టర్, ఇఐసి |
| ఎగుమతి ధృవికరణ: నియంత్రణ వర్తింపులో ఇఐసి పాత్ర | శ్రీ ఆర్.ఎం. మండ్లిక్, డిప్యూటీ డైరెక్టర్, ఇఐసి |
| ఇయు నిబంధనల ఆధారంగా భారత సముద్ర ఆహార ఎగుమతులలో సవాళ్ళు, అవకాశాలు | శ్రీ వోజ్‌సియచ్ డ్జివోర్స్కి, కౌన్సిలర్ ఫర్ హెల్త్ & ఫుడ్ సేఫ్టీ డెలిగేషన్ ఆఫ్ ది యూరోపియన్ యూనియన్ టు ఇండియా |

| | |
|---|---|
| సముద్ర ఆహార వాణిజ్యంలో జీవ భద్రత చర్యలు పాటించడంలో సవాళ్ళు | డా. కె.కె. విజయన్, డైరెక్టర్, ఐసిఎఆర్- సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్, చెన్నై |
| భారత ఆక్వాకల్చర్ సముద్ర ఆహార ఎగుమతులలో సవాళ్ళు, అవకాశాలు | డా. ఎ. రవి శంకర్, ఐపిఎస్, డైరెక్టర్ జనరల్, డ్రగ్స్ & కాపీ రైట్స్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్ర ప్రదేశ్ |
| ఆస్ట్రేలియా నియంత్రణల ఆధారంగా భారత సముద్ర ఆహార ఎగుమతులకు గల సవాళ్ళు మరియు అవకాశాలు | డా. నోరా గల్వే, కౌన్సిలర్ (వ్యవసాయం), ఆస్ట్రేలియన్ హై కమిషన్, న్యూఢిల్లీ |
| సముద్ర ఆహార ఎగుమతులు: పరిశ్రమ దృష్టికోణం | శ్రీ ఇలియాస్ సెయిట్, సెక్రటరీ జనరల్, ఎస్ఇఎఐ |

**సమావేశం-4 (29.01.2018 ఉదయం)**

| విషయం | వక్తలు |
|---|---|
| **భారత దేశం-ఇయు రొయ్యల ఒప్పందం** | |
| **సంధాన కర్త: శ్రీ ఆనంద్ క్రిష్ణన్, డిప్యూటీ వ్యవసాయ కౌన్సిలర్, నెదర్లాండ్ రాజ్య రాయబారి కార్యాలయం, న్యూఢిల్లీ** | |
| **సమావేశం చైర్మన్: డా.ఎ.జయతిలక్ ఐఎఎస్, చైర్మన్ సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి ప్రాధికార సంస్థ, కోచి, భారత దేశం** | |
| స్వాగతోపన్యాసం-విషయ ఉపోద్ఘాతం, ధన్యవాదాలు, ఇంట్రో సాల్/ఎస్టిఐపి, వర్క్‌షాప్ ప్రయోజనం మరియు ఫలితాలు | శ్రీ విల్లెం వాన్ డెర్ పిజ్ల్, సాలిడారిడాడ్/సీఫుడ్ ట్రేడ్ ఇంటిలిజెన్స్ పోర్టల్ |
| ప్రారంభోపన్యాసం | డా.ఎ.జయతిలక్ ఐఎఎస్, చైర్మన్, ఎంపెడా, ఇండియా |
| ఇయు మార్కెట్లో భారత రొయ్యలపై కొనుగోలు దారుల దృక్కోణం (వాణిజ్య దృక్కోణం) | శ్రీ ఫ్రాంక్ మొలెనార్ క్లాస్ పూల్ |
| తనికీలకు సంబంధించి ప్రస్తుత పరిణామాలపై ఇయు డిజి శాంటె దృక్కోణం | శ్రీ వోజ్‌సియచ్ డ్జివోర్స్కి, ఇయు డిజి శాంటె రిప్రజంటేటివ్, న్యూఢిల్లీ |
| తనికీలకు సంబంధించి పస్తుత పరిణామాలపై ఎగుమతి తనకీ కౌన్సిల్ దృక్కోణం | డా. ఎస్.కె. సక్సేనా, డైరెక్టర్, ఇఐసి ఆఫ్ ఇండియా |
| తనికీలకు సంబంధించి పస్తుత పరిణామాలపై ఇయు దిగుమతి దారుల దృక్కోణం | శ్రీ ఒలివియర్ హెుట్టేలెట్, యురోపియన్ సీఫుడ్ ఇంపోర్టర్ అండ్ ప్రాసెసర్స్ అలయన్స్/డచ్ ఫిష్ ఫెడరేషన్ |
| తనికీలకు సంబంధించి పస్తుత పరిణామాలపై భారత ఎగుమతి దారుల దృక్కోణం | శ్రీ ఇలియాస్ సెయిట్, సెక్రటరీ జనరల్, ఎస్ఇఎఐ |
| ఇయు-భారత దేశం ద్రాక్ష ఉదాహరణ, ఇయు నిషేదాన్ని నిరోదించడం/ఎత్తివేయడం లో నెదర్లాండ్-భారత దేశం సహకారం | శ్రీ వౌటెర్ వెర్వే, అగ్రికల్చరల్ కౌన్సిలర్, ఎంబసీ ఆఫ్ ది కింగ్‌డమ్ ఆఫ్ ది నెదర్లాండ్స్ |
| చర్చ: ఇయు-భారత దేశం రొయ్యల వాణిజ్యం వృద్ధి చెందడానికి ఎలా సహకరించుకోవాలి | శ్రీ విల్లెం వాన్ డెర్ పిజ్ల్, సాలిడారిడాడ్ ఎస్ఎస్ఇఎ |
| ముగింపు విశేషాంశాలు | డా. ఎం.కె. రామ్ మోహన్, జాయింట్ డైరెక్టర్, ఎంపెడా, భారత దేశం |
| వీడ్కోలు | శ్రీ వౌటెర్ వెర్వే, అగ్రికల్చరల్ కౌన్సిలర్, ఎంబసీ ఆఫ్ ది కింగ్‌డమ్ ఆఫ్ ది నెదర్లాండ్స్ |










ECOSYSTEM PARTICIPANTS
Weibo
Social Media
Enterprise Social Platform
AutoNavi
Location Based
Professional Service Providers
MARKETPLACES
Mobile Browser
Marketing
淘宝网
taobao.com
AliExpress
Digital Entertainment
天猫 TMALL.COM
Alibaba.com
Financing & Payment
聚划算
Sellers
Buyers
Logistics
Online and mobile commerce platform
TECHNOLOGY
DATA
TEAM
TDI




TECHNIC




















## సాంకేతిక సమావేశాలు

ఐ.ఐ.ఎస్.ఎస్ 2018, నిర్వహించిన మూడు రోజుల సాంకేతిక సమావేశాల్లో సముద్రాహార పరిశ్రమ వాటాదారులు, విధాన రూపకర్తలు మరియు ఇతర నిపుణులు విభిన్న విషయాలను చర్చించారు. వస్తు సేవల పన్ను (జి.ఎస్.టి) అంశాలపై స్పష్టత, నియమాల క్రమబద్ధీకరణ, ధృవీకరణ, తొలగించిన జాబితా వివాదాంశాలు, ఇతర సమస్యలు, ఆందోళనలను ఎగుమతిదారులు వ్యక్తపరచడానికి ఇది ఒక వేదిక నిచ్చింది.

ఇయు - భారత దేశ రొయ్యల సంఘం, నెదర్లాండ్స్ రాజ్యం దౌత్యకార్యాలయంతో కలిసి సమావేశం ముగింపు రోజున వివిధ వర్తక అంశాలపై చర్చించారు. ఇయు మార్కెట్‌కు భారతదేశం ఒక ప్రధానమైన రొయ్యల సరఫరాదారు.

వ్యాపారం నమ్మదగినదిగా ఉండటానికి, బహుళ ధృవీకరణ పత్రాలు పొందటానికి అయ్యేఖర్చులు మరియు పనిభారం తగ్గించడానికి ఒక సాధారణ ప్రామాణిక ధృవీకరణ అవసరం గురించి భారత సముద్ర ఆహార పరిశ్రమ వాటాదారులు ఒక సమావేశంలో గళమెత్తారు. అన్నిరకాల ఇబ్బందులతో పాటు, వ్యక్తిగత దేశాలు వాటి ధృవపత్రాలకు కట్టుబడి ఉండటం సంస్థలకు అవసరమయ్యే ధృవప్రత్రాలను సిద్ధం చేయడం, రికార్డుల నిర్వహించడం గజిబిజి ప్రక్రియ అని వారు చెప్పారు. అయినప్పటికీ చివరి వినియోగదారుల హామీకోసం ధృవీకరణ అవసరమని పలువురు ఒప్పుకొన్నారు. "ధృవీకరణ కేవలం నాణ్యత మరియు విశ్వసనీయత మాత్రమే నిర్ధారించదు కానీ బ్రాండ్ అవగాహన కూడా, మెరుగైన ఖాతాదారుల సంబంధం, ధరలు పెరుగుదల, తదితరాలు వంటి సానుకూల ఫలితాలను సంస్థకు ఇది క్రమంగా తీసుకురాగలదు" అని వింపే లెబొరేటరీస్, కువైట్ డైరెక్టర్ శ్రీ చంద్రజిత్ చెప్పారు.

జీవసంబంధ, రసాయనిక, భౌతిక ప్రమాదాల నుండి ఆహారభద్రత కోసం ప్రమాణ సామీప్యము ప్రమాద విశ్లేషణ సంక్షోభ నియంత్రణ అంశాలు (హెచ్.ఎ.సి.సి.పి), ఐ.ఎస్.ఓ 9001 : 2015, బ్రిటిష్ రిటైల్ కన్సార్టియం (బి.ఆర్.సి) మరియు ఇతర ధృవీకరణల గురించి అతను విశదపరిచాడు. ఐ.ఎస్.ఓ 9001 : 2008 వంటి ధృవీకరణలు ఇకపై చెల్లుబాటు అయ్యే అవకాశం లేదు, ఉత్పత్తులు మరియు సంబంధిత సామాగ్రిపై దీనిని తీసివేయాల్సిన అవసరం ఉంది అని ఆయన జోడించారు.









ఐఐఎస్ఎస్ లో మాట్లాడుతున్న ఎంపెడా చైర్మన్ డా.ఎ.జయతిలక్















21st
A JAYATHILAK
MANOHAR PARRIKAR








21st INDIA INTERNATIONAL SEAFOOD SHOW 2018



ఐఐఎస్ఎస్ 2018 కార్యక్రమ కేటలాగ్ ఆవిష్కరిస్తున్న గోవా ముఖ్యమంత్రి శ్రీ మనోహర్ పారికర్












MPEDA


TECHNIC
SESSION
21st
INDIA INTERNATIONAL
SEAFOOD SHOW 2018

జపాన్ ఫిషరీస్ అసోసియేషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యోషియుకి షిగే, పర్యావరణ లేబులింగ్ ప్రాముఖ్యతను గురించి ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు "ఖాతాదారుడికి వనరుల నిర్వహణ పై అవగాహన పెంపొందించే లక్ష్యాలతో, పర్యావరణ వ్యవస్థ, వనరుల సుస్థిరత్వాన్ని పరిగణలోకి తీసుకొన్న పద్ధతిలో పట్టుకొన్నవి అనే గుర్తులను చేపల ఉత్పత్తులపై సూచించడమే సముద్ర పర్యావరణ లేబుల్స్ అని చెప్పారు. ఇలాంటి ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా చేపలపెంపకం దార్ల పరిరక్షణా ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం అని శ్రీ షిగే మరలా చెప్పారు. భవిషత్తులో నిలకడైన చేపల పెంపకం భరోసా కోసం వారి ప్రయత్నాలు అవసరం అని ఆయన చెప్పారు.

ప్రాసెసింగ్ మరియు సముద్ర ఉత్పత్తుల ఎగుమతి వంటి




ఉత్తమ స్టాల్: విదేశీ–ఆసియా రిఫ్రిజిరేషన్ ఇండస్ట్రీ స్టాక్ కంపెనీ




రెండవ ఉత్తమ స్టాల్: విదేశీ– గ్లోరీ కం.లి.




ఉత్తమ స్టాల్: నమోదైన ఎగుమతి దారులు–గద్రె మెరైన్ ఎక్స్‌పోర్ట్ ప్రై.లి.




రెండవ ఉత్తమ స్టాల్: నమోదైన ఎగుమతి దారులు–కెయన్‌సి ఆగ్రో లి.




ఉత్తమ స్టాల్: భారతీయ–ఇషిదా ఇండియా ప్రై.లి.



రెండవ ఉత్తమ స్టాల్: భారతీయ–ప్యారీ కెమికల్స్

# ముఖచిత్ర కథనం

వివిధ అంశాలు చర్చిస్తున్న ఒక సాంకేతిక సదస్సులో పాల్గొన్న అనేకమంది, బహుళ కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి పన్నులు అన్నింటిని కలిపే ఒకే జి.ఎస్.టి పన్నుగా విలీనంతో సంతోషంగా ఉన్నారు. అయినప్పటికీ, కొత్త పన్ను విధానంలోని సూక్ష్మభేదాలను అర్థం చేసుకోవడం కష్టం అనివారు కనుగొన్నారు.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను (జి.ఎస్.టి) పై వారి ఆందోళనలపై చాలా సార్లు వివరించినట్లు సముద్ర ఆహార ఎగుమతిదారులు గుర్తించినప్పటికీ, వారి వర్తకంకు ఆటంకం కలిగించిన అనేక కొరతగా జి.ఎస్.టి ఉన్న నిబంధనలును వారు ఎత్తి చూపారు.

పన్ను వాపసు విధానం గురించి వివరించి, సరళీకృతం చేసినప్పటికీ, ఆ ప్రయోజనం పొందడానికి ప్రత్యేక కాలపట్టిక లేకపోవడం వల్ల ఎగుమతిదారులు ఇంకా వాపసు పొందలేదు. వ్యాపార ఎగుమతిదారులకు విసుగు పుట్టించే సమస్యలు గిడ్డంగులు మరియు ప్రయోజనాలు కోరడంలో లోపాలను రాష్ట్ర జి.ఎస్.టి పరిధిలో కాకుండా కేవలం కేంద్ర జి.ఎస్.టి పరిధిలో ఉంచడం.

వారి సందేహాలను తీర్చడం కోసం వాణిజ్య చట్టం నిపుణుడు శ్రీ ఐ.వి.ఆర్.ఎన్. కార్తీక్, ఎగుమతులతో సంబంధం ఉన్న అనేక జి.ఎస్.టి నిబంధనలపై స్పష్టత అవసరం అని చెప్పారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతి లక్ష్యాన్ని సాధించడానికి అధికారమిచ్చే జి.ఎస్.టి పాలనా విధానం కీలకమైనది.

## గెలిచిన వారు

**1. ఉత్తమ సౌలభ్య ఉత్పత్తి**




గెలిచినవారు: మసాలా మకెరల్: గద్రె మెరైన్ ఎక్స్‌పోర్ట్ ప్రై.లి., రత్నగిరి

**2. ఉత్తమ రిటైల్ ప్యాకింగ్**





గెలిచినవారు: ఫ్రెష్ తిలాపియా ఇన్ ఇన్‌టాక్ట్ ప్యాకింగ్: వెస్ట్‌కోస్ట్ ఫ్రాజెన్ ప్రై.లి., ముంబై

**3 ఉత్తమ నవప్రకల్పన ఉత్పత్తి**




గెలిచినవారు: ఫిష్ శీక్ కబాబ్ వెస్ట్‌కోస్ట్ ఫ్రాజెన్ ప్రై.లి., ముంబై



ఐఐఎస్ఎస్ 2018 ఉత్తమ స్టాల్ మరియు ఉత్పత్తుల పురస్కార గ్రహీతలతో ఎంపెడా చైర్మన్ డా.ఎ.జయతిలక్ ఐఎఎస్

**2015-16 సంవత్సరానికి ఎగుమతి పురస్కార గ్రహీతల జాబితా**

| విభాగం | స్థానం | పురస్కార గ్రహీత |
|---|---|---|
| I. (ఎ) మొత్తం ఎగుమతులు-విలువ ప్రకారం | ప్రథమ | ఎమ్/ఎస్. ఫాల్కన్ మెరైన్ ఎక్స్‌పోర్ట్స్ లి., భువనేశ్వర్ |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. దేవి సీ ఫుడ్స్ లి., విశాఖపట్నం |
| I. (బి) మొత్తం ఎగుమతులు-పరిమాణం ప్రకారం | ప్రథమ | ఎమ్/ఎస్. ముక్కా సీ ఫుడ్ ఇండస్ట్రీస్ ప్రై.లి., మంగళూరు |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. ఫాల్కన్ మెరైన్ ఎక్స్‌పోర్ట్స్ లి., భువనేశ్వర్ |
| II. వస్తువు ప్రకారం | | |
| (ఎ) ఘనీభవించిన రొయ్యలు | ప్రథమ | ఎమ్/ఎస్. ఫాల్కన్ మెరైన్ ఎక్స్‌పోర్ట్స్ లి., భువనేశ్వర్ |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. దేవి సీ ఫుడ్స్ లి., విశాఖపట్నం |
| (బి) ఘనీభవించిన సెఫలోపాడ్లు | ప్రథమ | ఎమ్/ఎస్. బ్లూ వాటర్ ఫుడ్స్ & ఎక్స్‌పోర్ట్స్ ప్రై.లి., మంగళూరు |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. గ్రాండ్ మెరైన్ ఫుడ్స్, అలప్పుఝ |
| (సి) ఘనీభవించిన వాజాల చేపలు | ప్రథమ | ఎమ్/ఎస్. రామేశ్వర్ కోల్డ్ స్టోరేజ్, వీరావల్ |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. ఇండియన్ మెరైన్ ఇండస్ట్రీస్, కోచి |
| (డి) చల్లటి సముద్ర ఉత్పత్తులు | ప్రథమ | ఎమ్/ఎస్. ఆక్వా వరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రై.లి., చెన్నై |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. గోల్డ్‌మెరైన్ వరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రై.లి., చెన్నై |
| (ఇ) ఎండిన సముద్ర ఉత్పత్తులు | ప్రథమ | ఎమ్/ఎస్. ముక్కా సీ ఫుడ్ ఇండస్ట్రీస్ ప్రై.లి., మంగళూరు |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. గ్లోబల్ ఇంపెక్స్ ట్రేడింగ్, ముంబై |
| (ఎఫ్) మొలస్క్‌లు సెఫలోపాడ్లు తప్ప | ప్రథమ | ఎమ్/ఎస్. సీబాయ్ ఫిషరీస్ ప్రై.లి., త్రివేండ్రం |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. కాపిథన్ ఎక్స్‌పోర్టింగ్ కం., కొల్లం |
| III. బ్రతికి ఉన్న సముద్ర ఉత్పత్తులు అక్వేరియం చేపలు తప్ప | ప్రథమ | ఎమ్/ఎస్. కన్నన్ మెరైన్ ఫుడ్స్, చెన్నై |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. స్కానెట్ ట్రేడింగ్ ప్రై.లి., చెన్నై |
| IV. అక్వేరియం చేపలు | ప్రథమ | ఎమ్/ఎస్. పేసిన ఇండికా, కోల్‌కతా |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. ఆసియన్ ఎక్స్‌పోర్ట్స్, కోల్‌కతా |
| V. ప్రత్యేక ప్రయత్నాలు | | |
| (ఎ) విలువ జోడించిన ఉత్పత్తులు | ప్రథమ | ఎమ్/ఎస్. ఆక్సిలరేటెడ్ ఫ్రీజ్ డ్రైయింగ్ కం.లి., అలప్పుఝ |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. హెచ్ఐసి-ఎబిఎఫ్ స్పెషల్ ఫుడ్స్ ప్రై.లి., అలప్పుఝ |
| (బి) మహిళా పారిశ్రామిక వేత్త | ప్రథమ | ఎమ్/ఎస్. వసాయ్ ఫ్రోజన్ ఫుడ్స్, థానె |

**2016-17 సంవత్సరానికి ఎగుమతి పురస్కార గ్రహీతల జాబితా**

| విభాగం | స్థానం | పురస్కార గ్రహీత |
|---|---|---|
| **I. (ఎ) మొత్తం ఎగుమతులు-విలువ ప్రకారం** | ప్రథమ | ఎమ్/ఎస్. దేవి ఫిషరీస్ లి., విశాఖపట్నం |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. దేవి సీ ఫుడ్స్ లి., విశాఖపట్నం |
| **I. (బి) మొత్తం ఎగుమతులు-పరిమాణం ప్రకారం** | ప్రథమ | ఎమ్/ఎస్. గద్రే మెరైన్ ఎక్స్‌పోర్ట్ ప్రై.లి., రత్నగిరి |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. ముక్కా సీ ఫుడ్ ఇండస్ట్రీస్ ప్రై.లి., మంగళూరు |
| **II. వస్తువు ప్రకారం** | | |
| **(ఎ) ఘనీభవించిన రొయ్యలు** | ప్రథమ | ఎమ్/ఎస్. దేవి ఫిషరీస్ లి., విశాఖపట్నం |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. దేవి సీ ఫుడ్స్ లి., విశాఖపట్నం |
| **(బి) ఘనీభవించిన సెఫలోపాడ్లు** | ప్రథమ | ఎమ్/ఎస్. ప్రాఫాడ్ వైలెట్ మెరైన్ ఎక్స్‌పోర్ట్స్ ప్రై.లి., కోచి |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. సిల్వర్ సీ ఫుడ్, పోర్‌బందర్ |
| **(సి) ఘనీభవించిన వాజాల చేపలు** | ప్రథమ | ఎమ్/ఎస్. సిల్వర్ సీ ఫుడ్, పోర్‌బందర్ |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. ఇండియన్ మెరైన్ ఇండస్ట్రీస్, కోచి |
| **(డి) చల్లటి సముద్ర ఉత్పత్తులు** | ప్రథమ | ఎమ్/ఎస్. ఆక్వా వరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రై.లి., చెన్నై |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. గోల్డ్‌మెరైన్ వరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రై.లి., చెన్నై |
| **(ఇ) ఎండిన సముద్ర ఉత్పత్తులు** | ప్రథమ | ఎమ్/ఎస్. ముక్కా సీ ఫుడ్ ఇండస్ట్రీస్ ప్రై.లి., మంగళూరు |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. రాజ్ ఫిష్ మీల్ & ఆయిల్ కంపెనీ, ఉడిపి |
| **(ఎఫ్) మొలస్కులు సెఫలోపాడ్లు తప్ప** | ప్రథమ | ఎమ్/ఎస్. సీబాయ్ ఫిషరీస్ ప్రై.లి., త్రివేండ్రం |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. జాక్విన్ సీ ఫుడ్స్, కడలూరు |
| **III. బ్రతికి ఉన్న సముద్ర ఉత్పత్తులు అక్వేరియం చేపలు తప్ప** | ప్రథమ | ఎమ్/ఎస్. కన్నన్ మెరైన్ ఫుడ్స్, చెన్నై |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. స్కానెట్ ట్రేడింగ్ ప్రై.లి., చెన్నై |
| **IV. అక్వేరియం చేపలు** | ప్రథమ | ఎమ్/ఎస్. మలబార్ ట్రాపికల్స్, కోల్‌కతా |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. ఆక్వాటిక్ వరల్డ్, ముంబై |
| **V. ప్రత్యేక ప్రయత్నాలు** | | |
| **(ఎ) విలువ జోడించిన ఉత్పత్తులు** | ప్రథమ | ఎమ్/ఎస్. గద్రే మెరైన్ ఎక్స్‌పోర్ట్ ప్రై.లి., రత్నగిరి |
| | ద్వితీయ | ఎమ్/ఎస్. ఆక్సిలరేటెడ్ ఫ్రీజ్ డ్రైయింగ్ కం.లి., అలప్పుఝ |
| **(బి) మహిళా పారిశ్రామిక వేత్త** | ప్రథమ | ఎమ్/ఎస్. వసాయ్ ఫ్రోజన్ ఫుడ్స్, థానె |

# ముఖచిత్ర కధనం

సముద్ర ఆహార జీవితకాలం పెంచడానికి, తద్వారా రైతులు వారి ఉత్పత్తులకు తగిన ధరలు పొందడంలో సహాయం అందించుటకు అవసరమైన సముద్ర ఆహార ప్రాసెసింగ్‌లో కొత్త, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజి, కోచి డైరెక్టర్ డాక్టర్ సి.ఎన్.రవిశంకర్ అందించారు.

ప్రధాన మార్కెట్లలో సముద్ర ఆహార భద్రత అవసరాల అవలోకనం ను నిట్టే విశ్వవిద్యాలయం, మంగుళూరు సీనియర్ డైరెక్టర్ (అంతర్జాతీయ సంబంధాలు) డా.ఐ.కరుణాసాగర్ వివరించారు.

బ్రతికి ఉన్న, తినదగిన రొయ్యలు, చేపలకు అంతర్జాతీయ మార్కెట్లో గిరాకీలు పెరుగుతున్నాయి. కాబట్టి బ్రతికి ఉన్న సముద్ర ఉత్పత్తుల రవాణా కోసం తాజా సాంకేతికతలను స్వీకరించడం తప్పని సరి అని అపోలో అక్వేరియం, సింగపూర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, శ్రీ లిమ్‌మెంగ్ హుయత్ చెప్పారు.

## స్టాల్ పురస్కారాలు 2018

ఉత్తమ స్టాల్ (విదేశీ) విభాగంలో వియత్నాంకు చెందిన ఎమ్/ఎస్ ఆసియా రిఫ్రిజిరేషన్ పరిశ్రమ జాయింట్ స్టాక్ సంస్థకు మొదటి బహుమతి వచ్చింది. అయితే వియత్నాంకే చెందిన ఎమ్/ఎస్ గ్లోరి కం.లి రన్నర్ అప్ (రెండవ బహుమతి) పొందింది. నమోదు చేసుకొన్న ఎగుమతిదారుల విభాగంలో బెస్ట్ స్టాల్ పురస్కారం ఎమ్/ఎస్ గద్రే మెరైన్ ఎక్స్‌పోర్ట్ ప్రై.లి. కు లభించగా ఈ విభాగంలోనే రెండవ ఉత్తమ స్టాల్‌గా ఎమ్/ఎస్. కె.ఎన్.సి ఆగ్రోలిమిటెడ్ ఎన్నికైంది. ఉత్తమ భారతీయ స్టాల్ పురస్కారం ను ఎమ్/ఎస్ ఇషిదా ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌కు ఇవ్వగా, ఇదే విభాగంలో రెండవ ఉత్తమ పురస్కారంను ఎమ్/ఎస్ ప్యారి కెమికల్స్‌కు ఇచ్చారు. భారతీయ సముద్రఆహార ఎగుమతిదారుల సంఘం (ఎస్.ఇ.ఎ.ఐ) అధ్యక్షుడు శ్రీ వి.పద్మనాభమ్ సమక్షంలో ఎంపెడా చైర్మన్ డా.ఎ. జయతిలక్ ఈ పురస్కారాలను ప్రధానం చేశారు.

## ఐ.ఐ.ఎస్.ఎస్ 2018 ఉత్పత్తి పురస్కారాలు

ఐ.ఐ.ఎస్.ఎస్ 2016 లో లాగే ఐ.ఐ.ఎస్.ఎస్ 2018 లో కూడా ఉత్పత్తుల ఆవిష్కరణ కోసం 3 విభాగాల లో ఉత్పత్తి పురస్కార పోటీలను విజయవంతంగా నిర్వహించారు. కొత్త ఉత్పత్తుల కోసం ప్రాసెసర్లను / ఎగుమతిదారులను ప్రోత్సహించడమే ఈ చొరవ ప్రధాన ఉద్దేశ్యం ఐ.ఐ.ఎస్.ఎస్ 2018 ఉత్పత్తి పురస్కార విభాగాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. ఉత్తమ సౌలభ్యం ఉత్పత్తి

ఈ విభాగంలో తుది వినియోగదారులు, వినియోగదారులకు అనకూలమైన సముద్ర ఆహార ఉత్పత్తుల కోసం పోటీ.

2. ఉత్తమ రిటైల్ ప్యాకేజింగ్

ఈ విభాగంలో రిటైల్ మార్కెటింగ్ కోసం ఉద్దేశించిన సముద్ర ఆహార ప్యాకేజింగ్ లేదా ఏవేని 2 కిలోల కన్నా తక్కువగా ఉన్న ఉత్పత్తులను ప్యాకింగ్ చేయడానికి దేశీయ లేదా అంతర్జాతీయ మార్కెట్లో ఇప్పటికీ అందుబాటులో ఉండి మరియు తీర్పు ప్రమాణాలలో పేర్కొన్న లక్షణాల మధ్య పోటీ.

3.ఉత్తమ నవ ప్రకల్పన ఉత్పత్తి

ఈ విభాగంలో సిద్ధంగా ఉన్న నూతన సముద్ర ఆహార ఉత్పత్తులు లేదా దేశీయ, అంతర్జాతీయ రిటైల్ మార్కెట్లలో ప్రవేశ పెట్టడానికి గొప్ప సామర్థ్యం కలిగి ఉండి మరియు తీర్పు ప్రమాణాలలో ప్రస్తావించబడిన లక్షణాలు మధ్య పోటీ.

# నవంబరు 2017 లో భారత దేశంలో ఎంపిక చేయబడిన నౌకాశ్రయాల లో దింపబడిన సముద్ర చేపల ముఖ్యాంశాలు.

వినోద్ ఎస్. రవీంద్రన్, వి.వి.అఫ్జల్, జాయిన్ వి థామస్,

**నెట్‌ఫిష్-ఎంపెడా**

భారతదేశంలోని తూర్పు, పశ్చిమ తీరప్రాంతాల వెంట ఉన్న ప్రధాన నౌకాశ్రయాల లో వచ్చి ఆగిన పడవలు మరియు దింపిన చేపల సమాచారంను ఎంపెడా యొక్క చేపలు పట్టుకొనే ధృవీకరణ వ్యవస్థలో భాగంగా నెట్‌ఫిష్ నమోదు చేస్తుంది. దేశంలోని 9 సముద్ర తీర రాష్ట్రాలలోని 47 ప్రధాన నౌకాశ్రయాలు మరియు చేపలు దింపే కేంద్రాలకు వచ్చిన పడవలు మరియు దింపిన చేపలను

**పట్టిక. 1. సమాచార సేకరణ కోసం ఎంపిక చేయబడిన నౌకాశ్రయాలు మరియు దింపుడు కేంద్రాల జాబితా.**


| వ.నం. | రాష్ట్రం | చేపలు పట్టే రేవు |
|---|---|---|
| 1 | కేరళ | బేపూర్ |
| 2 | | పుతియప్పా |
| 3 | | థొప్పుంపాడి |
| 4 | | మునంబం |
| 5 | | షక్తికులంగరా |
| 6 | | థొట్టపల్లి |
| 7 | | కాయంకులం |
| 8 | | విఝ్ఝింజం |
| 9 | కర్నాటక | మంగళూరు |
| 10 | | మాల్పె |
| 11 | | గంగోలి |
| 12 | | తాద్రి |
| 13 | | కర్వార్ |
| 14 | | హొన్నావర్ |
| 15 | మహారాష్ట్ర | హార్నె |
| 16 | | న్యూ ఫెర్రీ వార్ఫ్ |
| 17 | | రత్నగిరి (మిర్కార్వాడ) |
| 18 | | ససాన్ డాక్ |
| 19 | గుజరాత్ | వెరవల్ |
| 20 | | పోర్బందర్ |
| 21 | | మంగ్రోల్ |
| 22 | వెస్ట్‌బెంగాల్ | డిఘా (సంకర్‌పూర్) |
| 23 | | డెషాప్రాన్ |
| 24 | పశ్చిమ బెంగాల్ | నంఖాన |
| 25 | | సుల్తాన్‌పూర్ |
| 26 | | కక్‌ద్వీప్ |
| 27 | | రైడిగి |
| 28 | ఒడిషా | పరదీప్ |
| 29 | | బలరామ్‌గడి |
| 30 | | బహబలాపూర్ |
| 31 | | ధామర |
| 32 | ఆంధ్ర ప్రదేశ్ | కాకినాడ |
| 33 | | మచిలీపట్నం |
| 34 | | నిజాంపట్నం |
| 35 | | విశాఖపట్నం |
| 36 | తమిళనాడు | చెన్నై |
| 37 | | పఝియార్ |
| 38 | | నాగపట్టినం |
| 39 | | ట్యూటికోరిన్ |
| 40 | | కడలూర్ |
| 41 | | మండపం |
| 42 | | చిన్నముట్టం |
| 43 | | కొలాచెల్ |
| 44 | | పాండిచేరి |
| 45 | | కరైకాల్ |
| 46 | గోవా | కట్బోనా |
| 47 | | మాలిమ్ |

నమోదు ద్వారా భారత తీర ప్రాంతంలో సముద్ర చేపలు పట్టుకోవడంను నెట్‌ఫిష్ పర్యవేక్షిస్తుంది. నవంబరు 2017 సమయంలో భారతదేశం ప్రధాన నౌకాశ్రయాల వద్ద దింపిన సముద్ర చేపల ముఖ్యంశాలను ఈ నివేదిక అందిస్తుంది.


## దింపబడిన చేపల ఆధారంగా అంచనాలు

నవంబరు 2017 సమయంలో ఎంచుకొన్న 47 నౌకాశ్రయాలు మరియు చేపలు దింపే కేంద్రాలలో మొత్తం మీద 104988.48

# కేంద్ర ప్రాంతం




పటం. 1. నవంబర్ 2017 లో వర్గాల వారీగా దించిన వివిధ చేపలు




పటం. 2. నవంబర్ 2017 లో దించిన ప్రధాన చేపలు

టన్నుల సముద్ర చేపల క్యాచ్ లాండింగ్స్ నమోదు చేయబడ్డాయి. మొత్తం పట్టుకొన్న చేపలలో సముద్ర పైభాగం పై నివసించే వాజాలు గల చేపలు 54485.10 టన్నులు (52%), సముద్ర అంతర్భాగంలో నివసించే వాజాలుగల చేపల వనరులు 25499.46 టన్నులు (24%), గుల్ల చేపల వనరులు 25003.91 (24%) కలిగి ఉన్నాయి.

ఈ నెల సమయంలో దింపిన చేపలలో 112 రకాలున్నాయి. వాటిలో ఎక్కువగా ఉన్న మొదటి 5 రకాలు క్రమానుగుణ శ్రేణిలో నూన కవల్లూ, కాన గర్తలు, సవల్లూ, కటిల్ ఫిష్ మరియు కముత సంచులు ఈ ఐదు జాతులు కలిసి మొత్తం పట్టిన చేపలలో 48% గా ఉన్నాయి (బొమ్మ.2) ఈ సమయంలో నూన కవల్లూ గరిష్టంగా

**పట్టిక. 2. నవంబర్ 2017 లో వర్గాల వారీగా దించిన వివిధ చేపలు**

| చేప రకం | పరిమాణం ట. | మొత్తం క్యాచ్‌లో % |
|---|---|---|
| పెలాజిక్ వాజాలు గల చేపలు | | |
| నూన కవల్లూ | 15299.86 | 14.57 |
| కానగర్తలు | 12191.80 | 11.61 |
| సవల్లూ | 7938.60 | 7.56 |
| ట్యూనా చేప | 3559.39 | 3.39 |
| నెత్తల్లు | 2423.10 | 2.31 |
| చిన్న కవల్లూ | 2325.99 | 2.22 |
| వంజరం | 2052.48 | 1.95 |
| వనమట్టాలు | 2009.39 | 1.91 |
| స్క్వాడ్స్ | 2005.71 | 1.91 |
| అభానోస్ | 1026.55 | 0.98 |
| కొడాయి చేప | 737.83 | 0.70 |
| పార్ | 638.28 | 0.61 |
| జంతీకులు చేప | 482.95 | 0.46 |
| జల్లటి | 436.71 | 0.42 |
| హెర్రింగ్స్ | 381.86 | 0.36 |
| పొలస | 242.84 | 0.23 |
| పల్లె చేప | 115.34 | 0.11 |
| ఓరియంటల్ బొనిటో | 98.60 | 0.09 |
| కొప్పర చేప | 84.74 | 0.08 |
| మర్లిన్స్ | 84.42 | 0.08 |
| బొంత పరిగి | 71.97 | 0.07 |
| ఇలిష్ | 56.11 | 0.05 |
| బార్బుడ్ హాప్ బీక్ | 54.70 | 0.05 |
| ప్లాట్ నీడిల్ ఫిష్ | 38.99 | 0.04 |
| కొబియా | 30.71 | 0.03 |
| సీ బాస్ | 27.77 | 0.03 |
| నీడిల్ ఫిష్ | 21.90 | 0.02 |
| రెయిన్‌బో రన్నర్ | 17.86 | 0.02 |
| మాగా | 14.44 | 0.01 |
| సిల్వర్ సిల్లగో | 10.84 | 0.01 |
| పాల బొంత | 1.90 | 0.00 |
| ఇండియన్ థ్రెడ్ ఫిష్ | 1.50 | 0.00 |
| మొత్తం | *54485.10* | *51.90* |
| డిమర్సల్ వాజాల చేపలు | | |
| డిస్కో మీను | 4991.75 | 4.75 |
| పులిపాన | 4447.01 | 4.24 |
| జపనీస్ చాలనీర కంటి | 4347.56 | 4.14 |
| మురి మీను | 3022.96 | 2.88 |
| కాట్ మోటాహూ | 2156.21 | 2.05 |
| వాలగ | 1609.51 | 1.53 |
| తుండవ | 1527.45 | 1.45 |


# కేంద్ర ప్రాంతం

**పట్టిక. 2. నవంబర్ 2017 లో వర్గాల వారీగా పట్టిన చేపలు**

| | | |
|---|---|---|
| కొరమీను | 1440.87 | 1.37 |
| నల్ల చందువా | 1012.87 | 0.96 |
| మెలుగు చేప | 231.67 | 0.22 |
| రతీ గులివింద | 222.25 | 0.21 |
| కరా | 129.24 | 0.12 |
| టీకే | 128.68 | 0.12 |
| అంబట్టన్ పారా | 76.64 | 0.07 |
| కిలిపోతు చేప | 39.68 | 0.04 |
| గ్లాజీ పెర్చ్‌లెట్ | 35.23 | 0.03 |
| ఫ్లోల్ | 31.10 | 0.03 |
| సీబ్రీమ్స్ | 23.45 | 0.02 |
| విప్ ఫిన్ సిల్వర్ బిడ్డి | 7.65 | 0.01 |
| ఇండియన్ హాలీబుట్ | 6.37 | 0.01 |
| కిలిమేను | 5.60 | 0.01 |
| సొరపుట్ | 4.24 | 0.00 |
| స్పైన్ ఫూట్ | 1.20 | 0.00 |
| మచ్చల బొంకే | 0.27 | 0.00 |
| మొత్తం | ***25499.46*** | ***24.29*** |
| గుల్ల చేపలు | | |
| క్రస్టేషియన్లు | | |
| పీనాయిడ్ రొయ్యలు | 8280.97 | 7.89 |
| సముద్ర పీత | 643.51 | 0.61 |
| మట్టి పీత | 108.13 | 0.10 |
| కొంజు చేప | 16.17 | 0.02 |
| పీనాయడ్ కాని రొయ్యలు | 1.20 | 0.00 |
| మొత్తం క్రస్టేషియన్లు | 9049.98 | 8.62 |
| మొలస్కలు | | |
| కటిల్ ఫిష్ | 7878.87 | 7.50 |
| కమత సంచులు | 6580.24 | 6.27 |
| ఆక్టోపస్ | 1494.83 | 1.42 |
| మొత్తం మొలస్కలు | 15953.93 | 15.20 |
| మొత్తం గుల్ల చేపలు | 25003.91 | 23.82 |
| సంపూర్ణ మొత్తం | ***104988.48*** | ***100.00*** |


పట్టుకో బడినదిగా నమోదు చేయబడింది. ఈ రకంను 15299.86 టన్నులు పట్టుబడ్డాయి, ఇది మొత్తం పట్టిన వాటిలో 15% ఉంది. పైన పేర్కొన్న 5 ప్రధాన చేపలతో పాటు పట్టుబడిన చేపలలో ముఖ్యమైనవి జపనీసు చాల నీర కంటి, పుల్లిపానలు 4347.56 టన్నులు మరియు 4242.25 టన్నులు వాటాలతో వరుసగా ఉన్నాయి. ఈ మాసంలో తక్కువ పరిమాణం అంటే 0.27 టన్నులు కలిగిన జాతిగా మచ్చల బొంకే చేపగా నమోదు చేయబడింది.

ఈ నెలలో నమోదుచేయబడ్డ వివిధ చేపల రకాల పరిమాణంను పటం.2 లో ఇవ్వబడింది. సముద్ర పైభాగంపై నివసించే వాజాలు గల చేపల వనరులలో, నూన కవల్లూ అత్యధికంగా పట్టిన చేపలుగా నమోదు చేయబడింది. దీని తరువాత కాన గర్తలూ మరియు సవల్లూ ఉన్నాయి. సముద్ర అంతర్భాగంలో నివసించే వాజాలు గల చేపలలో ప్రధానంగా పట్టుకొన్న చేపలు డిస్కో మీను, పుల్లిపానలు, జపనీస్ చాల నీర కంటి ఉన్నాయి. పట్టిన షెల్ వున్న చేపలలో సుమారు




పటం.3. నవంబర్ 2017 లో ప్రాంతాల వారీగా పట్టిన చేపలు

64% కటిల్‌ఫిష్, కమత సంచులు, మరియు ఆక్టోపస్ వంటి మొలస్కన్లు, మిగిలిన 36% క్రస్టేషియన్‌లు ఉన్నాయి. క్రస్టేషియన్‌లలో పీనాయిడ్ రొయ్యలు ఎక్కువ వాటా కలిగి ఉన్నాయి. వాటిలో కరిక్కడి రొయ్యలు ప్రధానవాటా (2505.04 టన్నులు) కలిగి ఉన్నాయి.




ప్రతి ప్రాంతంలో వర్గాల వారీగా పట్టిన చేపలకు మొత్తం చేపలతో పోల్చుట (టన్నులలో)

## ప్రాంతాల వారీగా పట్టిన చేపల వివరాలు


ప్రాంతాల వారీగా దించబడిన వాటి సమాచారం ను మదింపు చేయగా, దక్షిణ పశ్చిమ తీరం (కేరళ, కర్ణాటక, గోవాలోని 15 ఎన్నుకోబడిన నౌకాశ్రయాలు ఉన్నాయి) గరిష్ట పరిమాణాన్ని అంటే

# కేంద్ర ప్రాంతం

**పట్టిక. 3. నవంబర్ 2017 లో ప్రాంతాల వారీగా పట్టిన ప్రధాన చేపలు**

| చేప రకం | పరిమాణం ట. | ప్రాంతంలో మొత్తం క్యాచ్ లో % |
|---|---|---|
| **నైరుతి** | | |
| నూన కవల్లూ | 14501.30 | 31.05 |
| కాన గర్తలు | 4250.00 | 9.10 |
| కముత సంచులు | 3143.53 | 6.73 |
| కటిల్ ఫిష్ | 2852.48 | 6.11 |
| సవల్లూ | 2313.53 | 4.95 |
| **వాయువ్యం** | | |
| పార్ | 6538.96 | 15.42 |
| సవల్లూ | 4512.71 | 10.64 |
| కటిల్ ఫిష్ | 4150.42 | 9.79 |
| జపనీస్ చాలనీర కంటి | 3728.90 | 8.79 |
| కముత సంచులు | 2919.44 | 6.88 |
| **ఆగ్నేయం** | | |
| కటిల్ ఫిష్ | 453.50 | 9.21 |
| సవల్లూ | 429.20 | 8.71 |
| టూరా చేప | 401.89 | 8.16 |
| తెల్ల రొయ్య | 303.30 | 6.16 |
| గోధుమ రొమ్య | 284.36 | 5.77 |
| **ఈశాన్యం** | | |
| పుల్లిపాన | 1431.43 | 13.08 |
| కరిక్కాడి రొయ్య | 910.82 | 8.32 |
| వన మట్టాలు | 900.26 | 8.22 |
| సవల్లూ | 683.16 | 6.24 |
| కన్న గర్తలు | 682.18 | 6.23 |

46704.60 టన్నులు (45%)మేరకు నమోదు చేసింది. తరువాత ఉత్తర పశ్చిమ ప్రాంతం (మహారాష్ట్ర మరియు గుజరాత్ తీరాలలో ఎంచుకున్న 7 చేపలు పట్టే కేంద్రాలు ఉన్నాయి) 41,895.81 టన్నులు (40%) తో ఉన్నాయి అని కనుగొనబడింది. (పటం.3) తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో 14 నౌకాశ్రయాల నుండి పట్టిన చేపలు దక్షిణ తూర్పు ప్రాంతం క్యాచ్ సమాచారంను ఏర్పరుస్తుంది, ఇక్కడ పట్టిన చేపల మొత్తం పరిమాణం 4925.55 టన్నులు మాత్రమే, ఇది మొత్తం చేపలు పట్టే దానిలో కేవలం 5% మాత్రమే నమోదు చేయబడింది. ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ లో ఎంపిక చేసిన 10 చేపలు పట్టే కేంద్రాలు గలిగిన ఈశాన్య ప్రాంతం 10946.92 టన్నులు (10%) పరిమాణాన్ని నమోదు చేసింది. ఉత్తర పశ్చిమ, దక్షిణ పశ్చిమ మరియు ఈశాన్య తీరాలలో ఇతర 2 విభాగాల





పటం.5. నవంబర్ 2017లో రాష్ట్రాల వారీగా పట్టిన చేపలు

## కేంద్ర ప్రాంతం

**పట్టిక. 4. నవంబర్ 2017 లో రాష్ట్రాల వారీగా పట్టిన ప్రధాన చేపలు**


| చేప రకం | పరిమాణం ట. | మొత్తం చేపల్లో రాష్ట్రం % |
|---|---|---|
| **కేరళ** | | |
| నూన కవల్లూ | 3194.57 | 15.98 |
| కముత సంచులు | 1946.40 | 9.73 |
| కటిల్ ఫిష్ | 1869.70 | 9.35 |
| సవల్లూ | 1405.65 | 7.03 |
| తుండువా | 1276.44 | 6.38 |
| **కర్నాటక** | | |
| నూన కవల్లూ | 10815.08 | 43.56 |
| కన్న గర్లలు | 2681.13 | 10.80 |
| సార్డినెల్లా భారీ దేహం కలది | 1670.00 | 6.73 |
| కముత సంచులు | 1187.68 | 4.78 |
| డిస్కో మీను | 1040.26 | 4.19 |
| **గోవా** | | |
| కన్న గర్తలు | 579.60 | 30.77 |
| నూన కవల్లూ | 491.65 | 26.10 |
| టూరా చేప | 290.15 | 15.41 |
| పార్ | 151.15 | 8.03 |
| స్కాడ్ | 110.10 | 5.85 |
| **మహారాష్ట్ర** | | |
| కన్న గర్తలు | 6469.39 | 42.30 |
| పుల్లిపాన | 1433.62 | 9.37 |
| జపనీస్ చాలనీర కంటి | 1076.90 | 7.04 |
| వన మట్టాలు | 928.93 | 6.07 |
| ముర మీను | 659.66 | 4.31 |
| **గుజరాత్** | | |
| సవల్లూ | 4008.00 | 14.78 |
| కటిల్ ఫిష్ | 3923.00 | 14.47 |
| కముత సంచులు | 2749.00 | 10.14 |
| జపనీస్ చాలనీర కంటి | 2652.00 | 9.78 |
| డిస్కో మీను | 2090.90 | 7.71 |
| **తమిళనాడు** | | |
| కటిల్ ఫిష్ | 424.27 | 16.02 |
| కముత సంచులు | 230.17 | 8.69 |
| టూరా చేప | 187.50 | 7.08 |
| ఇండియన్ స్కాడ్ | 132.21 | 4.99 |
| నూన కవల్లూ | 118.43 | 4.47 |
| **ఆంధ్ర ప్రదేశ్** | | |
| సవల్లూ | 347.45 | 15.25 |
| తెల్ల రొయ్య | 255.11 | 11.20 |
| గోధుమ రొయ్య | 244.06 | 10.71 |
| టూరా చేప | 214.39 | 9.41 |
| పులి రొయ్య | 156.96 | 6.89 |
| **ఒరిస్సా** | | |
| పుల్లిపాన | 655.35 | 23.18 |
| సవల్లూ | 292.56 | 10.35 |
| కరిక్కాడి రొయ్య | 279.25 | 9.88 |
| కన్న గర్తలు | 176.17 | 6.23 |
| క్యాట్ ఫిష్ | 141.58 | 5.01 |
| **పశ్చిమ బెంగాల్** | | |
| వన మట్టాలు | 836.84 | 10.31 |
| పుల్లిపాన | 776.08 | 9.56 |
| కరిక్కాడి రొయ్య | 631.57 | 7.78 |
| లోతైన సముద్ర రొయ్య | 513.13 | 6.32 |
| కన్న గర్తలు | 506.02 | 6.23 |




*పటం.6. నవంబర్ 2017లో పశ్చిమ తీరం నౌకాశ్రయాల్లో పట్టిన చేపలు (టన్నుల్లో)*

# కేంద్ర ప్రాంతం

కంటే సముద్ర పైభాగంపై నివసించే వాజాలు గల చేపల దింపుడు ఎక్కువగా ఉంది. దక్షిణ తూర్పు ప్రాంతంలో అలా కాకుండా షెల్ వున్న చేపల పట్టుదల ఆధిపత్యం వహించాయి. ఉత్తర పశ్చిమ ప్రాంతం మినహా అన్ని ప్రాంతాలలో సముద్ర అంతర్భాగంలో నివసించే వాజాలు గల చేపలు పట్టుదల అతి తక్కువగా ఉంది. ప్రతి ప్రాంతంలో పట్టిన 5 ప్రధాన చేపల రకాలను పట్టిక 3లో ఇవ్వబడ్డాయి. రాష్ట్రాల వారీగా పట్టిన చేపలు




*పటం.6. నవంబర్ 2017లో తూర్పు తీరం నౌకాశ్రయాల్లో దించిన చేపలు (టన్నుల్లో)*

ఈ నెలలో మొత్తం పట్టిన చేపలలో సుమారుగా 26% అంటే 27,116.53 టన్నుల మేర పట్టడంతో భారత దేశ ప్రధాన భూభాగంలోని 9 సముద్రతీర రాష్ట్రాలతో గుజరాత్ గరిష్ట సముద్ర చేపలను పట్టిన రాష్ట్రంగా నమోదు చేయబడింది (పటం.5). గుజరాత్ తరువాత కర్ణాటక రాష్ట్రం 24,826.29 టన్నులతో అన్ని రాష్ట్రాల మొత్తం లో సుమారుగా 24% వాటాతో ఉంది.

కేరళ, మొత్తం 19,994.85 (19 %) టన్నుల చేపల దిగుబడితో మూడోస్థానంలో ఉంది. పశ్చిమ తీరం లోని అన్ని రాష్ట్రాలు కలిపి పట్టిన దాంట్లో 85% గా ఉన్నాయి. తూర్పు తీరంలో, అత్యధిక దిగుబడి పశ్చిమ బెంగాల్ నుంచి 8,119.51 (8%) గా నమోదయింది. ఈ మాసంలో కనిష్టంగా దిగుబడి నమోదయిన రాష్ట్రం గోవా, ఇక్కడ కేవలం 1,883.47 టన్నులు చేపలు పట్టినట్లు నమోదయింది.

**పట్టిక. 5. నవంబర్ 2017 లో > 1000 పడవలు ఆగినట్లు నమోదైన చేపల రేవులు**

| వ.నం. | చేపల రేవు | రాష్ట్రం | ఆగిన పడవల సంఖ్య |
|---|---|---|---|
| 1 | వెరవల్ | గుజరాత్ | 4745 |
| 2 | పోర్‌బందర్ | గుజరాత్ | 3297 |
| 3 | మంగ్రోల్ | కర్నాటక | 2543 |
| 4 | మాల్పె | కర్నాటక | 2102 |
| 5 | ససాన్ డాక్ | మహారాష్ట్ర | 1795 |
| 6 | మంగళూరు | కర్నాటక | 1645 |
| 7 | న్యూ ఫెర్రీ వార్ఫ్ | మహారాష్ట్ర | 1312 |
| 8 | హార్నై | మహారాష్ట్ర | 1238 |
| 9 | డిఘూ (శంకర్‌పూర్) | పశ్చిమ బెంగాల్ | 1151 |
| 10 | దేష్‌ప్రాన్ | పశ్చిమ బెంగాల్ | 1139 |
| 11 | శక్తి కులంగర | కేరళ | 1007 |

## నౌకాశ్రాయాల వారీగా పట్టిన చేపలు

ఈ నెలలో పశ్చిమ, తుర్పు తీరాల వెంట ఎంచుకొన్న నౌకాశ్రయాలలో నమోదు చేయబడ్డ పట్టిన చేపల వివరాలు పటం.6 మరియు పటం.7 లో వరుసగా ఇవ్వబడ్డాయి. 47 నౌకాశ్రయాలలో, గుజరాత్‌లోని వీరావాల్ నౌకాశ్రయం అత్యధికంగా 13,181.50 టన్నులు (13%) దిగుబడులను నమోదు చేయగా, తరువాత

**పట్టిక. 6. సమాచార తులనాత్మక విశ్లేషణ**

| | సెప్టెంబర్ 2017 | అక్టోబర్ 2017 | నవంబర్ 2017 |
|---|---|---|---|
| మొత్తం పట్టినవి | 102013.55 t | 102848.44 t | 104988.48 t |
| పట్టిన పెలాజిక్ వాజాల చేపలు | 46448.00 t (46%) | 53123.87 t (52%) | 54485.10 t (52%) |
| పట్టిన డెమర్సల్ వాజాల చేపలు | 21374.27 t (21%) | 22231.88 t (21%) | 25499.46 t (24%) |
| పట్టిన షెల్ వున్న చేపలు | 34191.28 t (33%) | 27492.69 t (27%) | 25003.91 t (24%) |

## కేంద్ర ప్రాంతం

| | | | |
|---|---|---|---|
| ఎక్కువ పట్టుబడి నమోదు చేసిన జాతులు | కముత సంచులు (14%) | కన్న గర్తలు (13%) | నూన కవల్లూ (15%) |
| ఎక్కువ పట్టుబడి నమోదు చేసిన రాష్ట్రం | కర్నాటక (25%) | గుజరాత్ (25%) | గుజరాత్ (26%) |
| ఎక్కువ పట్టుబడి నమోదు చేసిన రేవు | వెరవల్ (14%) | వెరవల్ (11%) | వెరవల్ (13%) |
| **మొత్తం వచ్చి పడవలు** | 32657 | 34623 | 36858 |

కేరళలోని బేపోర్ నౌకాశ్రయంలో 10,782.14 టన్నులు (10%) దిగుబడి నమోదుచేయబడ్డాయి. గుజరాత్ లోని పోర్‌బందర్ నౌకాశ్రయం మరియు మహారాష్ట్రంలోని సాస్సాన్ ఓడరేవులు దాదాపుగా ఒకే పరిమాణంతో 8,233 టన్నులు (8%) పట్టుబడితో తదుపరి స్థానాల్లో ఉన్నాయి. తూర్పు తీరంలో అత్యధిక పట్టుబడి నమోదయిన నౌకాశ్రయం పశ్చిమబెంగాల్ శంకర్పూర్ లో 2,994.55 టన్నులు (3%) దిగుబడి జరిగింది. పశ్చిమతీరంలో ఎంచుకొన్న 23 నౌకాశ్రాయాలలో, 1000 టన్నులు దిగుబడి 16 నౌకాశ్రాయా లలో నమోదయింది, తూర్పుతీరం లో 4 నౌకాశ్రాయా లలో మాత్రమే 1000 టన్నులకు పైగా నమోదయ్యాయి. తక్కువ పరిమాణం లో దిగుబడి చేయబడింది తమిళనాడు లోని చిన్నముట్టం నౌకాశ్రయం (45.58 టన్నులు).

నవంబరు 2017 లో మొత్తం 36,858 పడవలు వచ్చినట్లు నమోదయ్యాయి, వీటిలో అత్యధికంగా 4,745 వీరావల్ నౌకాశ్రయయంకు వచ్చాయి.వీరావల్ తరువాత 3,297 పడవల రాకతో పోర్‌బందర్ నౌకాశ్రయం ఉంది. ఈ కాలంలో, 45 నౌకాశ్రయాలలో కేవలం 11 నౌకాశ్రయాలలో మాత్రమే 1000 కన్నా ఎక్కువ పడవలు వచ్చాయి, వీటి వివరాలు పట్టిక 5 లో ఉన్నాయి.నౌకాశ్రయాల వద్ద చేపలు పట్టిన పడవల్లో 82% ట్రాలర్స్ వర్గానికి చెందినవి, మిగతా చేపలు దించడానికి వచ్చే పడవలు పర్స్ సీనర్స్, రింగ్ సీనర్స్, గిల్‌నెట్టర్స్ మరియు సాంప్రదాయ పడవలు.

### తారతమ్య విశ్లేషణ

నవంబరు మాసం సమాచారంను గత మాసాలతో పోలికను పట్టిక 6 చూపిస్తుంది. గత నెలతో పోలిస్తే పట్టిన చేపల మొత్తం పెరుగుతున్న ధోరణిలో కనిపిస్తున్నది మరియు అక్టోబర్ తో పోలిస్తే నవంబర్‌లో 2000 టన్నుల పెరుగుదల ఉంది. సముద్ర పైభాగంపై నివసించే వాజాలు గల చేపల గత నెలలో వలె అదే శాతం వాటాతో మొత్తం పట్టిన చేపలలో అత్యధిక వంతు కలిగి ఉన్నది. సముద్ర అంతర్భాగంలో నివసించే వాజాలు గల చేపల వనరుల వాటా 3% పెరిగాయి ఎందుకంటే షెల్ వున్న చేపల పట్టుబడి వాటాలో సంబంధిత తరుగుదల శాతం గమనించబడింది. నవంబరులో పట్టిన చేపలలో కాన గర్తలును రెండో స్థానంలోకి నెట్టి నూన కవల్లూ మొదటి స్థానం నమోదు చేసుకున్నది. గుజరాత్ రాష్ట్రం చేపల దిగుబడిలో అత్యంత ఉన్నత స్థానంలో కొనసాగింది మరియు నౌకాశ్రాయాలలో అత్యధిక చేపలు పట్టడం ద్వారా వీరావల్ నౌకాశ్రయం కూడా ప్రధమ స్థానంలో ఉంది. అక్టోబరు తో పోలిస్తే నవంబరులో ఆగిన పడవల సంఖ్య 2000 పైగా పెరిగింది.

### సారాంశం

2017, నవంబరులో భారత దేశం లోని 47 ప్రధాన చేపల పట్టుబడి ప్రదేశాలలో మొత్తం 1,04,988.48 టన్నుల సముద్ర చేపల పట్టగా, వాటిలో సముద్ర అంతర్భాగంలో నివసించే వాజాలు గల చేపలు, షెల్ వున్న చేపలతో పోలిస్తే సముద్ర పైభాగంపై నివసించే వాజాలు గల చేపలు పరిమాణంలో అధికంగా ఉన్నాయి. పట్టిన మొత్తం చేపల పరిమాణం పరిగణలోకి తీసుకొంటే, నూన కవల్లూ ప్రధాన చేపల అంశంగా, నమోదు చేయబడింది. పశ్చిమ తీరప్రాంత రాష్ట్రాలలో పట్టిన చేపలు మొత్తం పట్టిన చేపలో 85% కంటే ఎక్కువగా ఉన్నాయి మరియు దక్షిణ పశ్చిమతీరం 45% గరిష్ట వాటాను కలిగిఉంది. అయితే, 9 తీరప్రాంత రాష్ట్రాలలో, గుజరాత్‌లో పట్టిన చేపలలో అత్యధిక వాటా నమోదు చేయబడింది. 47 ఎంచుకొన్న నౌకాశ్రయాలలో, 20 నౌకాశ్రయాలలో 1000 టన్నుల కంటే పైగా చేపల పట్టుబడి నమోదు అయ్యింది మరియు గరిష్ట పట్టుబడి మరియు అత్యధిక పడవల రాకలో వీరావల్ నౌకాశ్రయం ప్రధమ స్థానంలో ఉంది.

# డిసెంబరు 2017, భారతదేశలో ఎంపిక చేసిన నౌకాశ్రయాలలో సముద్ర చేపల దింపుడు లో ముఖ్యాంశాలు. ఆర్. బాల సుబ్రమణియన్, వి.వి.అఫ్జల్, జోయిస్ వి.థామస్, నెట్‌ఫిష్, ఎంపెడా.

ఆర్ బాల సుబ్రమణియన్, వి.వి.అఫ్జల్, జాయిన్ వి థామస్,

నెట్‌ఫిష్-ఎంపెడా

## ఉపోద్ఘాతం

భారత దేశం సముద్ర తీర రాష్ట్రాలలో ఎంచుకొన్న నౌకాశ్రయాలు మరియు దింపుడు కేంద్రాల నుండి పడవల రాక మరియు దింపిన మొత్తం పరిమాణాల రోజువారి సమాచారాన్ని సేకరించడం నెట్‌ఫిష్ కు తప్పనసరిపని.

డిసెంబరు 2017 లో 46 ప్రధాన దింపుడు ప్రాంతాలలో సేకరించిన సమాచారంను విశ్లేషించిన నివేదిక కింద ఇవ్వబడింది.

## పద్ధతి

తీరప్రాంత రాష్ట్రాలలో ఎంచుకొన్న 46 దింపుడు కేంద్రాలలో పడవల రాకను, దానితో పాటు దించిన మొత్తం చేపల పరిమాణంను నౌకాశ్రయ సమాచార సేకరణ దారులు ప్రతిరోజు నమోదుచేస్తారు. నౌకాశ్రయంలో ఒక రోజులో వచ్చిన వేర్వేరు చేప జాతుల దాదాపు పరిమాణంను కంటి అంచనా ద్వారా పొందు పరుస్తారు. నౌకాశ్రయం లోకి వచ్చిన చేపల పట్టే ఓడల రకం, పేరు,

**పట్టిక. 1. సమాచార సేకరణ కోసం ఎంపిక చేయబడిన నౌకాశ్రయాలు మరియు దింపుడు కేంద్రాల జాబితా.**

| వ.నం. | రాష్ట్రం | చేపలు పట్టే రేవు |
|---|---|---|
| 1 | కేరళ | బేపూర్ |
| 2 | | పుతియప్పా |
| 3 | | థొప్పుంపాడి |
| 4 | | మునంబం |
| 5 | | షక్తికులంగరా |
| 6 | | థొట్టపల్లి |
| 7 | | కాయంకులం |
| 8 | | విఝ్ఝింజం |
| 9 | కర్నాటక | మంగుళూరు |
| 10 | | మాల్పె |
| 11 | | గంగోలి |
| 12 | | తాద్రి |
| 13 | | కర్వార్ |
| 14 | | హెన్నావర్ |
| 15 | మహారాష్ట్ర | హార్నె |
| 16 | | న్యూ ఫెర్రీ వార్ఫ్ |
| 17 | | రత్నగిరి (మిర్కార్వాడ) |
| 18 | | ససాన్ డాక్ |
| 19 | గుజరాత్ | వీరావల్ |
| 20 | | పోర్‌బందర్ |
| 21 | | మంగ్రోల్ |
| 22 | పశ్చిమ బెంగాల్ | డిఘా (సంకర్‌పూర్) |
| 23 | | డెషాప్రాన్ |
| 24 | | నంఖాన |
| 25 | | సుల్తాన్‌పూర్ |
| 26 | | కక్‌ద్వీప్ |
| 27 | | రైడిగి |
| 28 | ఒడిషా | పారాదీప్ |
| 29 | | బలరామ్‌గడి |
| 30 | | బహాబలాపూర్ |
| 31 | | ధామర |
| 32 | ఆంధ్ర ప్రదేశ్ | కాకినాడ |
| 33 | | మచిలీపట్నం |
| 34 | | నిజాంపట్నం |
| 35 | | విశాఖపట్నం |
| 36 | తమిళనాడు | చెన్నై |
| 37 | | పఝైయార్ |
| 38 | | నాగపట్టినం |
| 39 | | ట్యూటికోరిన్ |
| 40 | | కడలూర్ |
| 41 | | మండపం |
| 42 | | కొలాచెల్ |
| 43 | | పాండిచేరి |
| 44 | | కరైకల్ |
| 45 | గోవా | కట్బోనా |
| 46 | | మాలిమ్ |

## కేంద్ర ప్రాంతం


రిజిస్ట్రేషన్ నంబరును కూడా నమోదు చేస్తారు. ఈ సమాచారంను ఆన్‌లైన్, ఎమ్ఎస్ ఆఫీసు, ఎక్సెల్ వంటి ఉపకరణాలను ఉపయోగించి, విశ్లేషించి జాతుల వారీగా, ప్రాంతాల వారీగా, రాష్ట్రాలవారీగా, మరియు నౌకాశ్రయాల వారీగా అంచనా వేస్తారు.

**దించిన చేపల ఆధారంగా అంచనాలు**


డిశెంబరు 2017లో 46 దింపుడు ప్రదేశాల నుండి మొత్తం దించిన చేపలు 82849.37 టన్నులు, వీటిలో 39,510.15 టన్నులు (48%) కెరటాల పై నివసించే వాజాలు గల చేపల వనరులు, 23,492.34 టన్నుల (28%) సముద్ర అంతర్భాగంలో నివసించే వాజాలు గల చేపలు, 12,433.70 టన్నులు (15%) మొలస్కన్‌లు మరియు 7,413.18 టన్నుల (9%) క్రస్టేషియా రకాలు (పటం.1).

ఈ నెలలో దించబడిన చేపలలో 112 రకాలు నమోదు చేయబడ్డాయి, వాటిలో మొదటి ఐదు క్రమానుసారంలో నూన కవల్లూ, కన్న గర్తలు, సవల్లూ, కముత సంచులు మరియు కటిల్ ఫిష్, ఈ ఐదు జాతులు మొత్తం దింపుడులో 41% గా ఉన్నాయి. (పటం.2) ఈ కాలంలో గరిష్టంగా పట్టుబడినదిగా నూన కవల్లూ నమోదు అయింది, 8,433.07 టన్నులతో మొత్తం దింపుడులో 10% గా ఉంది. పైన పేర్కొన్న 5 రకాల చేపలలో పాటు, మొత్తం దింపుడులో ఎక్కువ వాటా కలిగిన ఇతర ప్రధానమైనవి డస్కీ ఫిన్డ్ బుల్స్‌ఐ మరియు జపనీస్ చాలనీర కంటి 4,483.24 టన్నులు మరియు 4,111.69 టన్నుల వాటాలో వరుసగా ఉన్నాయి. ఈ కాలంలో తక్కువ సంఖ్యలో నమోదయిన చేపల జాతి ఎల్లోఫిన్ సముద్ర బ్రీమ్(0.08 టన్నులు).

డిశెంబరు 2017 సమయంలో నమోదయిన వివిధ రకాల చేపల వర్గాలను పటం.2 లో ఇవ్వబడింది. కెరటాలపై నివసించే వాజాలు గల చేపలలో అత్యధికంగా దింపబడినది నూన కవల్లూ,




*పటం.1. డిసెంబర్ 2017లో వర్గాల వారీగా పట్టిన వివిధ చేపలు (టన్నుల్లో)*




*పటం.2. డిసెంబర్ 2017లో పట్టిన ప్రధాన చేపలు (టన్నుల్లో)*

**పట్టిక. 2. డిసెంబర్ 2017 లో వర్గాల వారీగా పట్టిన వివిధ చేపలు**

| చేప రకం | పరిమాణం ట. | మొత్తం చేపల్లో రాష్ట్రం % |
|---|---|---|
| **పెలాజిక్ వాజాలు గల చేపలు** | | |
| నూన కవల్లూ | 8433.07 | 10.18 |
| కన్న గర్తలు | 7420.70 | 8.96 |
| సవల్లూ | 6923.51 | 8.36 |
| టూరా చేప | 3860.15 | 4.66 |
| నేతలు | 2189.36 | 2.64 |
| వంజరం | 1719.63 | 2.08 |
| స్కాడ్స్ | 1442.27 | 1.74 |
| పార్ | 1378.08 | 1.66 |
| అభానోస్ | 1341.32 | 1.62 |
| వనమట్టాలు | 1064.42 | 1.28 |
| చిన్న కవల్లూ | 987.50 | 1.19 |
| జల్లఓ | 606.31 | 0.73 |
| కొడాయి చేప | 518.75 | 0.63 |
| హెర్రింగ్స్ | 335.72 | 0.41 |
| జంతికుల చేప | 324.61 | 0.39 |
| పల్లె చేప | 310.37 | 0.37 |
| పాలస | 91.81 | 0.11 |
| బొంత పరిగి | 89.49 | 0.11 |
| మర్లింగ్స్ | 87.06 | 0.11 |

# కేంద్ర ప్రాంతం


| | | |
|---|---|---|
| ఓరియంటల్ బొనిటో | 68.90 | 0.08 |
| కొబియా | 52.30 | 0.06 |
| కొప్పర చేప | 52.00 | 0.06 |
| సూది చేప | 50.10 | 0.06 |
| యిలిష్ | 44.79 | 0.05 |
| పలక సూది చేప | 41.06 | 0.05 |
| సీబాస్ | 26.48 | 0.03 |
| రెయిన్‌బో రన్నర్ | 23.69 | 0.03 |
| మాగా | 17.92 | 0.02 |
| సిల్వర్ సిల్లగో | 7.40 | 0.01 |
| ఇండియన్ థ్రెడ్ ఫిష్ | 0.93 | 0.00 |
| పాల బొంత | 0.37 | 0.00 |
| లేడీ ఫిష్ | 0.10 | 0.00 |
| **మొత్తం పెలాజిక్** | **39510.15** | **47.69** |
| డెమర్సల్ వాజాలు గల చేపలు | | |
| డిస్కో మీన్ | 6022.62 | 7.27 |
| జపనీస్ చాలనీర కంటి | 4111.69 | 4.96 |
| పుల్లిపాన | 3523.51 | 4.25 |
| ముల్లి మీను | 2104.33 | 2.54 |
| కొరమీను | 2001.21 | 2.42 |
| కాట్ మోటాహ్ | 1782.94 | 2.15 |
| వాలుగ | 1499.22 | 1.81 |
| నల్ల చందువ | 873.52 | 1.05 |
| తుండవ | 622.06 | 0.75 |
| రతి గులివింద | 247.15 | 0.30 |
| మెలుగు చేప | 172.39 | 0.21 |
| అంబట్టన్ పార | 165.57 | 0.20 |
| కరా చేప | 155.08 | 0.19 |
| టేకి | 81.77 | 0.10 |
| కిలిపోతు చేప | 45.00 | 0.05 |
| ఇండియన్ హాలీపుట్ | 22.43 | 0.03 |
| ఘోల్ | 21.00 | 0.03 |
| ఫైల్ చేప | 10.04 | 0.01 |
| ఎంపరర్ బ్రీమ్ | 8.97 | 0.01 |
| విప్ పిన్ సల్వర్ బిడ్డి | 7.53 | 0.01 |
| గ్లాసీ పెర్చ్‌లెట్ | 5.76 | 0.01 |
| కిలిమేను | 5.10 | 0.01 |
| సొరాపుట్ | 2.99 | 0.00 |
| స్పైన్ ఫూట్ | 0.25 | 0.00 |
| ఇండియన్ డ్రిఫ్ట్ ఫిష్ | 0.15 | 0.00 |
| ఎల్లోఫిన్ సీబ్రీన్ | 0.08 | 0.00 |
| **మొత్తం డిమర్సల్** | **23492.34** | **28.36** |
| గుల్ల చేపలు | | |
| క్రస్టేషియన్లు | | |
| పీనాయిడ్ రొయ్య | 6770.98 | 8.17 |
| సముద్ర పీత | 604.51 | 0.73 |
| మట్టి పీత | 19.00 | 0.02 |
| కొంజు చేప | 15.17 | 0.02 |
| పీనాయిడ్ కాని రొయ్యలు | 3.51 | 0.00 |
| **మొత్తం క్రస్టేషియన్లు** | *7413.18* | *8.95* |
| **మొలస్కలు** | | |
| కమురుత సంచులు | 5908.19 | 7.13 |
| కటిల్ ఫిష్ | 5533.04 | 6.68 |
| ఆక్టోపస్ | 992.47 | 1.20 |
| **మొత్తం మొలస్కలు** | *12433.70* | *15.01* |
| **మొత్తం గుల్ల చేపలు** | *19846.87* | *23.96* |
| **సంపూర్ణ మొత్తం** | **82849.37** | **100.00** |

తరువాత కాన గర్తలు మరియు సవల్లా. సముద్ర అంతర్భాగంలో నివసించే వాజాలు గల చేపలలో ఎక్కువగా పట్టిన డిస్కో మీను, జపనీసు చాలనీర కంటి మరియు పుల్లిపానలు. మొలస్కన్ రాశి ని ఏర్పరిచిన కమురుత సంచులు, కటిల్ ఫిష్, మరియు ఆక్టోపస్‌లు గుల్ల చేపలలో 63% ను ఏర్పరచగా, మిగిలిన 37% క్రస్టేషియన్‌లు, క్రస్టేషియన్ల లో పీనాయిడ్ రొయ్య ప్రధానంగా ఉండగా, కరిక్కడి రొయ్య అత్యధిక భాగం (2,033.09 టన్నులు) గా నమోదు చేయబడింది.

## ప్రాంతాల వారీగా పట్టిన చేపల వివరాలు

ప్రాంతాల వారీగా దింపుడుల సమాచారం అంచనా వేయడం ద్వారా ఉత్తర పశ్చిమ తీరం (మహారాష్ట్ర మరియు గుజరాత్ లలోని ఎన్నుకొన్న 7 దింపుడు ప్రాంతాలు కలిగిన) 37,520.41 టన్నులు (45%)తో గరిష్ట పరిమాణాన్ని నమోదు చేసింది. మరియు తరువాత దక్షిణ పశ్చిమ తీరం (కేరళ, కర్ణాటక, గోవాలో ఎంపిక చేసిన 15


## కేంద్ర ప్రాంతం




*పటం.3. డిసెంబర్ 2017లో ప్రాంతాల వారీగా పట్టిన చేపలు*

దింపుకేంద్రాలు కలిగిన) 30,458.31 టన్నులు (37%) ను నమోదు చేసింది. (పటం.3) అని కనుగొనబడింది. తమిళనాడు, ఆంధ్ర పదేశ్ లోని 13 నౌకాశ్రయ దింపుడు కేంద్రాలన్నీ దక్షిణ తూర్పు తీరం లో దింపుడు సమాచారంగా, 4,640.57 టన్నులు (మొత్తం దింపుడులో కేవలం 6%) నమోదుచేయబడింది. ఈశాన్య ప్రాంతం ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ లోని 10 ఎంచుకొన్న దింపుడు కేంద్రాలని కలిగి 10,230.08 టన్నులు (12%) నమోదు చేసింది.

దక్షిణ పశ్చిమ, ఈశాన్య తీర ప్రాంతాలలో ఇతర 2 వర్గాల చేపలతో పోలిస్తే కెరటాలపై నివసించే వాజాలు గల చేపలు దింపుడు





*పటం.4. ప్రతి ప్రాంతంలో వర్గాల వారీగా పట్టిన చేపలను మొత్తం చేపలతో పోల్చుట (టన్నుల్లో)*

**పట్టిక. 3. డిసెంబర్ 2017 లో ప్రాంతాల వారీగా పట్టిన ప్రధాన చేపలు**

| చేప రకం | పరిమాణం ట. | ప్రాంతంలో మొత్తం క్యాచ్ లో % |
|---|---|---|
| **నైరుతి** | | |
| నూన కవల్లూ | 7266.81 | 23.86 |
| కాన గర్తలు | 3279.51 | 10.77 |
| కముత సంచులు | 2270.34 | 7.45 |
| సవల్లూ | 1418.30 | 4.66 |
| కటిల్ ఫిష్ | 1171.74 | 3.85 |
| **వాయువ్యం** | | |
| సవల్లూ | 4303.74 | 11.47 |
| కటిల్ ఫిష్ | 3643.97 | 9.71 |
| డిస్కో మీన్ | 3494.60 | 9.31 |
| కాన గర్తలు | 3441.72 | 9.17 |
| కముత సంచులు | 3125.15 | 8.33 |
| **ఆగ్నేయం** | | |
| ట్యూనా చేప | 494.40 | 10.65 |
| సవల్లూ | 463.04 | 9.98 |
| కటిల్ ఫిష్ | 430.86 | 9.28 |
| గోధుమ రొయ్య | 288.00 | 6.21 |
| తెల్ల రొయ్య | 263.30 | 5.67 |
| **ఈశాన్యం** | | |
| పుల్లిపాన | 1299.67 | 12.70 |

| | | |
|---|---|---|
| నూన కవల్లూ | 816.61 | 7.98 |
| సవల్లూ | 738.43 | 7.22 |
| బంగారు నేతలు | 719.80 | 7.04 |
| కరిక్కడి రొయ్య | 676.90 | 6.62 |

చాలా ఎక్కువగా ఉంది. అయితే ఉత్తర పశ్చిమ తీరంలో సముద్ర పైభాగం పై నివసించే వాజాలు గల చేపలు మరియు షెల్ వున్న చేపలతో పోలిస్తే సముద్ర అంతర్భాగంలో నివసించే వాజాలు గల చేపల రాశుల పరిమాణం చాలా ఎక్కువగా ఉంది, (పటం.4) దక్షిణ తూర్పులో, దింపుడులో గుల్ల చేప వనరులు ఆధిపత్యం వహిస్తున్నాయి. ఉత్తర పశ్చిమ తీరం మినహా అన్ని ప్రాంతాలలో సముద్ర అంతర్భాగంలో నివసించే వాజాలు గల చేపలు దిగుబడి చాలా తక్కువగా ఉన్నది. ప్రతి ప్రాంతంలోని దింపుడుకు దోహదం చేసిన ప్రభలమైన ఐదు అతి పెద్ద చేపల వివరాలను పట్టిక.3 లో ఇవ్వబడ్డాయి.




*పటం.5. డిసెంబర్ 2017లో రాష్ట్రాల వారీగా పట్టిన చేపలు (టన్నుల్లో)*

రాష్ట్రాల వారీగా పట్టిన చేపల వివరాలు

భారత దేశ ప్రధాన భూభాగంలోని 9 సముద్ర తీర రాష్ట్రాలలో, ఈ నెల గరిష్ఠ సముద్ర చేపల దింపుడును గుజరాత్ రాష్ట్రం నమోదుచేసింది. ఇది మొత్తం పట్టిన చేపల పరిమాణంలో 30%

**పట్టిక. 4. నవంబర్ 2017 లో రాష్ట్రాల వారీగా పట్టిన ప్రధాన చేపలు**

| చేప రకం | పరిమాణం ట. | మొత్తం చేపల్లో రాష్ట్రం % |
|---|---|---|
| **కేరళ** | | |
| నూన కవల్లూ | 1921.01 | 15.84 |
| కముత సంచులు | 1151.62 | 9.50 |
| జపనీస్ చాలనీర కంటి | 922.60 | 7.61 |
| సవల్లూ | 863.10 | 7.12 |
| కటిల్ ఫిష్ | 841.18 | 6.94 |
| **కర్నాటక** | | |
| నూన కవల్లూ | 4396.10 | 26.65 |
| కాన గర్తలు | 2188.06 | 13.27 |
| కముత సంచులు | 1105.72 | 6.70 |
| లిటిల్ టన్నీ | 819.83 | 4.97 |
| ఇండియన్ స్కాడ్ | 787.41 | 4.77 |
| **గోవా** | | |
| నూన కవల్లూ | 949.70 | 51.59 |
| కన్న గర్తలు | 363.53 | 19.75 |
| లిటిల్ టన్నీ | 167.95 | 9.12 |
| టూరా చేప | 95.00 | 5.16 |
| పార్ | 49.90 | 2.71 |
| **మహారాష్ట్ర** | | |
| కన్న గర్తలు | 2865.42 | 23.36 |
| సవల్లూ | 932.24 | 7.60 |
| పుల్లిపాన | 906.82 | 7.39 |
| కటిల్ ఫిష్ | 862.47 | 7.03 |
| పార్ | 744.14 | 6.07 |
| **గుజరాత్** | | |
| డిస్కో మీను | 3494.60 | 13.84 |
| సవల్లూ | 3371.50 | 13.35 |
| కటిల్ ఫిష్ | 2781.50 | 11.01 |
| కముత సంచులు | 2654.00 | 10.51 |
| జపనీస్చాలనీరకంటి | 2313.00 | 9.16 |
| **తమిళనాడు** | | |

## కేంద్ర ప్రాంతం


| | | |
|---|---|---|
| కటిల్ ఫిష్ | 394.19 | 18.29 |
| కముత సంచులు | 188.73 | 8.76 |
| టూరా చేప | 182.15 | 8.45 |
| నూన కవల్లూ | 87.41 | 4.06 |
| కన్న గర్తలు | 86.96 | 4.04 |
| **ఆంధ్ర ప్రదేశ్** | | |
| సవల్లూ | 391.00 | 15.73 |
| ట్యూనా చేప | 312.25 | 12.56 |
| గోధుమ రొయ్య | 252.77 | 10.17 |
| తెల్ల రొయ్య | 217.58 | 8.75 |
| ఊదా రొయ్య | 199.82 | 8.04 |
| **ఒరిస్సా** | | |
| పుల్లిపాన | 614.10 | 20.54 |
| సవల్లూ | 335.55 | 11.22 |
| బంగారు నేతలు | 251.60 | 8.41 |
| కరిక్కడి రొయ్యలు | 247.70 | 8.28 |
| కొరమీను | 153.71 | 5.14 |
| **పశ్చిమ బెంగాల్** | | |
| నూన కవల్లూ | 717.50 | 9.91 |
| పుల్లిపాన | 685.57 | 9.47 |
| వన మట్టాలు | 557.78 | 7.70 |
| బంగారు నేతలు | 468.20 | 6.47 |
| కాన గర్తలు | 449.04 | 6.20 |

కంటే ఎక్కువగా 25,254.28 టన్నులు నమోదయ్యాయి. (పటం.5) గుజరాత్ తర్వాత కర్ణాటక రాష్ట్రం 16,493.81 టన్నులతో, అన్ని రాష్ట్రాల మొత్తం పట్టిన చేపల పరిమాణం లో 20% తో ఉంది. మహారాష్ట్ర 12,266.13 టన్నుల మొత్తం దిగుబడితో మూడవ స్థానంలో ఉంది. పశ్చిమ తీరంలో ఉన్న రాష్ట్రాలన్ని కలిపి మొత్తం దింపుడు పరిమాణంలో 82% కంటే ఎక్కువను ఏర్పరచాయి.


తూర్పు తీరంలో అత్యధిక దిగుబడి చేసిన రాష్ట్రం పశ్చిమ బెంగాల్, 7, 239.78 టన్నులు (9%) ఈ నెలలో అతి తక్కువ దింపుడును నమోదు చేసుకొన్న రాష్ట్రం గోవా, కేవలం 1,840.72 టన్నుల సముద్ర చేపలు పట్టుకొన్నట్లు నమోదు చేయబడింది. డిశెంబరు 2017, ప్రతి రాష్ట్రంలో దింపుడును గణనీయంగా దోహదం చేసిన ఐదు ప్రధాన చేపలు పట్టిక.4 లో ఇవ్వబడ్డాయి.

**నౌకాశ్రయాల వారీగా పట్టిన చేపల వివరాలు.**

పశ్చిమ మరియు తూర్పు తీరాల వెంట ఎంచుకొన్న నౌకాశ్రయాలలో ఈ నెలలో నమోదు చేయబడిన చేపల దింపుడులు వరుసగా పట్టిక 6 మరియు 7లో ఇవ్వబడ్డాయి. 46 నౌకాశ్రయాలలో, గుజరాత్‌లోని వెరవాల్ నౌకాశ్రయం గరిష్ఠంగా 10,625.40 టన్నులు (13%), తరువాత గుజరాత్‌లోని పోర్‌బందర్ నౌకాశ్రయం 8,917.88




*పటం.6. డిసెంబర్ 2017లో పశ్చిమ తీరం నౌకాశ్రయాల్లో పట్టిన చేపలు (టన్నుల్లో)*




*పటం.7. డిసెంబర్ 2017లో తూర్పు తీరం నౌకాశ్రయాల్లో పట్టిన చేపలు (టన్నుల్లో)*

టన్నులు నమోదు చేసింది. కర్ణాటక లోని మాల్పే నౌకాశ్రయం 7,351.60 టన్నుల (9%) మరియు కేరళ లోని బేపోర్ నౌకాశ్రయం 6,907.10 టన్నులు (8%) పరిమాణంతో తరువాతి స్థానాల్లో ఉన్నాయి. తూర్పుతీర ప్రాంతంలో అత్యధికంగా దిగుబడి కలిగిన ఓడరేవు పశ్చిమ బెంగాల్ లోని డిఘా(శంకర్పూర్) 3,299.65 టన్నులు (4%)తో ఉంది. పశ్చిమ తీరంలో ఎంచుకొన్న 23 నౌకాశ్రయాలలో 13 లో మాత్రమే వెయ్యి టన్నుల చేపల దింపుడును నమోదు చేశాయి, కానీ తూర్పుతీరంలోని 23 నౌకాశ్రాయాలలో కేవలం నాలుగు మాత్రయే 1000 టన్నుల పైగా నమోదు చేశాయి. అతి తక్కువ దింపుడును తమిళనాడులోని కోలాచెల్ నౌకాశ్రయంలో నమోదుచేశారు.

# కేంద్ర ప్రాంతం

**పట్టిక. 5. డిసెంబర్ 2017 లో > 1000 పడవలు ఆగినట్లు నమోదైన చేపల రేవులు**

| వ.నం. | చేపల రేవు | రాష్ట్రం | ఆగిన పడవల సంఖ్య |
|---|---|---|---|
| 1 | వెరవల్ | గుజరాత్ | 4687 |
| 2 | పోర్‌బందర్ | గుజరాత్ | 3178 |
| 3 | మంగ్రోల్ | కర్నాటక | 2478 |
| 4 | మాల్వె | కర్నాటక | 2212 |
| 5 | ససాన్ డాక్ | మహారాష్ట్ర | 1263 |
| 6 | మంగళూరు | కర్నాటక | 1225 |
| 7 | హార్నె | మహారాష్ట్ర | 1090 |
| 8 | డిఘూ (శంకర్‌పూర్) | పశ్చిమ బెంగాల్ | 1060 |

## వచ్చిన పడవల ఆధారంగా అంచనాలు

డిశెంబర్ 2017 లో మొత్తం 32,115 పడవలు నమోదవ్వగా, వీటిలో అత్యధికంగా 4,687 పడవలు వీరావల్ నౌకాశ్రయంకు వచ్చాయి. వీరావల్ తరువాత పోర్‌బందర్ నౌకాశ్రయంకు 3,178 పడవలు వచ్చాయి.46 నౌకశ్రయాలలో కేవలం 8లో మాత్రమే 1000 కి పైగా పడవలు వచ్చినట్లు నమోదు చేయుబడ్డాయి వాటి వివరాలు పట్టిక.5 లో ఇవ్వబడినవి. నౌకాశ్రయాలలో చేపలను దింపడానికి వచ్చిన చేపలు పట్టే పడవల్లో 76% ట్రాలర్లు విభాగంకు చెందగా మిగిలినవి పర్స్ సీనర్స్, రింగ్ సీనర్స్, గిల్‌నెట్టర్స్ మరియు సాంప్రదాయక పడవలు.

## తులనాత్మకమైన విశ్లేషణ

పట్టిక.6 డిశెంబరు 2017 సమాచారంను గత నెలలతో పోల్చి చూపిస్తుంది. నవంబరు 2017 తో పోలిస్తే మొత్తం చేపల పరిమాణం డిశెంబరు 2017 నాటికి 22,000 టన్నుల కంటే ఎక్కువ క్షిణించింది. సముద్ర పైభాగం పై నివసించే వాజాలు గల చేపలు మొత్తం % వాటాలో కొంచెం క్షీణతతో ప్రధాన పాత్ర పోషించింది. సముద్ర అంతర్భాగంలో నివసించే వాజాలు గల చేపల వనరుల వాటా శాతం 4% పెరిగింది. అయితే గుల్ల చేపల దింపుడు మొక్క వాటా శాతం ఒకే విధంగా ఉంది. ఈ కాలంలో నూన కవల్లూ అత్యధిక వాటాదారుగా కొనసాగింది. దింపుడు పరంగా గుజరాత్ రాష్ట్రం అగ్రస్థానం లో ఉంది. మరియు గుజరాత్ లోని వీరావల్ నౌకాశ్రయం కూడా గరిష్ఠంగా దింపుడు నమోదు చేయడం ద్వారా నౌకాశ్రయాలలో ప్రథమ స్థానాన్ని నిలుపుకుంది. నవంబరు 2017 తో పోలిస్తే డిశెంబరు 2017 లో 4700 పైగా తక్కువ పడవలు నమోదయ్యాయి.

## సారాంశం

డిశెంబరు 2017 లో, భారతదేశం లోని 46 ప్రధాన చేపల దింపుడు కేంద్రాల నుండి 82,849.37 టన్నుల సముద్ర చేపల వనరులను దించినట్లు నమోదు చేశారు. ఇందులో సముద్ర పైభాగం పై నివసించే వాజాలు గల చేపలు, గుల్ల చేపల రాశులు మరియు సముద్ర అంతర్భాగంలో నివసించే వాజాలు గల చేపల కంటే ఎక్కువగా పట్టుబడ్డాయి. మొత్తం పరిమాణం పరిగణలోకి తీసుకుంటే, నూన కవల్లూ ప్రదాన చేపల అంశంగా నమోదుచేయబడింది. పశ్చిమ తీర ప్రాంత రాష్ట్రాల నుండి వచ్చిన అన్ని దింపుడులు మొత్తం పరిమాణంలో 85% కంటే ఎక్కువగా ఉన్నాయి మరియు ఉత్తర పశ్చిమ తీరం 45% గరిష్ట వాటాను కలిగి ఉంది. 9 సముద్ర తీర రాష్ట్రాలలో గుజరాత్ అత్యధిక మొత్తం పరిమాణంతో రికార్డు నమోదు చేసింది. 46 ఎంచుకొన్న నౌకాశ్రయాలలో, 13 నౌకాశ్రయాలు 1000 టన్నుల పైగా చేప దింపుడులను నమోదు చేశాయి. వీరావల్ నౌకాశ్రయం అత్యధిక దింపుడు మరియు గరిష్ట పడవ రాకలను నమోదు చేసింది.

**పట్టిక. 6. సమాచార తులనాత్మక విశ్లేషణ**

| | అక్టోబర్ 2017 | నవంబర్ 2017 | డిసెంబర్ 2017 |
|---|---|---|---|
| మొత్తం పట్టినవి | **1,02,848.44 t** | **1,04,988.48 t** | **82,849.37 t** |
| పట్టిన పెలాజిక్ వాజాల చేపలు | 53,123.87 t (52%) | 54,485.10 t (52%) | 39,510.15 t (48%) |
| పట్టిన డెమర్సల్ వాజాల చేపలు | 22,231.88 t (21%) | 25,499.46 t (24%) | 23,492.34 t (28%) |
| పట్టిన గుల్ల చేపలు | 27,492.69 t (27%) | 25,003.91 t (24%) | 19,846.87 t (24%) |
| ఎక్కువ దిగుబడి నమోదు చేసిన జాతులు | నూన కావల్లూ (13%) | నూన కావల్లూ (15%) | నూన కావల్లూ (10%) |
| ఎక్కువ దిగుబడి నమోదు చేసిన రాష్ట్రం | గుజరాత్ (25%) | గుజరాత్ (26%) | గుజరాత్ (30%) |
| ఎక్కువ దిగుబడి నమోదు చేసిన రేవు | వెరవల్ (11%) | వెరవల్ (13%) | వెరవల్ (13%) |
| **మొత్తం వచ్చి పడవలు** | 34,623 | 36,858 | 32,115 |

# కర్ణాటక మత్స్యమేళా 2017 లో పాల్గొన్న ఎంపెడా




ఎంపెడా దుకాణం స్టాల్‌ను సందర్శించిన కర్ణాటక మత్స్యశాఖామంత్రి శ్రీ ప్రమోధ్ మాథవ్‌రాజ్ మరియు కర్ణాటక మత్స్య శాఖా డైరెక్టర్ శ్రీ.హెచ్.ఎస్. వీరప్ప గౌడ

ప్రధాన మత్స్య కార్యక్రమం, కర్ణాటక మత్స్యమేళా 2017, బెంగళూరులోని శ్రీ కంఠీరవ స్టేడియం లో జరిగింది. దీనిని కర్ణాటక ప్రభుత్వ మత్స్యశాఖ నిర్వహించింది. నాలుగు రోజుల మత్స్య మేళాను కర్ణాటక మత్స్య శాఖా మంత్రి శ్రీ ప్రమోథ్ మాథవ్‌రాజ్ ప్రారంభించారు. కర్ణాటక మత్స్య శాఖ డైరెక్టర్ శ్రీ.హెచ్.ఎస్. వీరప్ప గౌడ ఈ మేళాకు అధ్యక్షత వహించారు. కర్ణాటక మత్స్య శాఖ నుండి అధికారులు పాల్గొన్నారు.

కర్ణాటక మత్స్య శాఖ నిర్వహించిన రెండవ మత్స్యమేళా కర్ణాటకలో చేపల పెంపకం పరిశ్రమలో మరిన్ని పెట్టుబడులును ఆకర్షించేందుకు చేపల పెంపకంను ప్రదర్శించింది. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న ఆహార ఉత్పత్తి వ్యవస్థలు లో ఒకటిగా, ఉత్సాహ భరితంగా చేపల పెంపకం మరియు ఆక్వాకల్చర్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా విస్తృతమైన ప్రదర్శనకారులు మరియు వాటా దారులు పాల్గొన్నారు మరియు 50,000 కంటే ఎక్కువ మంది ఈ కార్యక్రమాన్ని సందర్శించారు. అలంకరణ చేపల గ్యాలరీ, అలంకరణ చేపల పోటీ, తినడానికి సిద్ధంగా ఉన్న చేప ఉత్పత్తులు, ఆక్వేరియం ఉపకరణాలు, సమాచార విషయంను అందించే ప్రాంతాలు, రుచికరమైన ఆహార కోర్టులు, చేపల రెసిపీ పోటీలు, తాజా చేపల అమ్మకాలు, అలంకార చేపల అమ్మకం, సముద్ర చిప్పల (గుల్లల) ప్రదర్శన వంటివి ఈ మేళాలో ప్రధాన ఆకర్షణలు.

విలువ జోడించిన సముద్ర ఆహార ఉత్పత్తులు, వాణిజ్యపరంగా ముఖ్యమైన రొయ్యలు, పీతలు, సెఫాలోపాడ్లు, చేపలు మరియు గోవాలో ఐ.ఐ.ఎస్.ఎస్.2018 నేపథ్యం గల బ్యానర్లను ఎంపెడా స్టాల్ లో ప్రదర్శించారు. ఐ.ఐ.ఎస్.ఎస్.-2018 కి సంబంధించి అనేక మంది విచారించారు, వారికి ఎంపెడా, ప్రతినిధులు నమోదు పత్రాలను అందించారు. ఎంపెడా ఒక ఆక్వేరియం ట్యాంక్ ను ప్రదర్శించింది మరియు ఇది ప్రజలను చాలా ఆకర్షించింది. ఎంపెడా స్టాల్‌తో పాటు సెంట్రల్ ఇన్లాండ్ ఫిషరీస్ పరిశోధనా సంస్థ (సి.ఐ.ఎఫ్.ఆర్.ఐ), కేంద్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ (సి.ఐ.ఎఫ్.టి), యూనివర్సిటి ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ (యు.ఎ.ఎస్),బెంగుళూరు, కేంద్ర మంచినీటి ఆక్వాకల్చర్ సంస్థ (సి.ఐ.ఎఫ్.ఎ), కర్ణాటక మత్స్య అభివృద్ధి కార్పోరేషన్ (కె.ఎఫ్.డి.సి) మరియు కర్ణాటక పశు సంవర్ధక మరియు మత్స్యశాఖలు కూడా మత్స్య మేళాలో స్టాల్స్‌ని ఏర్పాటు చేసాయి.

కర్ణాటక మత్స్య శాఖా మంత్రి శ్రీ ప్రమోథ్ మాథవ్‌రాజ్, సి.ఐ.ఎఫ్.ఆర్.ఐ డైరెక్టర్, వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు, మంగుళూరు మత్స్య కళాశాల ప్రొఫెసర్లు, మంగుళూరు రాష్ట్ర మత్స్య విభాగ అధికారులు, మత్స్య రంగానికి చెందిన ఇతర వాటాదారులు ఎంపెడా స్టాల్‌ని దర్శించారు.

ఆక్వా రైతులకు, అలంకార చేపల రైతులకు సాంకేతిక సమావేశంను ప్రాంతీయ భాషలో నిర్వాహకులు ఏర్పాటుచేశారు. నాలుగు రోజుల మేళాలో కర్ణాటక రాష్ట్ర వివిధ సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం యొక్క ముగింపు సదస్సుకు మత్స్యశాఖా డైరెక్టర్ అధ్యక్షత వహించారు మరియు విజేతలకు పాల్గొన్న ధృవీకరణ ప్రత్రాలు మరియు మెమెంటోలు అందించారు.

# పర్యావరణ అనుకూల మైన, స్థిరమైన రొయ్యల పెంపకం పై శిక్షణను నిర్వహించిన ఎంపెడా వల్సాడ్ ప్రాంతీయ విభాగం

## సూరత్‌లో శిక్షణా కార్యక్రమం

వల్సాడ్ లోని ఎంపెడా ప్రాంతీయ విభాగం, సచిన్, సూరత్‌లోని సచిన్ కమ్యూనిటీ హాల్ లో పర్యావరణ అనుకూలమైన స్థిరమైన రొయ్యల పెంపకంపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. సూరత్ జిల్లా తీర గ్రామాలలో రొయ్యల పెంపకం పద్ధతులను ప్రోత్సహించటం కోసం ఈ శిక్షణ నిర్వహించారు. జనవరి 2-6, 2018 లో నిర్వహించిన కార్యక్రమంలో 101 మంది పాల్గొన్నారు.



అహు, సూరత్ వద్ద క్షేత్ర పర్యటనలో భోధిస్తున్న డిడి శ్రీ మరుతీ డి. యాలిగర్

అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ యు.కె. పాండ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు మరియు రొయ్యల పెంపెకం అభివృద్ధిలో ఎంపెడా పాత్రను వివరించారు. రొయ్యల గుర్తింపు, జీవితచక్రం మరియు చెరువు తయారీపై ఒక ఉపన్యాసంను క్షేత్ర పర్యవేక్షకుడు శ్రీ భవిన్ ఎమ్. గెరవర ఇచ్చారు.

రెండవ రోజు, స్థలం ఎంపిక, క్షేత్రం నిర్మాణం గురించి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రజాక్ ఆలి ఒక ఉపన్యాసం ను ఇచ్చారు. విత్తనం ఎంపిక, ప్యాకింగ్, రవాణా, వాతావరణంకు అనుకూలంగా మార్చడం, స్టాకింగ్ మరియు నీటి నాణ్యతల గరించి జూనియర్ సాంకేతిక అధికారి శ్రీ ఎమ్.ఎ.పాటిల్ చర్చించారు. శ్రీ మారుతి డి.యాలిగార్, డిప్యూటి డైరెక్టర్ శిక్షణా కార్యక్రమంను పర్యవేక్షించారు.



శిక్షణార్ధులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేస్తున్న డిడి శ్రీ మరుతీ డి. యాలిగర్

మూడవ రోజున, శ్రీ యాలిగార్ వ్యాధుల నివారణ మరియు నియంత్రణ లపై ఒక ఉపన్యాసం ఇచ్చారు. భూమి కౌలు విధానం, రొయ్యల పెంపకం అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ భూమి కేటాయింపుకోసం జిల్లా పరిపాలనాధికారి లేదా మత్స్య శాఖకు దరఖాస్తు సమర్పించే ప్రక్రియ గురించి, ప్రొ-బయోటెక్ ఉపయోగాలు, యాంటీబయోటిక్స్ దుర్వినియోగం, కోత నిర్వహణ, కోత అనంతర యాజమాన్యం, మార్కెటింగ్ మరియు ఆక్వాకల్చర్‌లో నాణ్యతా ప్రమాణం అయిన హెచ్.ఎ.సి.సి.పి గురించి శ్రీ పాండ్య మరియు శ్రీ గెరవరలు చర్చించారు.

నాలుగో రోజు శిక్షణా కార్యక్రమం లో భాగంగా శ్రీ యాలిగార్ మరియు శ్రీ గెరవరలు శిక్షణార్ధులను అహు వద్ద సుల్తానాబాదు గ్రామంలో శ్రీ రోహన్‌భయ్ యొక్క రొయ్యల క్షేత్రంకు క్షేత్ర సందర్శనకు తీసుకువెళ్ళారు. క్షేత్ర నిర్మాణం, నిర్వహణ, బయోసెక్యూరిటి చర్యలు, మంచి నిర్వహణ పద్ధతులు, వివిధ నీటి నాణ్యతా పారామితుల పరీక్ష కోసం ఫీల్డు పరికరాలు వాడడం వంటి ఆచరణాత్మక అంశాల గురించి శిక్షణార్ధులకు వివరించారు. ఆ క్షేత్రబాధ్యుడు శ్రీ సుకేతు తన అనుభవాలను మరియు వెనామి రొయ్యల పెంపకం పద్ధతులు గురించి వివరించారు.



పనర్ గ్రామంలో శ్రీ నీలేష్ భాయ్ పొలం సందర్శన

ముగింపు సమావేశంలో శ్రీ యాలిగార్, ఆక్వాకల్చర్ ప్రాధికార సంస్థ మార్గదర్శకాలు పై ఒక ఉపన్యాసం ఇచ్చారు మరియు అనుమతి పత్రం (లైసెన్సు) కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి అని వివరించారు. జీవ భద్రత చర్యలు మరియు వెనామి పెంపకం మీద శ్రీ పాండ్య ఒక ఉపన్యాసం ఇచ్చారు. శ్రీ గెరవర ఆక్వాకల్చర్ విస్తృతీకరణ గురించి మాట్లాడి, శిక్షణార్థులకు ఒక పరీక్షను నిర్వహించారు.

ముగింపు కార్యక్రమానికి శ్రీ పాండ్య పాల్గొన్న వారినీ ఆహుతులను స్వాగతించారు. శ్రీ యాలిగర్, 101 మంది శిక్షణార్ధులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేసి ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. శ్రీ గెరవర ధ్యనవాద తీర్మానం ను ప్రతిపాదించారు.

## నవసారాలో శిక్షణా కార్యక్రమం

జనవరి 1-5,2018, మాసా లోని శ్రీ మహాకాళి మాతా మందిర్ సేవాసమితిలో "పర్యావరణ అనుకూలమైన సుస్థిరమైన రొయ్యల పెంపకం" పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంను ఎంపెడా ప్రాంతీయ విభాగం, వల్సాడ్ నిర్వహించారు. డిప్యూటి డైరెక్టర్ శ్రీ మారుతి డి.యాలిగార్ శిక్షణా కార్యక్రమంను ప్రారంభించారు. అతను శిక్షణార్ధులను శిక్షణకు క్రమం తప్పకుండా హాజరు కావాలని అభ్యర్థించారు. అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ యు.కె.పాండ్య, పర్యావరణ అనుకూలమైన, స్థిరమైన రొయ్యల పెంపకం, గుజరాత్‌లో ప్రత్యేకించి నవసారిలో ప్రస్తుతస్థితి గురించి చర్చించారు. గుర్తించడం, రొయ్యల జీవిత చక్రం, చెఱువు తయారీ గురించి శ్రీ భవిన్ ఎమ్.గెరవర వివరించారు.

రెండవ రోజున స్థలం ఎంపిక, క్షేత్రం నిర్మాణం గురించి శ్రీ రజాక్ ఆలీ వివరించారు. నీటి నాణ్యతా నిర్వహణ, విత్తనం ఎంపిక, ప్యాకింగ్, రవాణా, వాతావరణానికి అలవాటు పడటం మరియు స్టాకింగ్‌ల గురించి జూనియర్ సాంకేతిక అధికారిణి శ్రీమతి ఎమ్.ఎ.పాటిల్ వివరించారు.

మూడవ రోజు శిక్షణా కార్యక్రమంలో ఫీడ్ నిర్వహణ, రోజువారీ పర్యవేక్షణ, నీటి నాణ్యత నిర్వహణ, వ్యాధుల నివారణ, నియంత్రణ, పట్టుబడి, పట్టుబడి అనంతరం నిర్వహణ మరియు మార్కెటింగ్ గురించి శ్రీ పాండ్య మరియు శ్రీ గెరవరలు ఉపన్యాసాలు ఇచ్చారు. ఆక్వాకల్చర్ లో హెచ్.ఎ.సి.సి.పి పాత్ర, యాంటీబయోటిక్స్ దుర్వినియోగం, పట్టుబడికి ముందు పరీక్ష ప్రాముఖ్యత, పట్టుబడి, భూమి కౌలు విధానం, లీ.వెనామై మరియు పీ.మోనోడాన్ రొయ్యల మధ్య భేదాలు, లీ. వెనామై పెంపకం, జీవ భద్రత ప్రాముఖ్యత మరియు లీ.వెనా మై పెంపకంలో ఇ.టి.ఎస్ అవసరం గురించి కూడా వారు వివరించారు.

నాలుగవ రోజు శ్రీ యాలిగర్ మరియు శ్రీ గెరవరలు శిక్షణార్ధులతో కలిసి క్షేత్ర సందర్శనలో భాగంగా నవసారి జిల్లా పనార్ గ్రామంలోని శ్రీ నీలేష్‌భాయ్ క్షేత్రంను సందర్శించారు. క్షేత్ర నిర్మాణం, నిర్వహణ, జీవ భద్రత చర్యలు, మంచి నిర్వహణ పద్ధతులు, వివిధ నీటి/మట్టి నాణ్యతా పారామీటర్ల పరీక్ష కోసం ఫీల్డు పరికరాల ఉపయోగం వంటి ఆచరణాత్మక అంశాల గురించి శ్రీ నీలేష్ వివిరించారు. రొయ్యల పెంపకం, క్షేత్రంలో అనుసరిస్తున్న యాజమాన్య చర్యలు గురించి, తన అనుభవాన్ని రొయ్యల రైతు శ్రీ అమిత్ పటేల్ పంచుకొన్నారు.

శిక్షణా కార్యక్రమం చివరి రోజున, ఆక్వాకల్చర్ ప్రాధికార సంస్థ మార్గదర్శకాలు మరియు సి.ఎ.ఎ. అనుమతి పత్రం కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి అనే వాటి మీద శ్రీ పాండ్య ఒక ఉపన్యాసం ఇచ్చారు. శ్రీ గెరవర ఆక్వాకల్చర్ విస్తృతీకరణ గురించి చర్చించారు. చివరి రోజున ఒక పరీక్ష నిర్వహించారు. తరువాత జరిగిన చర్చలో పాల్గొన్న వాళ్ళ సందేహాలను అధికారులు తీర్చారు.

ముగింపు కార్యక్రమంలో శ్రీ యాలిగార్ 152 మంది శిక్షణార్ధులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేసారు ముగింపు కార్యక్రమం కు శ్రీ పాండ్య ధన్యవాదం తెలిపారు.

# గుంటూరు రాజుబంగారు పాలెం లో శిక్షణ నిర్వహించిన ఎంపెడాప్రాంతీయ విభాగం విజయవాడ

ప్రకాశం జిల్లా చిన్న గంజాం మండలం రాజు బంగారు పాలెంలో “రొయ్యల పెంపకంలో మెరుగైన నిర్వహణ పద్ధతులు మరియు ఆక్వాకల్చర్‌లో వైవిధ్యం” అనే అంశంపై సాధారణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ లోని ఎంపెడా ప్రాంతీయ కార్యాలయం డిశెంబరు 13-15, 2017 న నిర్వహించిన ఈ శిక్షణలు 20 మంది రైతులు పాల్గొన్నారు.



రాజుబంగారు పాలెంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో భోధిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ అర్చిమన్ లాహిరి

చిన్న గంజాం మండలం, రాజుబంగారు పాలెం గ్రామ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ దున్న ఏడుకొండలు ఈ కార్యక్రమంను ప్రారంభించారు. చెరువులో చేపల పెంపకం, ఆహార నిర్వహణ, ఆక్వాకల్చర్‌లో వైవిధ్యం, ఆంధ్రప్రదేశ్‌లో దానికి గల అవకాశాలు వంటి అనేక అంశాల గురించి డిప్యూటి డైరెక్టర్ శ్రీ అర్చిమన్ లాహిరి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ బి.నరసింహారావు, ఎస్.ఎ.సి.ఎస్.ఎ ప్రాంతీయ సమన్వయకర్త శ్రీ నంద కిశోర్, క్షేత్ర పర్యవేక్షకుడు శ్రీ.జి.శ్రీనివాసులు చర్చించారు.

రైతులకు ప్రయోజనకరంగా ఇటువంటి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఎంపెడా పై ప్రశంశల జల్లు కురిపించారు మరియు భవిషత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. పాల్గొన్నవారికి ధృవీకరణ పత్రాలు మరియు ప్రోత్సాహకాలను పంపిణీ చేసారు. క్షేత్ర పర్యవేక్షకుడు శ్రీ జి.శ్రీనివాసులు ధన్యవాద తెలిపారు.

## పర్యావరణ సహిత, సుస్థిర ఆక్వాకల్చర్ అభివృద్ధికి అవకాశాల పై అడవులదీవిలో శిక్షణ.

గుంటూరు జిల్లా నిజాంపట్నం మండలం, అడవులదీవి గ్రామం లో పర్యావరణ సహిత, సుస్థిర ఆక్వాకల్చర్ అభివృద్ధికి గల అవకాశాలపై మూడు రోజుల శిక్షణను డిశెంబరు 6-8,2017 లో విజయవాడలోని ఎంపెడా ప్రాంతీయ కార్యాలయం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 మంది రైతులు పాల్గొన్నారు.

నిజాంపట్నం మండలం, అడవులదీవి గ్రామ పంచాయితీ అధ్యక్షురాలు శ్రీమతి సొంటి రేణుక శిక్షణను ప్రారంభించారు. చెరువు తయారీ, నీరు మరియు మట్టి నాణ్యత నిర్వహణ, నాణ్యమైన విత్తనం ఎంపిక, ఆహార నిర్వహణ, రొయ్యల పెంపకం లో ప్రోబయోటిక్స్ ఉపయోగం, జీవ భద్రత చర్యలు, ఆక్వాకల్చర్ లో వైవిధ్యం, ఆంధ్ర ప్రదేశ్ లో దీని విస్తరణకు గల అవకాశాలు, రొయ్యల పెంపకంలో అనధికారికంగా యాంటీ బయోటిక్స్ వినియోగం, కోతలు, కోత తదనంతర నాణ్యత నిర్వహణ, పంట కోతల ముందు పరీక్షల ప్రాముఖ్యత, ఆరోగ్య సంరక్షణ వంటి



అడవులదీవిలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భోధిస్తున్న డిప్యూటి డైరెక్టర్ శ్రీ అర్చిమన్ లాహిరి

అనేక అంశాలపై డిప్యూటి డైరెక్టర్ శ్రీ అర్చిమన్ లాహిరి, కావూరు, క్రిషి విజ్ఞాన కేంద్రం ప్రాజెక్టు అసిస్టెంట్ (మత్స్య) శ్రీ వి. రత్న ప్రకాష్, నిజాంపట్నం మత్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ.కె.శ్రీనివాస్ నాయక్, ఎన్.ఎ.సి.ఎస్.ఎ ప్రాంతీయ సమన్వయకర్త శ్రీ టి.నంద కిశోర్, క్షేత్ర పర్యవేక్షకులు శ్రీ జి.శ్రీనివాసులు మరియు శ్రీ ఎస్. వేణుగోపాల రావు లు తరగతులు నిర్వహించారు. క్షేత్ర పర్యవేక్షకులు శ్రీ జి. శ్రీనివాసులు ధన్యవాద తీర్మానంను ప్రవేశపెట్టారు.

ఆక్వాకల్చర్ దృశ్యం

# మెరుగైన నిర్వహణ పద్ధతులపై ఎస్.సి/ఎస్.టి లబ్ధిదారులకు శిక్షణ

గుంటూరు జిల్లా నిజాంపట్నం మండలం, గోకర్ణమఠం గ్రామంలో, డిసెంబరు 11-15,2017 లో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల లబ్ధిదారులకు "రొయ్యల పెంపకంలో మంచి నిర్వహణ పద్ధతులు మరియు ఆక్వాకల్చర్‌లో వైవిధ్యం" అనే అంశం



గోకర్ణమఠం లో నిర్వహించిన శిక్షణలో భోధిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ శ్రీ అర్చిమన్ లాహిరి

మీద 5 రోజుల శిక్షణను విజయవాడ, ఎంపెడా ప్రాంతీయ విభాగం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 మంది పాల్గొన్నారు.

నిజాంపట్నం మండలం, నిజాంపట్నం గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు శ్రీమతి మోపిదేవి విజయనిర్మల ఈ కార్యక్రమంను ప్రారంభించారు. నీటి మరియు మట్టి నాణ్యత నిర్వహణ, నాణ్యమైన



రొయ్యల చెరుకు క్షేత్ర సందర్శన

**నీటి మరియు మట్టి నాణ్యత నిర్వహణ, నాణ్యమైన విత్తనం ఎంపిక, ఆహార నిర్వహణ, రొయ్యల పెంపకంలో అనధికారికంగా యాంటి బయోటిక్స్ ఉపయోగించడం మొ॥ అంశాలపై డిప్యూటి డైరెక్టర్ అర్చిమన్ లాహిరి, అసిస్టెంట్ డైరెక్టర్ బి. నరసింహారావు, నిజాంపట్నం మత్స్యవిభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కె.శ్రీనివాస నాయక్, క్షేత్ర పర్యవేక్షకుడు ఎస్. వేణుగోపాల రావు లు శిక్షణ ఇచ్చారు.**



శిక్షణా కార్యక్రమంలో అనేక విషయాలను చర్చిస్తున్న డిడి శ్రీ విజయకుమార్ యాలిగర్

విత్తనం ఎంపిక, ఆహార నిర్వహణ, రొయ్యల పెంపకంలో అనధికారికంగా యాంటి బయోటిక్స్ ఉపయోగించడం మొ॥ అంశాలపై డిప్యూటి డైరెక్టర్ అర్చిమన్ లాహిరి, అసిస్టెంట్ డైరెక్టర్ బి. నరసింహారావు, నిజాంపట్నం మత్స్యవిభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కె.శ్రీనివాస నాయక్, క్షేత్ర పర్యవేక్షకుడు ఎస్. వేణుగోపాల రావు లు శిక్షణ ఇచ్చారు. క్షేత్ర పర్యవేక్షకుడు శ్రీ.ఎస్. వేణుగోపాలరావు ధన్యవాద తీర్మానంను ప్రవేశపెట్టారు.



పాల్గొన్న వారికి ధృవీకరణ పత్రాలు మరియు వేతనాల పంపిణీ

## కర్‌వార్‌లో పర్యావరణ అనుకూల మైన రొయ్యల పెంపకం మరియు వైవిధ్యం

ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన యువ పారిశ్రామిక వేత్తలను చైతన్యపరచటం కోసం పర్యావరణ అనుకూలమైన రొయ్యల పెంపకం మరియు ఆక్వాకల్చర్‌లో వైవిధ్యం అనే అంశం మీద మూడు రోజుల శిక్షణను కార్వార్లోని ఎంపెడా ప్రాంతీయ విభాగంవారు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంను బాద్ గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ భవన్ లో జనవరి 17-19, 2018 నిర్వహించారు, సుస్థిర రొయ్యల పెంపకం, ఉత్పాదనలో స్వీకరించిన మెరుగైన నిర్వహణ పద్ధతులు, విభిన్నమైన ఎగుమతి జాతులైన మట్టిపీత / సముద్రపు బాస్ / తెలాపియా చేపల శాస్త్రీయ పెంపకంపై అవగాహన కలిపించారు. కార్వార్ నగర మున్సిపల్ కౌన్సిల్ వారి అభ్యర్థన పై ఈ శిక్షణ నిర్వహించారు. బాద్, నందనగడ్డ, ఉత్తర కన్నడ జిల్లాకు చెందిన కార్వార్ ల నుండి 20 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్వార్ ఎస్సీ,ఎస్టీ వర్గం అధ్యక్షుడు శ్రీ దేవానంద్ కనేకర్ కార్యక్రమంను ప్రారంభించారు. ఆక్వాకల్చర్ కొత్త ఉద్యోగాలను కల్పించి, రైతులను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకెల్తుందని ఆయన పేర్కొన్నాడు.

స్థలం ఎంపిక, చెరువు ఆకృతి నమూనా, నిర్మాణం, జీవసంభంధమైన అంశాలు, విత్తనం ఎంపిక, నిల్వ నుండి కోత వరకు, జీవభద్రత, రొయ్యల పెంపకంలో ఉత్తమ నిర్వహణ పద్ధతులు, పీతల పెంపకం లో వైవిధ్యాలు, సముద్ర బాస్ పెంపకం, తెలాపియా పెంపకం, ఆర్థిక సహాయం మరియు దాని ఆర్థిక ఆచరణ సాధ్యత వంటి అంశాలపై జూనియర్ సాంకేతిక అధికారి శ్రీ ఎస్.ఎమ్. షిరోద్కర్, డిప్యూటి డైరెక్టర్ శ్రీ విజయ కుమార్ యాలిగర్, డిప్యూటి డైరెక్టర్ వెంకట్రామన్ హెగ్డే, రాష్ట్ర మత్స్య విభాగం ఎఎఫ్‌డిఒ శ్రీ శ్రీపడ్ కులకర్ణిలు శిక్షణ ఇచ్చారు.

రెండవ రోజు కనస్‌గిరీ, కడ్‌వాడ్, మదిబాగ్ గ్రామాల లోని రొయ్యల క్షేత్రాలను శిక్షణార్థులు సందర్శించారు, ఆచరణాత్మక పద్ధతులను గమనించారు మరియు క్షేత్ర నిర్వాహకులు/ సాంకేతిక నిపుణులతో మమేకమయ్యారు. ముగింపు సమావేశంలో కార్వార్ సిటీ మునిసిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి లీలాభాయ్ ధనేకర్, ఎస్సీ, ఎస్టీ వ్యక్తుల కోసం వారి ఇంటి వద్దే ఇటువంటి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపెడా ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఆక్వాకల్చర్‌ను చేపట్టడం ద్వారా వారి సాంఘిక - ఆర్థిక హెూదాను పెంచుకోవడానికి ఒక సంఘం లేదా క్లబ్బుగా ఏర్పడాలని సలహా ఇచ్చారు. మరియు వారు ప్రభుత్వ భూమిని కౌలుపై పొందుతారని హామీ ఇచ్చారు. ఎంపెడా నుండి మద్దతు ఉంటుందని డిప్యూటి డైరెక్టర్ శ్రీ విజయకుమార్ యాలిగర్ హామీ ఇచ్చారు.


రైతుల తరపున శ్రీ విఠల్ లంజేకర్, శ్రీమతి రూప హుల్స్వర్‌లు ఎంపెడాకు ధన్యవాదాలు తెలిపారు మరియు ఆక్వాకల్చర్‌లో నూతన పరిణామాలు, కొత్త పద్ధతులను నేర్చుకోవడానికి శిక్షణ సహాయపడిందని వారు అన్నారు. ధృవీకరణ పత్రాలను, ప్రోత్సాహకాలను శిక్షణార్థులకు పంపిణీ చేసారు. జూనియర్ సాంకేతిక అధికారి శ్రీ ఎస్. ఎమ్. షిరోద్కర్ ధన్యవాద తీర్మానం ను ప్రవేశపెట్టారు.

# ఉష్ణమండల లోబ్బర్ ఆక్వాకల్చర్ భారతదేశంలో అవకాశాలు గల కొత్త పరిశ్రమ

*డా. నగివ్ కొల్‌కోవ్‌స్కీ

చైనా మరియు అగ్నేయ ఆసియాలో కిలోకు యుఎస్ $.100 వరకు పొంద గలిగే ఉష్ణమండల లోబ్బర్స్ కోసం బలమైన మార్కెట్ గిరాకీ ఉంది. ఏదేమయినా భారతదేశంలో విత్తన సరఫరా లేకపోవడంతో లోబ్బర్ ల పెంపకం పరిమితం మరియు అంతగా అభివృద్ధి చెందలేదు. వియత్నాంలో ఉష్ణమండల లోబ్బర్ పూరులుస్ సంవత్సరానికి 1500 టన్నుల ఉత్పత్తితో వృద్ధి చెందుతున్న వ్యాపారంగా మారింది. దక్షిణ భారతదేశంలో అనేక శోధనలు ఈ నూతన పరిశ్రమ సామర్ధ్యాన్ని ప్రదర్శించాయి.

ఉష్ణమండల ఎండ్రకాయలు లేదా టిఎల్ కి చైనా మరియు ఆగ్నేయ ఆసియాలో కిలోకి యుఎస్ వి.100 వరకు లభిస్తుంది. అధిక విలువ కల క్రష్టేషియన్ల కొరకు పెరుగుతున్న గిరాఖీని తట్టుకోవాలంటే ఎండ్రకాయల పెంపకం భారీగా చేయాలి. పేలవమైన నిర్వహణ, శీతోష్ణస్థితి మార్పు, ఆవాసము, మొదలైన ఇతర కారణాల వలన ప్రపంచ వ్యాప్తంగా లోబ్బర్ల పెంపకం స్థిరంగా లేదా తగ్గుతున్న ఉత్పత్తిని కలిగి ఉంది.



సుదీర్ఘమైన లార్వా దశలు, మరియు సున్నితమైన లార్వాల స్వభావం వంటి జీవసంబంధమైన ఇబ్బందుల కారణంగా లోబ్బర్ల జీవిత చక్రాన్ని ముగించడం మరియు నిరంతరాయ మరియు స్థిరమైన మార్గంలో భారీఎత్తున బాల్యదశలు పెంచుకోవడం సాధ్యపడలేదు. ప్రస్తుతం, భారతదేశంలో లేదా ప్రపంచంలో ఎక్కడైనా ఉష్ణమండల ఎండ్రకాయలు పూరులుస్ వాణిజ్య పరంగా సరఫరా లేదు. అందువల్ల, లోబ్బర్ల పెంపకం లో ఆసక్తిని కనబరచాలి అంటే సహజంగా స్థిరపడే శిశు లోబ్బర్ల లేదా లోబ్బర్ల విత్తనం లేదా ప్యూరులి ను సంగ్రహించడం మరియు మార్కెట్ కు అవసరమయ్యే పరిమాణం వరకు పెంచడం. ప్రస్తుతం, అనేక దేశాలలో వాణిజ్యపరంగా విజయం సాధించిన ఒకే ఒకటి ఈ రూపంలో ఎండ్ర కాయల అక్వాకల్చర్ (జోన్స్, సి. తదితరులు 2015).

గత దశాబ్దంలో, ఆసియాలోని వియత్నాం, ఇండోనేషియా, ఫిలిప్పిన్స్ మరియు మలేషియాలో సహా అనేక దేశాలలో ఉష్ణమండల లోబ్బర్ ప్యురులుస్ పెంపకం వృద్ధి చెందింది. చైనా, థాయిలాండ్, భారతదేశలలో కూడా ఎండ్రకాయల పెంపకం అభివృద్ధిపై ఆసక్తి ఉంది.

వియత్నాంలో సంవత్సరానికి 1,500 టన్నులు ఉత్పత్తితో అత్యంత అభివృద్ధి చెందిన పరిశ్రమగా ఉంది. తరువాత ఇండోనేషియా 24-40 టన్నుల ఉత్పత్తిని కలిగి ఉంది. 2015 నాటికి, ఇండోనేషియాలో 200 గ్రాముల కంటే తక్కువ ఉన్న ఎండ్రకాయల సేకరణ చట్టవిరుద్ధం, ఇది పరిశ్రమ అభివృద్ధిని పరిమితం చేస్తుంది.

ప్రధానంగా దక్షిణ తూర్పు ఆసియాలో సేకరించబడే రెండు ప్రధాన ఉష్ణమండల జాతులు పన్యులిరస్ ఒర్నేటస్ మరియు ప.హెుమరస్. ఈ జాతుల మధ్య నిష్పత్తి ప్రాంతాల వారీగా మారుతూ ఉంటుంది. వియత్నాంలో 75% పి. ఒర్నేటస్ మరియు 25% పి. హెుమరస్, ఇండోనేషియాలో ఎక్కువ సేకరణలో ఉన్నది పి.హెుమరస్ (జోన్స్, సి.2015). బతికిన ఉష్ణమండల లోబ్బర్లు యు.ఎస్ వి. 100 (వ్యవసాయ గేట్) వరకు పొందవచ్చు మరియు ఇవి ప్రధానంగా చైనాకు ఎగుమతి చేయబడుతున్నాయి.

### సేకరణ


వివిధ పదార్ధాలతో తయారయిన సీనె వలలు, రాత్రిళ్ళు కాంతి ప్రసరింపచేయడం, చిన్న వలలు, కలెక్టర్లు, ఆశ్రయ ఉచ్చులు వంటి

*న్యూట్రాకోల్ ప్రై.లి., ఆస్ట్రేలియా, వరల్డ్ ఆక్వాకల్చర్ సొసైటి email: info@nutrakol.com

వివిధ పద్ధతులతో ప్యూరులస్ సేకరణ చేస్తారు. పట్టిన వాటి పరిధి వియత్నం మరియు ఇండోనేషియాలో వరుసగా సంవత్సరానికి 2-4 మిలియన్ల మరియు 0.6 - 5 మిలియన్ల (2015 కు సంఖ్యలు సరిచేయాలి). చాలా ప్యురులుస్‌లను రక్షిత ప్రాంతాలైన అఖాతాలలో పట్టుకొంటారు. సరియైన రీతిలో వ్యవహరించకపోవడం, పట్టుకోవడం, రవాణా చేయలేకపోవడం వల్ల సేకరణ దశలో అత్యధిక మరణాలు సంభవిస్తాయి.

### నర్సరీ

శిశుదశలు, తేలియాడుతున్న చట్రం నుండి లోతు తక్కువలో ముంచబడిన బోనులలో జరుగుతాయి. ఈ దశలో ప్యూరులుస్‌లు సగటు బరువు 30-50 గ్రా పెరుగుతాయి, తరిగిన పనికిరాని



చేపలను ఆహారంగా పెడతారు. బ్రతికే వాటి శాతం 30 -70 మధ్య ఉంటుంది. ఒక సారి కోరుకొన్న బరువు చేరిన తరువాత, బాల్య లోబ్బర్ లను సాధారణంగా లోతైన నీటిలో ఉన్న పెద్ద పెంచే బోనులలోకి మారుస్తారు. ఇక్కడ లోబ్బర్ లకు పనికిరాని చేపలను ఆహారంగా పెడతారు, మనుగడ 5-70 శాతం మధ్యలో ఉంటుంది. 50గ్రా నుండి 1 కిలో పెరగడానికి సగటు పెరుగుదల రోజులు 20 నెలలు. పి.ఒర్నేటస్ 1 కిలో వరకు పెరగగా, పి.హెమరస్ 500గ్రా వరకు పెరుగుతుంది. (జోన్స్.సి.తదితరులు, 2015) మార్కెట్ పరిమాణంకు చేరినప్పుడు బతికున్న లోబ్బర్ లను చైనాకు రవాణా చేస్తారు.

### పరిశ్రమరంగం

వియత్నాంలో లోబ్బర్ పెంపకం లేదా ఫాటెనింగ్ పరిశ్రమ అనేక విభాగాలుగా విభజించబడింది.

1. ప్యూరులుస్ విత్తనం పెంపకం : - ప్యూరులుస్ కేంద్రీకృతమైన ప్రాంతాల దగ్గర లోని గ్రామాల జాలరులుచే విత్తనం సేకరించబడుతుంది.

2. విత్తన డీలర్లు / మధ్యవర్తులు మత్స్యకారుల నుండి విత్తనాలు కొనుగోలు చేస్తారు వాటిని నర్సరీ ప్రాంతంకు రవాణా చేస్తారు. కొన్ని సందర్భాలలో డీలర్లు దగ్గరే విత్తనాలు పెంచే వసతులు ఉంటాయి. ఇటీవల సంవత్సరాలలో, పెరుగుతున్న గిరాకీకి అనుగుణంగా, ఇండోనేషియా నుండి విత్తనాల సరఫరా, దిగుమతి చట్ట విరుద్ధంగా జరుగుతున్నది.

3. నర్సరీ పెంపకం :- నిర్వాహకులు మధ్యవర్తుల నుండి విత్తనాలు



కొనుగోలు చేసి తీరానికి సమీపంలో చిన్న బోనుల్లో పెంచుతారు.

4. పెరుగుతున్న పెంపకం :- పెంపకం దార్లు నర్సరీల నుండి బాల్య దశలను కొనుగోలు చేయడం లేదా వారి స్వంత నర్సరీ బోనులో కలిగి ఉంటారు. వాటిని పెంపకం బోనులోకి మారుస్తారు.

5. ఆహార సరఫరా సంబంధ మైనవి (ప్రధానంగా పనికిరాని చేపల సరఫరా చేసే జాలర్లు) పరికరాలు, టోకు కొనుగొలు దార్లు మరియు ఎగుమతిదారులు.

### వివాదాంశాలు మరియు సమస్యలు

♦ ఆహారంగా ఉపయోగించే చెత్త చేపల పెంపకం, సాపేక్షంగా లోతు లేని నీరు, బోన్ల క్రింద సేంద్రీయ పదార్థాల సంచితం వల్ల వ్యాధులు (మిల్కి వ్యాధి, కుళ్ళిన తోక, ఇతరములు), ఆరోగ్య నిర్వహణ మరియు ఇతర అంశాలు మరియు మరణాలు గణనీయంగా మారుతూ ఉంటాయి. వియత్నాంలో బతికేవి 70 శాతం ఉండగా, ఇండోనేషియా (2013) లో ఇది తక్కువగా 30 శాతం ఉంది. ప్రతి పట్టుకొన్న ప్యూరులస్‌కి వియత్నాం లో $.65 రాగా, ఇండోనేషియాలో $.3 మాత్రమే వస్తున్నది (జోన్స్,సి.2015)

♦ అనాగరికంగా పట్టిన ప్యూరులుస్ మరణాలు (30 నుండి 50 శాతం) :- ప్యూరులుస్‌ను పట్టుకొన్న తరవాత ప్యాకేజింగ్, పట్టుకోవడం, రవాణా కోసం ప్రాథమిక పద్ధతులు వాడటంలో సేకరణ తరువాత అధిక మరణాలకు కారణం.

♦ చెత్త చేపలు ఆహారంగా ఇచ్చే సమస్య :- నర్సరీ, పెంచే దశలో ప్రధాన సమస్యలలో ఒకటి పోషణ మరియు దాణా, బ్యాక్టీరియా మరియు వ్యాధుల వ్యాప్తి ఉన్న చెత్త చేపలను ఆహారంగా ఇవ్వడం ద్వారా లోబ్బర్ లలో అధిక మరణాలు సంభవిస్తున్నాయి.

## ఆక్వాకల్చర్ దృశ్యం



### భారత దేశం

భారత దేశంలో ఉష్ణమండల లోబ్బర్ పెంపకం ప్రస్తుతం పరిమితమైనది మరియు తక్కువ అభివృద్ధి చెందినది (సంవత్సరానికి~64 టన్నులు). లోబ్బర్‌ల పెంపకం లక్ష్యంగా ఉన్న చేపల పరిశ్రమలు లేవు, లోబ్బర్‌ల ఎక్కువగా ఇతర చేపల పెంపకం లో పట్టినవే ఉన్నాయి. రెండు ప్రధాన జాతులు పన్యులిరస్ ఒర్నేటస్ మరియు ప.హెుమరస్. అనేక ఇతర జాతులు కూడా నివేదించ బడ్డాయి. ఇటీవల, బాల్య దశల లోబ్బర్‌ల పెంపకం లో



చేసిన కొన్ని చిన్న తరహా ప్రయత్నాలు మంచి ఫలితాలనిచ్చాయి.

తమిళనాడు లోని తూతుకుడి జిల్లాలో 40-60 గ్రా. బాల్య లోబ్బర్‌లు (పి.హెుమరస్) పట్టుకొని, స్టీలు మరియు ప్లాస్టిక్ అనే రెండు రకాల బోనులలో పెంచి, చెత్త చేపలను ఆహారంగా పెట్టారు. ఐదు నెలల పెంపకం తరువాత 95% బతికి ప్రతి కోతకు రూ. 35,000 -54,000 లాభం వచ్చింది (కాళిదాసు.సి.తదితరులు, 2017) గుజరాత్‌లో మరోక ప్రత్యేకమైన ప్రయత్నం జరిగింది. అక్కడ పానులిరస్ పాలిఫాగస్ అనే 100గ్రా లోబ్బర్ పట్టుకొని మట్టి గుంటలలో ఉంచబడ్డాయి. మూడు నెలలు పెరుగుదల కాలంలో 250-300 గ్రా. సగటు బరువు పెరిగాయి. లోబ్బర్ కిలోకి రూ.1000 సగటు మార్కెట్ ధరను పలికాయి (బరైయా,కె.జి. తదితరులు,2017). ఈ ఫలితాలు, ఈ నూతన పరిశ్రమ యొక్క సాటిలేని సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.

### భవిష్యత్తు నిర్దేశాలు

వివిధ రాష్ట్రాలు మరియు ప్రాంతాలలో అనేక ఆక్వాకల్చర్



ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని, దక్షిణ భారతదేశం నుండి ఉష్ణమండల లోబ్బర్‌ల విత్తనం ను సేకరించి, వాటిని ఒడ్డున ఉన్న ట్యాంకులు లేదా సమీప తీర పంజరల వ్యవస్థలు ద్వారా మార్కెటింగ్ పరిమాణంకు పెంచాలని సూచించారు. అధిక మనుగడ, సుస్థిరంను నిర్ధారించడానికి అధునాతన సేకరణ (ప్యూరులూస్ గాని లేదా బాల్య లోబ్బర్‌లు) పద్ధతులు నిర్వహించడం, రవాణా చేయడం, పెంచడం పై ఈ ప్రాజెక్టులు దృష్టి పెట్టాలి. వ్యాధుల వ్యాప్తిని తగ్గించడానికి సరైన పోషణ మరియు అందుబాటులో ఉన్న ఉత్తమమైన దాణా పద్ధతులు (రూపొందించిన ఫీడ్‌లు మరియు/బూస్టర్‌లు, స్వంతంగా తయారు చేసిన ఆహారం, మొదలైనవి) ఉపయోగించి చెత్త చేపల వినియోగం పూర్తిగా లేదా పాక్షికంగా తగ్గించాలి.

### గుర్తింపు

ఈ వ్యాసం నవంబరు 25, 2017, కొచీ, భారతదేశంలో నిర్వహించిన వర్క్‌షాప్ "ఎమర్జింగ్ ఆక్వాకల్చర్ టెక్నాలజీస్ వర్క్‌షాప్" లో ఇచ్చిన ప్రదర్శన మీద ఆధార పడి వ్రాసినది, రచయిత వరల్డ్ ఆక్వాకల్చర్ సొసైటి డైరెక్టర్, దీనికి డబ్యు.ఎ.ఎస్ మరియు ఎంపెడా మద్దతు ఇచ్చింది. తన విలువైన సమాచారం మరియు ఫోటోలను ఈ వ్యాసం కు వినియోగించుకొన్నందుకు రచయిత క్లైవ్ జోన్స్ కు ధన్యవాదాలు తెలిపారు.

## సేంద్రీయ ఆక్వా వ్యవసాయం కోసం ఎంపెడా, కోప్, స్విట్జర్లాండ్‌ల ఒప్పందం

భారత దేశంలో ఎగుమతి ఆధారిత సేంద్రీయ ఆక్వా వ్యవసాయం అభివృద్ధి చేయడానికి, యూరోపియన్ యూనియన్ లో సేంద్రీయ సముద్ర ఆహార ఉత్పత్తులకు పెరుగుతున్న గిరాకీని దృష్టిలో ఉంచుకొని స్విట్జర్లాండ్ లో అతి పెద్ద రిటైల్ మరియు టోకు కంపెనీలో ఒకటి కోప్ కోఆపరేటివ్, సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అధారిటి (ఎంపెడా)తో భాగస్వామ్య ఒప్పందం చేసుకొన్నారు. పారిశ్రామిక వేత్తలను గుర్తించడంలో, జాతీయ, అంతర్జాతీయ ధృవీకరణ ప్రోటోకాల్స్ అనుగుణమైన అధిక నాణ్యతగల సేంద్రీయ రొయ్యల ఉత్పత్తికి అవసరమైన సలహాలు అందించడంలో సహాయపడుతుంది. స్విట్జర్లాండులో దాదాపు 2,200 విక్రయ కేంద్రాలు మరియు యూరప్ లో టోకు /ఉత్పత్తి వ్యాపారం కలిగి ఉన్న కోప్, ప్రాసెస్ చేయబడిన సేంద్రీయ రొయ్యలకు 15 శాతం అధిక ప్రొత్సాహంతో పాటు, శిక్షణ మరియ ఇతర అభివృద్ధి కార్యకలాపాల కోసం అదనంగా 5 శాతం ఫైనాన్స్ ద్వారా అందిస్తుంది. దీనిని ముందుగా కేరళలో పైలట్ ప్రాజెక్టుగా 1000 హెక్టార్లలో నల్ల పులి రోయ్యలు (పీనియస్ మోనోడాన్) ఉత్పత్తి ప్రారంభించి, విజయవంతం అయితే దేశవ్యాప్తంగా ఇతర ప్రాంతాలకు విస్తరింపజేస్తారు.

ఎంపెడా చైర్మన్ డా.ఎ.జయతిలక్ ఐ.ఎ.ఎస్ ప్రకారం ఐరోపా అంతటా సేంద్రీయ ఉత్పత్తుల గురించి పెరుగుతున్న అవగాహన మరియు ఇది ఒక సముచిత మార్కెట్‌ను కలుగచేసింది. అనేక మంది రైతులు సేంద్రీయ ఉత్పత్తులు పండించ డానికి వెనకాడు తున్నారు. అందుకు కారణం పెరిగే ఖర్చులు అందించే ప్రీమియంధర అదనపు వ్యయాన్ని భర్తీ చేస్తుంది మరియు వారిని సేంద్రీయ వ్యవసాయం చేయడానికి ప్రోత్సాహిస్తుంది. ఎంపెడా మరియు కోప్‌లు, సేంద్రీయ రొయ్యల విత్తనాల ఉత్పత్తి కోసం రొయ్యల హాచరీ యొక్క ధృవీకరణను సులభతరం చేస్తాయి మరియు అదేవిధంగా ప్రాజెక్టు అవసరమైన సేంద్రీయ ఫీడ్‌కోసం చిన్నతరహా ఫీడ్ మిల్లు యూనిట్‌ను సర్టిఫై చేసి ఎంపానెల్ చేస్తుంది. వియత్నాం తరువాత భారత దేశం వారి రెండవ పాదంగా ఉంటుందని, వియత్నాంలో ఇదే విధమైన ప్రాజెక్టులలో వారు విజయం సాధించారని, సాంప్రదాయ రైతుల కంటే సేంద్రీయ రైతులు అధిక ఆదాయం పొందారని కోప్ నిర్వహణ సభ్యుడు గెరార్డ్ జుర్‌లుట్టర్ అన్నారు.

-www.thehindubusinessline.com

## కేంద్ర సముద్ర చేపల పరిశోధనా సంస్థ ప్రముఖంగా పేర్కొన్న చేపల పై వాతావరణ మార్పు ప్రభావం

సిఎమ్ఎఫ్ఆర్ఐ దాని 71 వ స్థాపనా దినోత్సవం నిర్వహించిన ఓపెన్ హౌస్, ఒక ప్రదర్శన సహిత విద్యా కార్యక్రమంలో చేపల పెంపకం పై వాతావారణ మార్పు ప్రభావంను నొక్కి చెప్పింది. ప్రజలలో అవగాహన సృష్టించే లక్ష్యంతో సిఎమ్ఎఫ్ఆర్ఐ నేషనల్ ఇన్నోవేషన్స్ ఆన్ క్లైమేట్ రిసైలెంట్ అగ్రికల్చర్ (ఎన్ఐఆర్ఎ) పథకం క్రింద నిర్వహించిన వాతావరణ మార్పుపై అధ్యయన పరిశోధనా ఫలితాలను ప్రదర్శించింది.

సముద్ర పరిశోధనలో తాజా పరిణామాలను అర్థం చేసుకోనేందుకు మరియు సముద్ర జీవవైవిధ్యం యొక్క అధ్బుతాలను ఆస్వాదించడానికి వచ్చిన సందర్శకులకు ఈ అధ్యయనం వివరాలను వివరించారు, సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత (ఎస్ఎస్‌టి), పత్రహరితం, గాలి మరియు వర్షపాతం, మహా సముద్ర ప్రవాహం, గుడ్లు పెట్టే సమయం, పరిపక్వత, విస్తరణ, దొరికే వివిధ సముద్ర చేపలు వంటి అనేక అంశాలపై వాతావణ మార్పు వల్ల మార్పులు వచ్చాయని శాస్త్రవేత్తలు చెప్పారు.

వాణిజ్యపరంగా ముఖ్యమైన చేపల వనరుల విస్తరణ బదిలీ ప్రభావం మొత్తం దొరికే చేపలను ప్రభావితం చేస్తుందని తద్వారా స్థిరమైన జీవనాధారం మరియు జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రభావితం అవుతాయని వారు చెప్పారు. తీవ్రమైన ఫిషింగ్ ఒత్తిడితో పాటు, వాతావరణ మార్పు చేపల వనరులలో ప్రతికూల ప్రభావం చూపుతుంది అని నిక్రా పథకం కోఆర్డినేటర్ పి.యు.జకారియా అన్నారు. చేపలు పట్టే ప్రయత్నాలు తగ్గించడం, మడ అడవుల పెంపకం, సముద్ర కలుపు మొక్కల వ్యవసాయం, పంజరం చేపల పెంపకంను ప్రోత్సహించటం వంటి అనుకూల చర్యలు అత్యవసరం అని ఆయన అన్నారు.

ఎన్ఐసిఆర్ఎ అధ్యయన నివేదిక ప్రకారం అత్యధిక వినియోగం మరియు వాతావరణ ఒత్తిళ్ళ నిర్వహణను నిరోధించుటకు ఆవాస మ్యాపింగ్ మరియు వాతావరణ మోడలింగ్ వంటివి చేయవచ్చు. బహిరంగ ప్రదర్శనలో సముద్ర జీవితం యొక్క రహస్యాల పరిపూర్ణ వీక్షణను ఆనందించే అరుదైన అవకాశం విధ్యార్థులకు, ప్రజలకు లభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా నేషనల్ మెరైన్ బయోడైవర్సిటి మ్యూజియం, వివిధ అత్యున్నత ప్రయోగశాలలు, సముద్ర పరిశోధన అక్వేరియం, వ్యవసాయ సాంకేతిక సమాచార కేంద్రం (ఎటిఐసి), హేచరీలను ప్రజల సందర్శనార్థం తెరిచారు. నీటి పర్యావరణ వ్యవస్థలోకి ప్లాస్టిక్ వ్యర్థాలు వదలడం వల్ల వచ్చే ప్రమాదాల పై అవగాహన కూడా కల్పించారు. మ్యూజియం సందర్శకులకు ప్రధాన ఆకర్షణ.

www.newindianexpress.com

# భారతదేశంలో ప్రవేశపెట్టిన చవకైన చేపల రోగ నిర్ధారణ సామాగ్రి

భారతదేశంలోని మంచినీటి చేపల ఆక్వాకల్చర్ రంగం దాని ఉత్పత్తిలో సగటున 25% వ్యాధుల ద్వారా కోల్పోతున్నది. ఈ సమస్యను ఎదుర్కోవడానికి సహాయపడేందుకు మంచి నీటి చేపలలో ప్రధాన బ్యాక్టీరియల్ వ్యాధులను గుర్తించే రెండు చవకైన రోగ నిర్ధారణ కిట్లను కేంద్ర మంచినీటి ఆక్వాకల్చర్ సంస్థ(సిఐఎఫ్ఎ) సృష్టించింది.


సిఐఎఫ్ఎ సీనియర్ శాస్త్రవేత్త ప్రియబ్రత స్వైన్, సీఫుడ్‌సోర్స్‌తో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో చేపల పెంపకం దార్లు బ్యాక్టీరియా వ్యాధులను నిర్ధారించడానికి మరియు క్రమబద్ధంగా చేపల ఆరోగ్య స్థితిని అంచనావేయడానికి ఉద్దేశించినవే స్పాట్ అగ్లూటినేషన్ మరియు స్పాట్ ఎలీసా. ఈ సంధర్భంలో చనిపోయిన చేపను ప్రయోగశాలకు పంపే బదులు బతికిన చేప రక్తం లేదా చిన్న వాజం ముక్క ఏ వ్యాధినైనా గుర్తించడానికి సేకరిస్తారు అని స్వైన్ తెలిపారు. రైతులు వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి వాటిని నకాలంలో నియంత్రించడానికి కిట్ వినియెగాగం సహాయపడుతుంది. ఒక సారి కనుగొన్న తరువాత వ్యాధులను నయం చేయవచ్చు, మరియు రైతులు నష్టపోకుండా కాపాడవచ్చు. భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐసిఎఆర్ సిఐఎఫ్ఎ) వద్ద రోగ నిర్ధారణ కిట్లను వ్యవసాయంపై పార్లమెంటరీ స్థాయి సంఘం విడుదల చేసింది. స్పాట్ ఎగ్లుటినేషన్ ఒక్కొక్క కిట్ ధర రూ.12(యుఎస్‌డి 0.18 మరియు ఇయుఆర్ 0.15) మరియు డాట్ ఎలిసా కిట్ ధర రూ.42 (యుఎస్‌డి 0.65, ఇయుఆర్ 0.54). ఇవి చత్తీస్‌ఘర్‌కి చెందిన అగర్వాల్ ట్రేడింగ్ కంపెనీ నుంచి అందుబాటులో ఉన్నాయి. ఈ సంస్థ సిఐఎఫ్ఎ మార్గదర్శకత్వంలో దేశవ్యాప్తంగా ఈ కిట్లను విక్రయించడానికి లైసెన్స్ పొందింది.

అధిక సాంద్రత పరిస్థితులలో చేపలు పెంచడం, ఇవి అనేక భారతీయ ఆక్వాకల్చర్ కార్యకలాపాలలో కనిపించేవి అవటం వల్ల బ్యాక్టీరియా సంక్రమణలకు గురిఅవుతాయని స్వైన్ చెప్పారు. వ్యాధి వ్యాప్తి మరణాల రేటును పెంచుతుంది మరియు ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది, చేపల రైతులకు అధిక ఆర్థిక నష్టాలను కలిగిస్తుందని ఆయన అన్నారు.

వీటిని భారతదేశంలో మాత్రమే విక్రయించాలని కంపనీని ఆదేశించింది మరియు వీటిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి అనుమతించలేదు అని స్వైన్ తెలిపారు. విభిన్న జాతులు మరియు అధిక నిల్వ సాంద్రతతో చేపల పెంపకం యొక్క నిలువు విస్తరణ ఫలితంగా బ్యాక్టీరియా, పరాన్న జీవులు, వైరల్ వ్యాధికారకాలు తరుచుగా సంభవిస్తాయి, కావున రైతులు సాంకేతిక జోక్యాల కోసం, సరియైన రోగ నిర్ధారణ, నియంత్రణ చర్యలకు ఉపయోగించుకోవాలని స్వైన్ పిలుపునిచ్చారు.

సిఐఎఫ్ఎ ప్రకారం, భారతీయ ఆక్వాకల్చర్ ఎదుర్కొంటున్న ప్రధాన బ్యాక్టీరియా వ్యాధులు పుండు, ఎరుపు వ్యాధులు, సెప్టిసీమియా, ఏరోమోనియాసిస్ మరియు గిల్ వ్యాధులు. ఎరుపు వ్యాధి కార్ప్ సాగులో సాధారణం మరియు ఏడాది పొడవునా, ముఖ్యంగా కార్ప్ పెరిగే సమయంలో సంభవిస్తుంది. ఇతర బ్యాక్టీరియా వ్యాధులైన ఎడ్వర్డ్‌సెల్లోసిస్, బ్యాక్టీరియల్ గిల్‌లు ప్రధానంగా శీతాకాలంలో సంభవిస్తాయి, అయితే కాలుమ్నారిస్, విబ్రియోసిస్‌లు వేసవి, వర్షాకాలంలో వాటి శిఖర స్థాయిని అందుకుంటాయి.

- www.seafoodsource.com



## ఉడిపి పంజర చేపల పెంపకం నమూనా ప్రతిరూపకల్పన చేయాలనుకుంటున్న ప్రభుత్వం

ఇంటింటికీ పంజర చేపల సాగు అనే విజయవంతమైన ఉడిపి నమూనాను రాష్ట్రం అంతటా చేపట్టడానికి రాష్ట్ర మత్స్య డైరెక్టరేట్ చూస్తున్నది. ప్రారంభంలో సుమారు వంద 4మీ/4మీ పరిమాణపు బోనులను స్థానికులు వారి స్థలాల్లో ఏర్పాటుచేసుకొని చేపల సాగును ప్రారంభించవచ్చు. సముద్ర ప్రాంతాలలో ఎంచుకొన్న చేపలు పెంచే విధానం కొన్ని సంవత్సరాలుగా పోలెమ్‌లో జరుగుతున్నది, చాపోలి డ్యామ్ వద్ద రిజర్వాయర్‌లో పెంచిన విధంగానే ఈ కొత్త నమూనాలో మత్స్యకారులు కాకుండా ఇతరులు కూడా వారి స్వీయ వినియోగం కోసం చేపలు పెంచడానికి మరియు అదనపు ఉత్పత్తి ఉంటే అమ్ముకోవడానికి కూడా అవకాశం ఉంది.

దీనితో మార్కెట్ పై తక్కువ ఆధారపడటం మరియు ప్రజలు స్థానిక జాతులు పెంచుకోవచ్చు. సాంకేతిక, ఆర్థిక సహాయంను డిపార్టుమెంటు అందిస్తుంది అని ఫిషరీస్ కార్యదర్శి గోవింద్ జైస్వాల్ చెప్పారు. ఈ విషయంలో సహాయం అందించడానికి జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు (ఎన్ఎఫ్‌డిబి) అంగీకరించింది అని చెప్పారు.

మంచినీటి చేపల స్థానిక జాతులు ఈ ప్రయోగానికి మరింత అనుకూలం. దాని కోసం అవసరం అయిన విత్తనం మరియు దాణాను ఎన్.ఎఫ్.డి.బి మరియు కేంద్ర సముద్ర మత్స్య పరిశోధనా సంస్థ నుండి సేకరించవచ్చు. గోవాలోని ప్రతి బ్లాక్‌కు ఈ అవకాశం కల్పిస్తామని ఆయన చెప్పారు.



-www.timesofindia.indiatimes.com

## ఆల్చిప్పల ప్రాసెసింగ్ సౌకర్యం ఏర్పాటు



కేరళలోని చిన్న స్థాయి మత్స్యకారులకు ఆల్చిప్ప విడగొట్టడం మరియు ప్రాసెసింగ్ అనేది ఒక ముఖ్యమైన జీవనోపాధి, ఇక్కడ ఐ.సి.ఎ.ఆర్. సి.ఐ.ఎఫ్.టి సకాలంలో జోక్యం చేసుకొని పి.పి.పి పద్ధతిలో పెరుంబలం పంచాయితీ మరియు హరితా రైతుల క్లబ్‌ల సహకారంతో ఈ సౌకర్యం ఏర్పాటు చేయబడింది.

భారత ప్రభుత్వం, సైన్స్ మరియు టెక్నాలజి విభాగం వారి నిధులతో నడుస్తున్న ప్రాజెక్టు క్రింద ఈ సదుపాయం ఏర్పాటు చేయబడింది మరియు పెరుంబలంలో ఈ రకమైన వాటిలో ఇదే మొదటిది. ఆల్చిప్ప విడగొట్టడం మరియు ప్రాసెసింగ్ జీవనోపాధిగా ఆధారపడిన గ్రామం లోని 200 కుటుంబాలకు ఈ సదుపాయం వల్ల లబ్ధి చేకూరుతుంది. 2010 లో ఈ సంస్థ చేపట్టిన విశ్లేషణ అధ్యయనం ఆధారంగా ఇక్కడి ఆల్చిప్ప రైతుల గ్రూపులు ఏర్పాటు, వారు ఇంటి ఆవరణలో చేసే ప్రాసెసింగ్ కార్యచరణ ను శాస్త్రీయంగా క్రమబద్ధం చేసే స్థాయిలో గుర్తించబడింది. ఈ ప్రాజెక్టు 2015 లో ప్రారంభించబడింది. మొదటి దశలో మత్స్యకారిణిలు, మత్స్యకారుల సమూహాలు ఏర్పాటు చేయబడ్డాయి, మరియు సమూహాలకు ఆల్చిప్పల ప్రాసెసింగ్‌లో మెరుగైన పద్ధతులపై శిక్షణిచ్చారు. తదుపరి దశలో ఆల్చిప్పల ప్రాసెసింగ్ సౌకర్యాల నిర్మాణం జరిగింది. సేకరించిన ఆల్చిప్పలను పరిశుభ్రంగా ప్రాసెసింగ్ చేయడానికి ఈ సౌకర్యంలో ప్రక్రియా విధానం ఉంటుంది.

జనవరి 8, 2018 న కొచ్చిలో, పెరుంబలం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ కె.ఎస్. షిబు అధ్యక్షత వహించిన సమావేశంలో ఆల్చిప్పల ప్రాసెసింగ్ సౌకర్యంను ఐ.సి.ఎ.ఆర్. సి.ఐ.ఎఫ్.టి డైరెక్టర్ డా.సి.ఎన్.రవి శంకర్ ప్రారంభించారు. ఈ సౌకర్యం అమలు గురించిన వివరాలను ప్రాజెక్టు ప్రధాన పరిశోధకుడు డా. నికితా గోపాల్ అందించారు. వార్డు సభ్యులు శ్రీ పి.డి. సజీవ్, శ్రీమతి శోభన చక్రపాణి, శ్రీ.కె.ఎ.జయకుమార్, పెరుంబలం కొబ్బరి నార సొసైటీ అధ్యక్షుడు పి. టి. అజయన్ శుభాకాంక్షలు అందించారు. శాస్త్రవేత్త మరియు సహప్రధాన పరిశోధకుడు శ్రీ. ఎస్. శ్రీజిత విచ్చేసిన వారిని ఆహ్వానించగా, హరిత రైతుల క్లబ్ ఫెసిలిటేటర్ శ్రీ. అనూప్ రాజ్ ధన్యవాద తీర్మానంను ప్రవేశ పెట్టారు.

# ఆధునిక, పరిశుభ్రమైన, శీతలీకరణ కలిగిఉన్న నడిచే చేపల విక్రమ దుకాణంను ప్రవేశపెట్టిన ఐ.సి.ఎ.ఆర్. సి.ఐ.ఎఫ్.టి.



కియోస్క్ ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి చంద్రికా దేవి, ఐసిఎఆర్-సిఐఎఫ్టి డైరెక్టర్ డా. రవిశంకర్

జాలర్లు, చిన్న తరహా వ్యాపారులు, చిల్లర వ్యాపారస్తుల నిర్వహణ మరియు మార్కెటింగ్ పద్ధతులను మెరుగు పరచడానికి ఐ.సి.ఎ.ఆర్ సెంట్రల్ ఇనిస్టిట్యూట్ లో ఫిషరీస్ టెక్నాలజి, కోచి వారు ఒక శీతలీకరణి కలిగిన కదిలే చేపల అమ్మకం కియోస్క్‌ను అభివృద్ధి చేసింది కియోస్క్‌లో చల్లటి నిల్వ ప్రదేశం తో కూడిన ప్రదర్శన సదుపాయం, చేతితో పనిచేసే పొలుసులు తీసే యంత్రం, డ్రెస్సింగ్ డెక్ తో కూడిన వాష్ బేసిన్, నీటి ట్యాంకు, వ్యర్థాల సేకరణ గది మరియు పనిస్థలం వంటి ప్రధాన భాగాలున్నాయి. ఈ కియోస్క్‌లో, వినియోగదారుడు ప్రత్యక్షంగా పారదర్శక గాజు కవర్ ద్వారా చేపలు చూడవచ్చు, వారి ఇష్ట ప్రకారం ఎంపికచేసి కొనుక్కోవచ్చు. అదనంగా కియోస్క్‌లో పొలుసులు తీయడానికి, కత్తిరించుటకు, శుభ్రపరచడం, ప్యాకింగ్ కార్యకలాపాలకు సదుపాయాలు కల్పించింది. ఆదర్శవంతమైన ఆపరేటింగ్ పరిస్థితులలో, ఈ యూనిట్ 4 నుండి 5 రోజుల చేపల జీవితంను పెంచుతుంది మరియు చేప అమ్మకం దార్లకు అదనపు ప్రయోజనాన్ని పెంచుతుంది. జి.ఎస్.టి తో కలిపి కియోస్క్ తయారీ ధర రూ.80,000, ఆధునిక కియోస్క్ పెట్టుబడి కోసం చిన్నస్థాయి మరియు రిటైల్ చేపల అమ్మకందారులకు ఈ ధర సరసమైనది.

జనవరి 2, 2018 న, పవన్ కులంగర జంక్షన్, పుతియాకవ, త్రిపునిథర, ఎర్నాకులంలో షా కోల్డు స్టోరేజి మరియు ఫిష్ సెంటర్ వద్ద ఐ.సి.ఎ.ఆర్-సి.ఐ.ఎఫ్.టి చేత కియోస్క్ ప్రారంభించ బడింది. ఐ.సి.ఎ.ఆర్ - సి.ఐ.ఎఫ్.టి డైరెక్టర్ డా.సి.ఎన్.



కియోస్క్ వద్ద మొదటి అమ్మకం

రవిశంకర్, ఇంజనీరింగ్ హెచ్.ఓ.డి. డా. మనోజ్ పి.శ్యామ్యూల్ మరియు ఐ.సి.ఎ.ఆర్ -సి.ఐ.ఎఫ్.టి ఇతర సిబ్బంది సమక్షంలో ఎర్నాకులం, త్రిపునిథర మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి చంద్రికా దేవి ప్రారంభించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో, చంద్రికా దేవి ఐ.సి.ఎ.ఆర్ - సి.ఐ.ఎఫ్.టి శాస్త్రవేత్తల ఉపయోగకరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించడానికి చేసిన కృషిని ప్రశంసించారు, ఇది చేపల అమ్మకం దార్లకి చేపలను పరిశుభ్రమైన మార్కెటింగ్‌కు సహాయపడడమే కాకుండా చేపల నాణ్యతను దెబ్బ తీయకుండా వాటి జీవిత కాలాన్ని మెరుగుపరుస్తుంది. మొదటి అమ్మకాన్ని చేస్తూ ఈ అమ్మకపు కియోస్క్ అమ్మకందార్ల చాకిరిని తగ్గిస్తుంది మరోవైపు సురక్షితమైన, పరిశుభ్రమైన చేపలతో వినియోగదారులను ఆకర్షిస్తుంది అని డా. రవిశంకర్ అన్నారు.

-CIFT

# రొయ్యల విపత్తుకు భయపడుతున్న దిగుమతి దారులు



కాంగ్రెస్‌లో కొంతమంది మరియు ప్రస్తుత పాలకులకు నిర్లక్ష్యంతో ఇచ్చిన కొన్ని వాణిజ్య సమస్యలు సమీపిస్తున్నాయి, రొయ్యల దిగుమతి దారులు భయపడ్డారు, వారు ఒక విపత్తు చూడవచ్చు, మొత్తం యు.ఎస్. రెస్టారెంట్ రంగం మరియు రిటైల్ రంగం అంతటా ప్రభావం చూపుతుంది. సెనేటు బడ్జెట్ బిల్లులో ఎస్.బి. 1662 ను ఆమోదించినట్లయితే, మత్స్య దిగుమతి పర్యవేక్షణ కార్యక్రమంలో కొత్త నివేదన అవసరాల కోసం యు.ఎస్.రొయ్యల పరిశ్రమకు 30 రోజులు లభిస్తుంది. ప్రస్తుతం, రొయ్యలకు ఒత్తిడి భవిషత్తు నుండి మినహాయింపు ఉంది.

రొయ్యలు దేశం యొక్క అత్యంత ప్రజాదరణ పొందిన సముద్ర ఆహారం, అమెరికన్లు 4 పౌండ్లు వరకు ప్రతి వ్యక్తి ప్రతి సంవత్సరం తింటారు. ఈ రొయ్యలలో దాదాపు 90% దిగుమతి అయ్యేవి. ఈ సంవత్సరం గల్ఫ్ నుండి వచ్చినవి గత ఐదు సంవత్సరాలలో రెండవ అత్యల్పంగా ఉన్నాయి. నవంబర్ చివరి నాటికి 93.4 మిలియన్ పౌండ్లు ఇదే సమయంలో డిశెంబరు దిగుమతులు లెక్కించకుండానే దిగుమతులు 1.3 బిలియన్ పౌండ్ల రికార్డు స్థాయిలో ఉన్నాయి. అందువల్ల మొత్తం యు.ఎస్. రొయ్యల సరఫరాలో గల్ఫ్ 7% ఉత్పత్తి చేస్తున్నది. ఈ వాతావరణంలో, మిసిసిపి సెనేటర్ థాడ్ కొచ్రన్ సెనేట్ బడ్జెట్ బిల్లులో ఒక అనుబంధాంశంను ప్రవేశపెట్టారు, దీని ప్రకారం యు.ఎస్.సముద్ర ఆహార దిగుమతి పర్యవేక్షణ కార్యక్రమంలోకి రొయ్యలను తీసుకొని 30 రోజుల లోపల ఎన్.ఎమ్.ఎఫ్.ఎస్ అవసరం. సముద్ర ఆహార దిగుమతి దారులకు పది వేరు వేరు సమాచార రంగాల జాడలు ఎస్.ఐ.ఎమ్.పి.కి అవసరం, పడవ, చేపలు పట్టడానికి లైసెన్సు, పట్టుకొనే అధికారం, పౌండ్లు, అందుకొన్న మొదటి వ్యక్తి పూర్తి పేరు, ఉత్పత్తి రూపం, పట్టే పద్ధతులు, క్షేత్రం, ఇతర సమాచారం అంతా ఐ.యు.యు. ఫిషింగ్‌కు వ్యతిరేకంగా యు.ఎస్. వినియోగదారులను రక్షించడానికి రూపొందించిన అనుభంధాంశం. అనుకొన్న సమస్య కన్నా నిభంధనలు ఎక్కువగా ఉన్నాయి అని వాదించి ఎ.ఎఫ్,ఐ, ఎన్.ఒ.ఎ.ఎ.కు వ్యతిరేకంగా ఒక దావాను కోల్పోయింది. యూరోప్ దీనికి విరుద్ధంగా, ఐ.యు.యు. ప్రపంచ ఫిషింగ్ వ్యతిరేక పోరాటంలో ఒక నాయకుడు అయినప్పటికీ తగినంత పర్యవేక్షణ వ్యవస్థలతో దిగుమతుల కోసం మినహాయింపులను అనుమతిస్తుంది, న్యూజిలాండ్ వంటి దేశాలకు. అమెరికాలో ఇటువంటి వ్యత్యాసం లేదు మరియు అన్ని మత్స్య ఉత్పత్తులు నియమావళి ప్రకారం పూర్తి సమాచారంను అందివ్వాలి. ఈ నియమావళిలో ప్రస్తుతం ట్యూనా (అన్ని రకాలు), కాడ్, పీత (నీలం స్విమింగ్ పీత మినహాయించి) మరియు స్నాపర్ ఉన్నాయి. కార్యక్రమ అభివృద్ధిలో రొయ్యలను ప్రత్యేకంగా మినహాయించారు. ఎందుకంటే పరిశోధకులు రొయ్యలకు వర్తించే అవసరాల సంక్లిష్టతను గుర్తించారు. వాటిలో కొన్ని ప్రయోజనాలు కూడా కాదు దాని ప్రకారం, రొయ్యలు మరియు అబాలోన్ అనే రెండూ ఉత్పత్తులు ఎస్.ఐ.ఎమ్.పి డేటా కు అనుగుణంగా ఉండాల్సిన అవసరం లేదు తదుపరి అధ్యయనం లేకుండా అని ఎన్.ఒ.ఎ.ఎ చెప్పింది.

సెనేట్ అనుబంధాంశం ఈ నిర్ణయాన్ని రద్దు చేస్తుంది మరియు రొయ్యలను 30 రోజుల లోగా ఈ కార్యక్రమం లోకి తీసుకొని రావాలి. ఎన్.ఒ.ఎ.ఎ కట్టుబడి ఉంటే ఇది ఒక దిగుమతి నిషేధం అవుతుంది. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలు అమలు చేయడానికి 24 నుండి 36 నెలల సమయం పడుతుంది. ఎందుకంటే మొత్తం సరఫరా చైన్‌లో డేటాను సంగ్రహించే సాఫ్ట్‌వేర్ మరియు వ్యవస్థలను అభివృద్ధి చేయాలి, మరియు అవసరాల గురించి పడవల స్థాయిలో సరఫరాదారులను వీటి గురించి విజ్ఞానవంతులు చేయాలి. ఇప్పటికే ఉన్న ఎస్.ఐ.ఎమ్.పిలు అమలుకు కూడా టైమ్‌టేబుల్ పనిచేయలేదు. మూడు సంవత్సరాల కార్యక్రమం డిజైన్‌తో, అమలుకు చివరి నియమం నుండి ఒక పూర్తి సంవత్సరంలో, ఎన్.ఒ.ఎ.ఎ. పైలట్ పరీక్షలు మాత్రమే గడువు ఆఖరు జనవరి 1 కి కొన్ని వందల లోడులకు మాత్రమే పరిష్కరించింది. దీనితో ఈ సంవత్సరం ప్రారంభంలో ఎన్.ఒ.ఎ.ఎ. గంపగుత్తగా మినహాయింపులు ఇవ్వాల్సి వచ్చింది. ఈ సమయంలో అవసరమైన డేటాను అందించలేని దిగుమతుదారులు ఆ గడులను ఖాళీగా వదిలి వేయవచ్చు మరియు కస్టమ్స్ ద్వారా ఎంట్రీ ప్రోసెస్ చేయబడుతుంది. కాని భవిష్యత్తులో ఏదో ఒక సమయంలో ఎన్.ఒ.ఎ.ఎ. ఒక కంప్యూటర్ స్విచ్ కదపడం ద్వారా ఈ మినహాయింపును తీసివేస్తుంది. ఎన్.ఒ.ఎ.ఎ. మత్స్య వ్యాపారంలో విఘాతం గరించి సరిగా ఆంధోళన చెందుతుంది మరియు యు.ఎస్ లోకి దిగుమతుల ప్రవాహాన్ని నిర్వహించడానికి ప్రయత్నిస్తుంది. అలాంటివి కాంగ్రెస్ లో జరగలేదు మరియు దేశీయ రొయ్యల పరిశ్రమలో దిగుమతుల గురించి ఒక రాజకీయ అంశంగా భారీ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తాయి.

## వార్తా కదంబం

ఒక దేశం రొయ్యల దిగుమతిని నిషేధించినప్పుడు ఏమి జరిగిందో మాకు నిజమైన ప్రపంచ ఉదాహరణ ఉంది. గతసంవత్సరం జనవరిలో ఆస్ట్రేలియా క్వీన్స్ లాండ్ లో దేశీయ రొయ్యల సాగులో తెల్ల మచ్చ తెగులు వ్యాప్తి చెందింది, అప్పుడు ఒక రైతు ముడి రొయ్యల దిగుమతి పై నిషేధం విధించాలని ఎందుకంటా అలాంటి దిగుమతులు వైరస్‌ను కలిగి ఉండవచ్చని వారు భయపడ్డారు. ఆస్ట్రేలియాలో పోసిడాన్ సీ ఫుడ్స్ అనే ఒక సరఫరాదారు మాట్లాడుతూ 2017 జనవరిలో 26-30 టైగర్ రొయ్యలు కిలోకు 16-18 అమెరికా డాలర్లు చెల్లించారు. ఒక నెల తరువాత, వారు అమెరికా డాలర్లు 27-30 వరకు, అంటే 60% పెరుగుదలను చెల్లించారు. అప్పటి నుండి ఆస్ట్రేలియాలో నిషేధం ఎత్తివేయబడింది, కానీ ధరలు పునరుద్ధరించ బడలేదు. సిడ్నీలో ఈ మేలో చేపల మార్కెట్లు వండిన టైగర్ రొయ్యల ధరలు కిలో కి 50 డాలర్ల వరకు పెరిగాయని, ఇవి గత ఏడాదితో పోలిస్తే 20 డాలర్ల ఎక్కువ, మార్కెట్ దాదాపు 50 శాతం వరకు పెరిగిందని చెబుతున్నారు పాక్షికంగా ఇది ఆస్ట్రేలియాలో పెరిగిన రొయ్యల కొరత కారణంగా మరియు దిగుమతి అయిన రొయ్యల ధరలు తిరిగి వెనక్కు వెళ్ళలేదు. కాంగ్రెస్ కనుక రొయ్యలను వెంటనే ఎస్.ఐ.ఎమ్.పి కార్యక్రమ పరిధిలో ఉండాలని ఆదేశిస్తే, ఎన్.ఒ.ఎ.ఎ. మినహాయింపులను ఇక ఏ మాత్రము పొడిగించలేము అని చెప్పింది. అమెరికా కూడా ఆస్ట్రేలియాలో ఇదే విధమైన పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఆస్ట్రేలియా స్థానిక రొయ్యల ఉత్పత్తిలో అమెరికా కంటే వారి మార్కెట్లో చాలా ఎక్కువ వాటాను సరఫరా చేస్తుంది. అనేక మంది కొనుగోలుదారులకు రొయ్యలు అందుబాటులో ఉండవు.

**సమస్య ఇక్కడ ఉంది**

అమ్మే ఆహారపదార్థాలలో రొయ్యలు అనేవి అతిపెద్ద ఒకే ఒక సముద్ర ఆహారం మరియు అనేక రెస్టారెంట్లులో వారి మెనూ రొయ్యలపై ఆధారపడతాయి. చిల్లర వర్తకంలో రొయ్యలు ఒకే ఒక విలువైన సముద్ర ఆహారం, ఇది అన్ని ఘనీభవించిన వాజాలుగల చేపల అన్ని అంశాల కలయికలో సమానంగా ఉంటుంది. గత సంవత్సరంలో రిటైల్ మార్కెట్లో ఘనీభవించిన రొయ్యల అమ్మకం విలువ 300 మిలియన్ డాలర్లు. ఎన్.బి 1662 నియమం, అమలులోకి వచ్చినట్లయితే, కొత్త రిపోర్టింగ్ అవసరాలు సిద్ధం అవడం కోసం అమెరికా రొయ్యల దిగుమతి పరిశ్రమకు 30 రోజులు ఇస్తుంది. అమెరికా రొయ్యల పరిశ్రమలో 90% దిగుమతులు ప్రాతినిధ్యం వహిస్తాయి. వెంటనే నూతన నిబంధనలకు లోబడి ఉండాలనే బలవంతం చేస్తే, రొయ్యల దిగుమతులకు ప్రధాన అడ్డంకులు ఏర్పాడతాయి, పరిశ్రమను గందరగోళానికి గురి చేస్తుంది అని చాలా మంది దిగుమతి దారులు మరియు బ్రోకర్లు చెబుతున్నారు.

గల్ఫ్ రొయ్యల పరిశ్రమ దీనిని ఆవిధంగా చూడలేదు, సదరన్ రొయ్యల అలయన్, ప్రతినిధి మాట్లాడుతూ అమెరికా నీటిలో పట్టిన రొయ్యను ట్రేసిబిలిటి టికెట్లు ద్వారా ట్రేస్ చేయవచ్చు మరియు దిగుమతి అయ్యే రొయ్యలు రిపోర్టింగ్ డేటాకు లోబడి ఉండటానికి ఎటువంటి కారణం లేదు. వాస్తవానికి, తాబేలు మినహాయింపు నిబంధనలుకు అనుగుణంగా గల్ఫ్ రొయ్యల సరఫరాదారులకు 30 రోజుల నోటిసు ఇస్తే వారు గొడవ చేస్తారు. నిజానికి తాబేలు నిబంధనలు అమలు చేయడం, మొదట వాటిని తయారు చేయడానికి, తరువాత వాటిని అమలు చేయడానికి పరిశ్రమతో పనిచేయడానికి చాలా సంవత్సరాలు పట్టింది. ఎన్.ఒ.ఎ.ఎ. ఇప్పటికే భవిషత్తులో పర్యవేక్షణా కార్యక్రమంలో రొయ్యలను చేర్చడానికి మార్గాలను పరిశీలిస్తున్నట్లు స్పష్టంగా ఉంది. అధ్యయనం లేకుండా లేదా నియమాలను అమలు చేసే అవకాశం లేకుండా 30 రోజుల్లో ఇది చేయాలనడం మరేమీ కాదు రొయ్యల పరిశ్రమను రాజకీయంగా చంపడమే.

ఒక సాధారణమైన వాతావరణంలో అటువంటి వినాశనకరమైనవి ప్రభుత్వం నుండి రావు కాని నేటి తలక్రిందుల ప్రపంచంలో చాలా జాగ్రత్త మరియు ప్రమాద విముఖత గల వ్యాపారవేత్తలు ఆందోళన పడుతూ, ప్రభుత్వ లోపలి వర్గాలు వారి క్రింద నుండి వాటిని లాగి వేయాలి.

- www.seafoodsource.com

### విలువ జోడించిన చేప ఉత్పత్తుల పై శిక్షణ


మేరా గావ్ మేరా గౌరవ్ (ఎమ్.జి.ఎమ్.జి) కార్యక్రమం క్రింద, జనవరి 10,2018 న త్రిసూర్, చెర్పు గ్రామ పంచాయితీ జలకన్య క్లబ్ కు చెందిన 45 మంది రైతులకు విలువ జోడించిన చేప ఉత్పత్తులపై శిక్షణ ఇచ్చారు. చెర్పు గ్రామ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ.సి.కె.వినోద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని క్లుప్తమైన స్వాగత కార్యక్రమంతో త్రిసూర్, మత్స్య విభాగం, ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీమతి సి.ఆర్.లిషా పాల్గొన్నవారిని స్వాగతించారు. చెర్పు గ్రామపంచాయితీ ఉపఅధ్యక్షురాలు శ్రీమతి సుజిషా కల్లియత్ ఈ కార్యక్రమంకు అధ్యక్షత వహించారు. ఐ.సి.ఎ.ఆర్ - సి.ఐ.ఎఫ్.టి, కొచ్చిన్ ప్రధాన శాస్త్రవేత్త మరియు ఎమ్.జి.ఎమ్.జి టీమ్ గ్రూప్ లీడర్ నిఖితా గోపాల్ ఈ శిక్షణ గురించి సంక్షిప్త వివరణ ఇచ్చారు. చెర్పు పంచాయితీ, ఫిషరిస్ కోఆర్డినేటర్ ధన్యవాద తీర్మానం ను ప్రతిపాదించారు.

ఐ.సి.ఎ.ఆర్ - సి.ఐ.ఎఫ్.టి నుండి డా.పి.మహమ్మద్ అష్రాఫ్,ప్రధాన శాస్త్రవేత్త, శ్రీమతి ఎన్.జె.లాలి, డా.కె. ఇలవరసన్ శాస్త్రవేత్తలు, శ్రీ నాంబి వర్ఘీస్ మరియు కె.ప్రభా టెక్నికల్ అసిస్టెంటులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం తరువాత, శిక్షణలో చేపల కట్‌లెట్‌లు, చేపల బంతులు, చేపల ఫింగర్, బ్రెడ్ రొయ్యలు అనే నాలుగు ఉత్పత్తుల తయారీని ప్రదర్శించారు. శిక్షణ కార్యక్రమం తరువాత అభిప్రాయసేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వారి సందేహాలు తీర్చబడ్డాయి, సంస్థనుండి సాంకేతిక పరిజ్ఞాన అవకాశాలను, విలువజోడింపు వల్ల ఉన్న అవకాశాల సమాచారం కూడా అందించారు.



కార్యక్రమం ను ప్రారంభిస్తున్న శ్రీ సి.కె. వినోద్

-CIFT


www.mpeda.gov.in
There's no seafood as
Irresistible
as Indian Seafood
From the sparkling Indian seas comes the finest seafood in the world. Enjoy it in abundance throughout the year.
You haven't tasted the best seafood, if you haven't tasted Indian seafood.
The Marine Products Export Development Authority
(Ministry of Commerce & Industry, Government of India)
MPEDA House, Panampilly Avenue, Kochi - 682 036, Kerala, India
Phone: +91 484 2311979 Fax: +91 484 2313361 E-mail: ho@mpeda.gov.in